సంపుటము: VIII
నెం. : 2

17 నవంబరు, 1998
మంగళవారము,
(శక సం. 1920,
కార్తీకం – 26).

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు
## అధికార నివేదిక
## విషయసూచిక

| | పేజీ నెం. |
| --- | --- |
| 1. సభా కార్యక్రమము: వాయిదా తీర్మానముల అనుమతి గురించి. | 17 |
| 2. ప్రభుత్వ తీర్మానము: శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి సస్పెన్షన్ గురించి. (ఆమోదించబడినది). | .. 29 |
| 3. ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు. | .. 30 |
| 4. ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు. | .. 7[illegible] |
| 5. ప్రకటన: అధ్యక్షుల పేర్ల పట్టిక గురించి. | .. 9[illegible] |
| 6. సంతాప ప్రతిపాదనలు: కొంతమంది మాజీ శాసనసభ్యుల మృతిపట్ల | . 9[illegible] |

(తరువాయి 3వ కవరులో)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే
శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.
1998.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ యనమల రామకృష్ణుడు |
| ఉప సభాపతి | : | శ్రీ ఎన్. మహమ్మద్ ఫరూక్ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎ. వి. సూర్యనారాయణ రాజు |
| | | శ్రీ కె. జయరాం |
| | | శ్రీ కరణం రామచంద్రరావు |
| | | శ్రీ అబ్దుల్ రెహమాన్ |
| | | శ్రీ డి. ఎస్. రెడ్యానాయక్ |
| | | శ్రీ డి. రాజగోపాల్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ సి. వెంకటేశన్ |
| కార్యదర్శి | : | శ్రీ ఎస్. డి. కమలాకర్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ బి. వి. శర్మ |
| | | శ్రీ కె. తుల్జానందసింగ్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ టి. వి. సత్యనారాయణ |
| | | శ్రీ కె. వి. డేవిడ్ జ్ఞానకన్ |
| | | శ్రీ ఆర్. భాస్కరన్ |
| | | శ్రీ ఆర్. అంజయ్య |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ సయ్యద్ అహమద్ |
| | | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| | | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీమతి ఇందిరాగాంధి |
| | | శ్రీ పి. కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణరావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎమ్. ఎ. సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్. ఆర్. సి. నర్సరాజు |
| | | శ్రీ టి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

## (పదిహేనవ సమావేశము : రెండవ రోజు)

---

మంగళవారము, 17 నవంబరు, 1998

---

(సభ ఉదయం 9·30 గంటలకు సమావేశమైనది).

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు).

### సభా కార్యక్రమము

### వాయిదా తీర్మానము అనుమతి గురించి

శ్రీ పి· నాగేశ్వరరావు(ఖమ్మం):- సార్, శ్రీశైలం ఇస్యూ డిస్కషన్ చేయాలి·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి(ఖైరతాబాద్):- శ్రీశైలం ప్రాజెక్టు సుమారు 300 కోట్ల రూపాయల విలువకలది మునిగిపోయింది సార్ దానిమీద డిస్కస్ చేద్దాము·

శ్రీ పి· నాగేశ్వరరావు:- గవర్నమెంట్ మిస్టేక్‌తో కొన్ని కోట్ల రూపాయల నష్టం వచ్చింది సార్·

Mr. Speaker:- I have received three notices of adjournment motion.

The first one is from Sri P. Nageswara Rao, Sri Ch. Rajeswar Rao, Sri Vanka Satyanarayana, Sri M. Anjaneyulu, Sri Ch. Vittal Reddy, Sri K. Subba Raju, Sri K. Ramakrishna, Sri D. China Mallaiah, Sri M.B. Chowhan, Sri U. Narayana Rao, Sri G.M.N.V. Prasad, Sri V. Abbayya, Sri G. Demudu, Sri G. Yadagiri Reddy, Sri G. Mallesh, Sri B. Pullaiah and Sri P. Saraiah with regard to the loss of crores of rupees due to the recent heavy rains not only drowning Srisailam Power House but also causing interruption to the power supply due to the negligence of the officials and relief measures taken by the Government and the same has been disallowed.

The Second one is given by Smt. N. Lakshmi Parvathi, Sri H. Appaiah Dora and Sri T.S.L. Naickar with regard to the latchi-charge on the women and farmers on 11-11-1998 at Jeelugimilli by C.I. in collusion with M.R.O. has been disallowed. They may come in other form.

The third one is by Sri P. Janardhan Reddy, Sri Gade Venkat Reddy, Sri J.C. Diwakar Reddy, Sri M. Kodanda Reddy, Sri K. Lakshminarayana, Sri K. Ram Bhupal Reddy, Sri K.R. Suresh Reddy, Dr. D.L. Ravindra Reddy, Sri M. Sashidhar Reddy, Sri D. Nagender, Sri T. Jeevan Reddy, Sri N. Varadarajula Reddy, Sri E. Prathap Reddy, Sri S. Sambaiah, Sri N. Venkatarama Raju, Sri M. Narayana Reddy, Sri M. Sikhamani, Sri Y.S. Vivekananda Reddy, Sri G. Muddu Krishnama Naidu, Sri D. Rajasekhar, Sri M. Narsimhulu, Sri Kothakota Prakash Reddy, Sri Gade Lingappa and Sri P. Indra Reddy with regard to the inundation of Srisailam Power Project due to heavy rains and floods on 15.10.1998 and the relief measures taken by the Government has been disallowed.

Anyhow B.A.C. has decided to take up the issue. We will post it as early as possible.

(Interruptions)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- శ్రీశైలం ప్రాజెక్టు సార్, దానిమీద డిస్కస్ చేద్దాము.

Mr. Speaker:- Yesterday only it was included. We will post it. I will consult you.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- శ్రీశైలం ప్రాజెక్టు చాలా ఇంపార్టెంట్ సార్.

Mr. Speaker:- Every day I will consult the leaders and post whatever you want.

శ్రీ పి. రామయ్య(నిడుమోలు):- సార్, మనం నిన్ననే అనుకొన్నాము. మేము దీనిమీద 304 నోటీసు ఇచ్చివున్నాము.

Mr. Speaker:- Today we have posted two things according to your agreement. Tomorrow I will post it after consulting you.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- శ్రీశైలం ప్రాజెక్టు చాలా ఇంపార్టెంట్ సార్.

Mr. Speaker:- Janardhan Reddy Garu, I am going according to the decisions of the B.A.C.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- శ్రీశైలం ప్రాజెక్టు మునిగిపోయింది సార్.

Mr. Speaker:- You have requested me to post today two things. I have posted them. After consultation with the leaders

all the issues would be takenup. Tomorrow I will consult you. Please take your seats. Why do you waste time?

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- ఇది చాలా ఇంపార్టెంట్ ఇస్యూ సార్·

శ్రీ జె·సి· దివాకరరెడ్డి(తాడిపత్రి):- రేపటికి పెట్టండి అధ్యక్షా·

Mr. Speaker:- I categorically clarified in the B.A.C. I will consult all the leaders. First you finish today's agenda. I will consult after the business is over. I made it clear in the B.A.C. Whatever you want I will place before the House. Without finishing today's business, how can you request?

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- మేము అక్కడ కూడా చెప్పాము సార్·

Mr. Speaker:- I will protect the interests of all the members. Have faith in me.

శ్రీ పి· నాగేశ్వరరావు:- రేపు పోస్ట్ చేయండి సార్·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- వారు కూడా చెబుతున్నారు కదా సార్·

Mr. Speaker:- If you complete today's agenda, after the adjournment of the House, I will consult all the leaders. Why do you waste time? You come in other form.

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి(పాతపట్నం):- అధ్యక్షా, వారం రోజులనుండీ మహిళలను అక్కడ దారుణంగా కొడుతున్నారు సార్· వారిమీద ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని సిఐని, ఎం·ఆర్·వో·ను సస్పెండ్ చేయాలి·

మిస్టర్ స్పీకర్:- మీరు జీరో అవర్లో రెయిజ్ చేయండి·

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి:- వారం రోజులనుండి చాలా తీవ్రంగా రైతులను, మహిళలను కొట్టారు· ప్రభుత్వం ఇంతవరకు స్పందించలేదు· ఇప్పుడు కూడా అక్కడ ధర్నా కొనసాగుతోంది· హైవే మీద ట్రాఫిక్ కూడా ఆగిపోయింది· ఇది అత్యవసర విషయం కనుక, ముఖ్యమంత్రిగారు సభలో వున్నారు కనుక రెయిజ్ చేస్తున్నాను·

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్లో రెయిజ్ చేయండి· నాకు అభ్యంతరం లేదు·

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి:- ఇప్పుడే కావాలి సార్· ఇది చాలా అత్యవసరమయిన విషయం·

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్లో రెయిజ్ చేయండి·

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి:– వాళ్లను చాలా దారుణంగా అవమానం చేస్తున్నారు· ఇది చాలా ఎమర్జన్సీ మ్యాటర్· ఒక 5 నిముషాలు సమయం ఇవ్వండి· నేను ఎక్స్‌ప్లెయిన్ చేస్తాను సార్· నాకు పర్మిషన్ ఇప్పించండి·

మిస్టర్ స్పీకర్:– క్వశ్చన్ అవర్లో పర్మిషన్ ఇవ్వము· You can raise itin the Zero Hour. I will ask the Government to reply. No, I don't allow you at present. ఆ ఎడ్జర్న్‌మెంట్ మోషన్ డిస్‌లౌ చేశాము·

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి:– వారం రోజుల నుండి రోడ్డుమీద చలి, వానకు వాళ్ళు ఎంతో ఇబ్బంది పడుతున్నారు సార్· ఇంతవరకు ప్రభుత్వం జోక్యం చేసుకోలేదు· గవర్నమెంట్ నుండి స్పందన లేదు· కాబట్టి ఇది అత్యవసరంగా మాట్లాడాలి·

మిస్టర్ స్పీకర్:– మీరు జీరో అవర్లో రెయిజ్ చేయండి·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి(నకిరేకల్):– మేము దీనిని 304 నోటీసుకింద ఇచ్చాము·

మిస్టర్ స్పీకర్:– అది పోస్టు చేస్తాను అప్పుడు మీరు కూడా మాట్లాడండి· క్వశ్చన్ అవర్లో ప్రతిష్ఠ పట్టుకొని పావుగంట తీసుకొంటే ఎట్లా? జీరో అవర్లో రెయిజ్ చేయండి·

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి:– నేను ఇప్పుడే మాట్లాడడానికి పర్మిషన్ ఇవ్వండి· 304లో మాట్లాడేది అది వేరే విషయం· అది ఏజెన్సీ ఏరియాలో భూ వివాదాల గురించిన సబ్జక్టు·

మిస్టర్ స్పీకర్:– వాళ్ళురెయిజ్ చేసినప్పుడు మీరు కూడా మాట్లాడండి· క్వశ్చన్ అవర్లో 15 నిముషాల సమయం వృధా అయితే how can I run the House? How can I copeup with the time of the House?

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి:– ఇది చాలా అత్యవసర విషయం అధ్యక్షా·

మిస్టర్ స్పీకర్:– జీరో అవర్లో రెయిజ్ చేయండి· దయచేసి ఛైర్‌కు కోపరేట్ చేయండి·

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి:– నేను చాలా కోపరేట్ చేస్తున్నాను· విషయ తీవ్రతను బట్టి ఈ రోజు పట్టు పడుతున్నాను· హౌస్‌లో నేను చాలా కోపరేట్ చేస్తున్నాను· దయచేసి మీరు అర్థం చేసుకోండి· ముఖ్యమంత్రిగారు సభలో వున్నారు కనుక సరైన సమాధానం వస్తుందనే ఆశతో అడుగుతున్నాను·

మిస్టర్ స్పీకర్:– క్వశ్చన్ అవర్లో కాదండీ· ప్రతిరోజూ ఈ విధంగా సమయం వృధా అయితే ఎట్లా?

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి:– అక్కడ జిల్లా అధికారుల నుండి చాలా అన్యాయం జరుగుతుంటే ప్రభుత్వం నుండి ఇంతవరకు రిప్లయి రాలేదు·

Mr. Speaker:- You raise in the Zero Hour after one hour, I will permit you. I don't permit you in the Question Hour. I am sorry.

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి:- దయచేసి 12వ తేదీన జరిగిన అన్యాయంమీద మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి·

మిస్టర్ స్పీకర్:- క్వశ్చన్ అవర్లో అవకాశం ఇవ్వను· This is my system.

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి:- ప్లీజ్, దయచేసి పర్మిషన్ ఇప్పించండి·

Mr. Speaker:- During Question Hour I don't permit any one. I will permit you in Zero Hour and I will ask the Government to reply.

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి:- అక్కడ ఉన్న పరిస్థితిని బట్టి నేను అడగడం జరుగుతోంది· నాకు 5 నిముషాలు ఇప్పించండి· పరిస్థితిని ఎక్స్ప్లెయిన్ చేస్తాను·

9·40 ఉ·

(అంతరాయం)

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి:- స్పీకర్ సర్, మాకు 5నిమిషాలు టైమ్ ఇప్పించండి·

మిస్టర్ స్పీకర్:- క్వశ్చన్ అవర్లో నేను పర్మిట్ చేయను· This is my system. I din't permit anyone in the Question Hour.
మీరు క్వశ్చన్ అవర్ అయిన తరువాత జీరో అవర్లో అడగండి· నేను పర్మిట్ చేస్తాను· లీడర్స్ అండర్స్టాండ్ చేసుకోకపోతే ఇంకెవరు అర్థం చేసుకుంటారు?

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి:- అక్కడ వారు ఆత్మహత్యలు చేసుకున్నాక మీకు ఇంకెప్పుడు ఇస్తారు సార్ అవకాశం?

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్ ఉంది· అప్పుడు రెయిజ్ చేయండి·

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి:- ఇట్లా నిర్లక్ష్యంచేస్తే ఎట్లా సార్?

Mr. Speaker:- Your adjournment motion is disallowed. You are entitled to raise it during Zero Hour. You raise it.

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి:- దయచేసి నాకు 5 నిమిషాలు సమయం ఇప్పించండి·

Mr. Speaker:- I am sorry. If this is the way, we cannot copeup with the time of the House. Please you have to understand.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- దయచేసి పర్మిషన్ ఇప్పించండి.

Mr. Speaker:- I don't permit, క్వశ్చన్ అవర్‌లో నేను పర్మిట్ చేయను.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- దయచేసి నాకు 5 నిమిషాల సమయం ఇప్పించండి

Mr. Speaker:- Today we have posted important issues. You discuss those things. In addition to them, you raise this issue also in the Zero Hour. Once the adjournment motion is disallowed, I don't allow.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- నేను చాలా కోపరేట్ చేసే మనిషిని. ఈ విధానం ప్రభుత్వానికి మంచిది కాదు. నేను మిమ్మల్ని రిక్వస్ట్ చేస్తున్నాను. నాకు 5 నిమిషాల టైమ్ ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్:- మీరు కోపరేట్ చేస్తున్నారు. కాదని అనడం లేదు. మీరు జీరో అవర్‌లో రెయిజ్ చేయండి. I can wait up to one hour. How can I run the House if you do not cooperate with me? You have to discuss 39 issues. I request you please to take your seat. I don't want to create any new precedent.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- అయితే నేను అలాగే నిలబడి ఉంటాను.

Mr. Speaker:- After Question Hour if you want to raise you can raise. I have no objection.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- వారం రోజుల నుండి ఆడవారు అలాగే వర్షంలో తడుస్తూ నిలబడి ఉన్నారు. పోలీసులు చాలా దారుణంగా ప్రవర్తిస్తున్నారు. లా అండ్ ఆర్డర్ పూర్తిగా పాడైపోతోంది. అయినా ఇంతవరకూ ప్రభుత్వం వారెప్పైన యాక్షన్ తీసుకోలేదు.

Mr. Speaker:- I am not allowing you. I request the press also that if any member is not allowed, nothing should be reported. If every member wants to raise one issue or the other I cannot copeup with the time. This is not correct if the leaders behave like this. I will ask the Government to reply if you raise in Zero Hour.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు(సిరిసిల్ల):- అధ్యక్షా, ఒక సబ్మిషన్. ఈ ఇష్యూమీద ఇంతకుముందు మనం ఒక హౌస్‌కమిటీని వేశాము. ఇది చాలా సీరియస్ ఇష్యూ. దాని గురించి ప్రభుత్వాన్ని సమాధానం చెప్పమనండి.

Mr. Speaker:- House Committee is there. In Zero Hour you can raise the issue. If at all you want to raie, you have to give notice. I will admit it and post. What more do you want?

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- సర్, జీరో అవర్‌లో నవ్వుకుంటూ సమాధానాలు చెప్పే పరిస్థితి ఉంది. మీరు నాకు 5 నిమిషాలటైమ్ ఇవ్వండి. మీద్వారా ప్రభుత్వానికి సమస్య లోని తీవ్రతను తెలియజేస్తాను.

Mr. Speaker:- I don't permit during Question Hour. That is my system. This is not the way. Then you will be the losers. There are certain rules and regulations to run the House. There are methods by which you can discuss the issue.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, I want to make a submission. The Hon'ble Members are also agitated because yesterday also they lost their Question Hour. Todoay also the same thing is happening. Sir, it is the duty of the Chair to maintain the timings and t is our duty to cooperate with the Chair. It is our democratic duty that we should cooperate with the Chair to see that people's problems come before this August House. Unfortunately some of us have got feudal attitude of saying that whatever they want should come and not the regular business. That type of feudal attitude should stand condemned in no uncertain terms, Sir.

(Interruptions)

That undemocratic attitude of ours should be condemned. I can only appeal to them through you to kindly behave like good democratics.

(Interruptions)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, మేము నిన్న కాని, ఈ రోజుకాని ప్రజా ప్రాముఖ్యత కలిగిన అంశంమీద ఎడ్జర్న్‌మెంట్ మోషన్లు ఇచ్చాము. ఈరోజు శ్రీశైలం ప్రాజెక్టు విషయమ్మై మేము ఎడ్జర్న్‌మెంట్ మోషన్ ఇస్తే, మీరు అలా చేయలేదు. అది ప్రజా ప్రాముఖ్యత కలిగిన అంశమని మేముచెబితే, హౌస్ అయిపోయిన తరువాత, బి.ఎ.సి.లో దానిగురించి డిస్కస్ చేద్దామంటే మేము కూర్చున్నాము. కాని మంత్రిగారు ఏ విధంగా 'ఫ్యూడల్ యాటిట్యూడ్' అని చెబుతారు? మంత్రిగారు కోపరేట్ చేయకపోవడం వల్లనే హౌస్ సరిగా నడవడం లేదు. ఆయన విజయనగరం మహారాజుగారు, ఆయనే ఫ్యూడల్.

ఆమె గిరిజనుల గురించి మాట్లాడుతోంది. ఆయనకు అది అర్థం కావడం లేదు. ఆయనకు ట్రీట్‌మెంట్ చేయించండి. 'ఫ్యూడల్' అనే పదాన్ని వితడ్రా చేసుకోమని చెప్పండి. ఇది పద్ధతి కాదు. ఈ విధంగా నిందలు మోపడం, ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం మంచి పద్ధతి కాదు.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- అధ్యక్షా, జనార్ధనరెడ్డిగారు తమ అభిప్రాయం చెప్పారు. సభలో మీరు చాలా బాధ్యతగా బరువుతో ఆలోచిస్తున్నారు. కాలాన్ని ఏ విధంగా సద్వినియోగం చేయాలని. ఆ సందర్భంగా బి.ఎ.సి.లో నిన్న చర్చించి ఒక అభిప్రాయానికి వచ్చాము. కొన్ని సమస్యలను చర్చించి ఎజండాలో పెట్టాము. చాలా జాగ్రత్తగా పోతున్నాము. ఆ సందర్భంగా ఎవరికివారం మనం జాగ్రత్త పడి కోపరేట్ చేయాలి అనుకోవాలే తప్ప, ఒకరిని భయపెడుతూ మాట్లాడదాము అని అనుకోకూడదు. లాను పట్టిన కుందేలుకు మూడే కాళ్ళు అనే పద్ధతి పనికిరాదు. ఆ విధంగా ఫ్యూడల్ అనే పదం ఉపయోగించడం సరియైంది కాదు. ఎదుటివాటికి ఇష్టం లేకపోతే దబాయించడం అనేది సరికాదు. డెమోక్రటిక్ అసెంబ్లీలో డెమోక్రటిక్‌గా కోపరేట్ చేయమని చెప్పండి కాని 'ఫ్యూడల్' అని అన్నందుకు మేము చాలా హర్ట్ అయినాము.

9.50 ఉ. శ్రీ పి. రామయ్య:- అధ్యక్షా, నిన్న అందరము కూర్చున్నాము.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- చిన్న సబ్‌మిషన్. నేను సబ్జక్టులోకి వెళ్ళడం లేదు. రాజేశ్వరరావుగారు తమ అభిప్రాయాన్ని వ్యక్తపరచారు. మంత్రిగారు చెప్పింది అది కాదు. వారు తెలుగులో 'నేను పట్టిన కుందేలుకి మూడేకాళ్ళు' అనే విధంగా తర్క్యమెంచే చేస్తున్నారని చెప్పబోయారు. అంతేగాని ఆ ఉద్దేశ్యం కాదు. మళ్ళీ అందరికి సమయం అంటే దీనిమీదనే మరో అరగంట అవుతుంది. కాబట్టి దయచేసి....

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మంత్రిగారు మాట్లాడిన ఆ పదాన్ని వితడ్రా చేసుకోమనండి.

Mr. Speaker:- The word "feudal" is not an Unparliamentary one. Then why should I ask him to withdraw that word." Moreover, you have already reacted on that word.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మేము ఆ యాటిట్యూడ్‌లో లేనప్పుడు మంత్రిగారు ఆ పదాన్ని ఎందుకు వాడాలి.

Mr. Speaker:- I only ask the Leaders as to how to run the House but not to stop it. If the word "feudal" is Unparliamentary, I would have certainly asked him to withdraw it. But it is not an Unparliamentary word. You have also shown your reaction on that. Then the matter is over.

Sri Gade Venkat Reddy(Parchur):- Sir, the word "feudal" is not Unparliamentary, but the words" feudal attitude" are certainly Unparliamentary.

Mr. Speaker:- Why do you waste the time of the House. Already half-an-hour was wasted. Please resume your seats and allow the Question Hour to proceed.

Smt. N. Lakshmi Parvathi:- Sir, Sir....I want to speak for only five minutes.

(Interruptions from Ruling Party Members).

Mr. Speaker:- Why do you unnecessarily waste the time of the House? If you want to raise, you can do the same in the Zero Hour. You have already wasted half-an-hour of Question Hour.

(అంతరాయం)

శ్రీ పి. రామయ్య(నిడుమోలు):- అధ్యక్షా, నేను తమరి దృష్టికి ఒక విషయం తేదలచాను. శాసనసభ వ్యవహారాల మంత్రిగారు సభను నడిపించడంలో తోడ్పడాలి. ఈ సభను సక్రమంగా, హుందాగా సరయిన సమయంలో అన్ని విషయాలు చర్చించే విధంగా అనుకూలంగా చేయాలనే వారు తమ ఆవేదనను వ్యక్తపరుస్తున్నారు. ఇదే సమయంలో లక్ష్మీపార్వతిగారు నిలబడ్డారు మనం అంతా నిన్ననే చర్చించుకున్నాము. వారు చెప్పిన అంశం కూడా అందులో ఉన్నది. ఆ విషయం రేపో, ఎల్లుండో చర్చించుకోవచ్చునని తమరు ఒక నిర్ణయం చేయవచ్చు. ఈ సందర్భంలో అందరికి తోడ్పడవలసిన, గైడ్ చేయవలసిన శాసనసభ వ్యవహారాల మంత్రిగారు చాలా బాధ్యతతో వ్యవహరించాలి. అటువంటి వారే. అందరి దృష్టి మళ్ళీ పద్ధతిలో ప్రతి సందర్భంలోనూ ఇలాగే వ్యవహరిస్తున్నారు. అది వారికి తగదని చెప్పదలచుకున్నాను.

(అంతరాయం)

Smt. N. Lakshmi Parvathi:- Sir, Sir....

Mr. Speaker:- What is this? Please resume your seat. You can raise the same in the Zero Hour. I will certainly give you an opportunity.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- ఏజెన్సీ వివాదం కాదు. మహిళలు అందరూ బయట వున్నారు. అందుకుగాను స్పందించమని అంటున్నాను. వారంతా ధర్నా చేస్తున్నారు...

మిస్టర్ స్పీకర్:- ఈ సబ్జక్టు కాకుండా ఆ విషయం ఎందుకు మాట్లాడతారు. ఆ సబ్జక్టు మాట్లాడేటప్పుడు మాకు మాట్లాడడానికి అవకాశం వచ్చినప్పుడు ఆ విషయం మాట్లాడండి.

(అంతరాయం)

శ్రీ పి. అశోక్‌గజపతిరాజు:- చాలామంది సభ్యులు చాలా విషయాలు లేవనెత్తడానికి ప్రయత్నిస్తున్నారు. హౌస్ నడవడానికి కొన్ని రూల్స్ ఉన్నాయి. దురదృష్టవశాత్తు ఆ రూల్స్‌ని పాటించడం లేదు. తద్వారా మన సమయం వృధా అయి బయట నవ్వులపాలవుతున్నాము. కాబట్టి సభ సక్రమంగా నడవాలి. అందుకుగాను అందరూ సహకరించాలి. అలా కాకుండా వ్యతిరేకించిన వారిని ఏమి అనాలి అనేదే నా బాధ. అందుకు ఈ సభ ప్రతిస్పందిస్తే it is a good thing. Sir, I do not understand as to what definition will be given to those people.

Smt. N. Lakshmi Parvathi:- Sir, please allow me for five minutes.

Mr. Speaker:- No I do not allow anything except the Question Hour. This House does not belong to you only. It belongs to all the Members. Please try to resume your seat and co-operate with the Chair.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- నాకు మాట్లాడడానికి సమయం ఇప్పించండి.

Mr. Speaker:- No, I do not allow anything except Question Hour. Please try to co-operate with the Chair. You raise the same during the Zero-Hour.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- వారంతా వారం రోజుల నుండి రోడ్డుమీద ధర్నా చేస్తున్నారు. వారిని దారుణంగా కొట్టారు. వందలాది మంది ఉన్నారు... నాకు మాట్లాడడానికి 5 నిమిషాలు సమయం ఇప్పించండి.

మిస్టర్ స్పీకర్:- మినిస్టర్ ఫర్ ప్రొహిబిషన్.

(అంతరాయం)

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు: అధ్యక్షా, 'ఎ' ప్రశ్నకు సమాధానం...

Sri Gade Venkat Reddy:- Sir, this is a tribal issue, which was already discussed on the Floor of the House. A House Committee was also constituted on this. A Cabinet Sub-Committee is also there. Therefore, I request the Member.. దీనిమీద కమిటీ ఉంది. అందులో వారిని సభ్యురాలిగా వేస్తే, అక్కడ మాట్లాడవచ్చని వారిని కోరుతున్నాను. కాబట్టి కమిటీలో సభ్యురాలిగా వేయండి. ఈ విషయాన్ని తమద్వారా వారికి అప్పీల్ చేస్తున్నాను. సర్దుబాటు చేసుకోమనండి.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- అధ్యక్షా, షెడ్యూల్డ్ ఏరియాకి సంబంధించిన గిరిజన, గిరిజనేతరుల సమస్య ఉందని చర్చించాము. ఆ విషయం గురించి ప్రభుత్వం త్వరగా చర్య

తీసుకోవాలని ఒక ఫార్ములా ఏవాట్వ చేసాము. ఆ సమస్య ప్రాధాన్యతను తగ్గించకుండా గౌరవసభ్యురాలు లేవనెత్తిన దానిమీద సంపూర్ణ సానుభూతిని తెలుపుతున్నాను. ఈ ప్రశ్నోత్తరాల సమయంలో ఆ విషయమై పట్టుపట్టరాదని తమద్వారా వారికి మనవి చేస్తున్నాను.

10.00 ఉ. శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, లక్ష్మీపార్వతిగారు ప్రస్తావిస్తున్న అంశం ముఖ్యమైనదే. ఈ అంశాన్ని ఏదో ఒక సమయంలో చర్చకు తీసుకోవాలని బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో నిర్ణయించాము. ప్రస్తుతం మనం ప్రశ్నోత్తరాల సమయం కేటాయించుకొన్నందున దానిని వృధాచేయడం ఆమెకు మంచిది కాదు. గౌరవసభ్యురాలి (శ్రీమతి లక్ష్మీపార్వతి) దయచేసి కూర్చోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి(కార్వాన్):- అధ్యక్షా, నిన్న బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో మనం సుదీర్ఘంగా చర్చించుకొని ఏ ఏ అంశాలను చేపట్టాలో నిర్ణయించాము లక్ష్మీపార్వతి గారు ప్రస్తావిస్తున్న అంశం చాలా ప్రాధాన్యత కలిగినదే, కాదని అనడం లేదు. కాకపోతే నేడు ప్రశ్నోత్తరాల విషయమై కేటాయించుకొన్న సమయంలో ఇప్పటికే అర గంట వృధా అయిపోయింది. గిరిజన, గిరిజనేతరుల సమస్యల విషయమై గత సమావేశాల్లో హౌజ్ కమిటీ వేయడం జరిగింది. ఈమె (లక్ష్మీపార్వతి) అందులో సభ్యురాలిగా లేకపోయి నట్లయితే మీరు ఆమెను సభ్యురాలిగా నియమించండి. సభాసమయాన్ని వృధా కానీయకుండా లక్ష్మీపార్వతిగారు కూర్చోవాల్సినదిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- అధ్యక్షా, మహిళలపై పోలీసులు లాఠీఛార్జి చేశారు. విషయ తీవ్రతను బట్టి ఈ అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని అనుకొంటున్నాను. దయచేసి నాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి.

(అంతరాయం)

Sri P. Ashok Gajapathi Raju:- Sir, the Floor Leaders have already made their appeals. Sir, this is the way that the House is being held to ransome every day.

Mr. Speaker:- You please talk about the present position.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, I appeal to the Member to behave as a democrat and allow the Members to utilise their opportunities. The Government is a responsible body and it will behave certainly in responsible way. Please let her also be responsible and allow the House to transact the business. దణ్ణంపెట్టి కోరుతున్నాను.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి.- అధ్యక్షా, విషయ తీవ్రతను మీరు అర్థం చేసుకోండి. పోలీసులు మహిళలను కొట్టారు. మహిళలకు జరిగిన అన్యాయాలను ఇక్కడ చెప్పదలచు కొన్నాను.

Mr. Speaker:- I am Sorry. I do not allow you to raise the point in Question Hour. But I will certainly allow you in Zero Hour. Please resume your seat. జీరో అవర్‌లో కావాలంటే రెయిజ్ చేయండి. మీకు అప్పుడు అవకాశం ఇస్తాను.

(అంతరాయం)

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- ముఖ్యమంత్రిగారు సభలో ఉన్నారు. ఆయనను స్పందించమనండి. గతంలో అనేక సంఘటనలు జరిగాయి. మహిళలపై అక్రమాలు జరుగు తున్నాయి. ప్రభుత్వం నుండి ఇంతవరకు ఎటువంటి రెస్పాన్సు రాలేదు. పోలీసులను వెంటనే సస్పెండ్ చేయండి.

Mr. Speaker:- You are a leader of a particular party. You should co-operate with the Chair in running the House. Do not compel me to take action. I cannot wait for a long time. Please, do not waste the time of the House.

Smt. N. Lakshmi Parvathi:- Sir, please give me an opportunity to speak for five minutes.

Mr. Speaker:- Please try to understand the situation. We have already wasted more than half-an-hour of time. So, once again I am appealing to you to resume your seat and allow the Question Hour business to be transacted. I am once again appealing to you. Please resume your seat.

Smt. N. Lakshmi Parvathi:- No Sir, You allow me to speak right now.

Mr. Speaker:- Then I am left with no choice but to take action. Then I will ask the Legislative Affairs Minister to move the motion for your suspension. Now, also I am requesting you to resume your seat. I will definitely all as you during Zero Hour.

(Interruptions)

## ప్రభుత్వ తీర్మానము
## శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి సస్పెన్షన్ గురించి

Sri P. Ashok Gajapathi Raju:- Sir, it is unfortunate that the Hon'ble Lady Member is not willing to take her seat even after so many appeals from you. She is wilfully obstructing the proceedings of the House. So, Sir, you have left with no choice but to take action against her?

Sir, under Rule-300(2) of the Rules of Procedure and Conduct of Business in A.P. Legislative Assembly with your permission, I beg to move:

"That Smt. N. Lakshmi Parvathi may be suspended from the service of the House, for the rest of the day for wilfully obstructing the Proceedings of the House."

Mr. Speaker:- Motion moved. The Question is:

"That Smt. N. Lakshmi Parvathi may be suspended from the service of the House for the rest of the day for wilfully obstructing the Proceedings of the House."

(Pause)

The motion was adopted and the Member was suspended from the service of the House for the rest of the day.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- మహిళలపై అనేక సంఘటనలు జరుగుతూ ఉంటే వాటి విషయమై ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరం. నేను సమస్య తీవ్రతను మీ దృష్టికి తీసుకువస్తే నన్ను సస్పెండ్ చేస్తారా?

Mr. Speaker:- I too agree with you. I sympathise with your cause. Now, also you can resume your seat and raise the subject in Zero Hour. Once again I am requesting you to take your seat.

(Interruptions)

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- మీరు సమస్య తీవ్రతను అర్థం చేసుకొని 5 నిమిషాలైనా మాట్లాడుటకు అవకాశం ఇవ్వండి.

Mr. Speaker:- But there is a procedure prescribed for raising each and every issue. You have to necessarily follow that. Please, either resume your seat or leave the House.

(As the member was reluctant to leave the Houe Marshals entered the House).

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి:- ఈ ప్రభుత్వ హయాంలో మహిళలకు న్యాయం జరుగదు· పేదవర్గాలకు న్యాయం జరుగదు· ఇది అసమర్థ ప్రభుత్వం అయిపోయింది· ఇంతకు ఇంత ఫలితం అనుభవిస్తారు·

(Smt. N. Lakshmi Parvathi was led out of the House by the Marshals)

## ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు·

### ఆబ్కారీశాఖ భూమిలో ప్రయివేటు గృహం నిర్మాణం

11-

*7965-సర్వశ్రీ పి· జనార్ధన్‌రెడ్డి, గాదె వెంకటరెడ్డి, ఎం· కోదండరెడ్డి(ముషీరాబాద్), డి· నాగేందర్(ఆసిఫ్‌నగర్), కె·ఆర్· సురేష్‌రెడ్డి(బాలకొండ):- మధ్యనిషేధం, ఆబ్కారీశాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) నారాయణగూడలోని ఆబ్కారీశాఖ డిస్టిలరీ ఆవరణలో ఆబ్కారీ అధికారి ఒకరు ప్రయివేటు గృహాన్ని నిర్మించిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఆ అధికారిపై తీసుకున్న క్రిమినల్ చర్య ఏమి;

(ఇ) ఆ ఆవరణలో గల భూమి మొత్తం విస్తీర్ణం ఎంత; అసాంఘిక శక్తులు కబ్జాచేసిన భూమి విస్తీర్ణం ఎంత?

మధ్యనిషేధం, ఆబ్కారీశాఖమంత్రి (శ్రీ ఎం· వెంకటేశ్వరరావు):- (అ) అవునండి·

(ఆ) విచారణ పెండింగులో వుండగానే వెంటనే ఉద్యోగిని సస్పెన్షనులో వుంచడమయింది· ఆయనపై క్రిమినలు నమోదు చేయడానికై నారాయణగూడ పోలీసు స్టేషనులో ఒక ఫిర్యాదును దాఖలు చేయడమయింది·

(ఇ) కాంపౌండులోని మొత్తం విస్తీర్ణం 8 ఎకరాల 3 గుంటలు లేదా 39,066 చదరపు గజాలు గల మద్యచేసిన ఆక్రమణను వెంటనే తొలగించడమయింది· అయినప్పటికీ 4111 చదరపు గజాలలో వెంకటస్వామినగర్ సంక్షేమసంఘం ఆక్రమించిన పాత ఆక్రమణ ఒకటి వున్నది· మండల రెవిన్యూ అధికారి తొలగింపు ఉత్తరువులపై వారు హైదరాబాదు అదనపు సిటీ సివిలు కోర్టులో ఓ·ఎస్·నెం· 561/88 నొకదానిని దాఖలు చేశారు· వాదనలు పూర్తి అయ్యాయి· తీర్పు ఇవ్వవలసివున్నది·

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, నారాయణగూడాలోని అబ్కారీశాఖ కార్యాలయం లోని కాంపౌండులో ఉన్నట్టి అబ్కారీశాఖ స్థలంలో ఎక్సైజ్ సబ్‌ఇన్‌స్పెక్టర్ అక్రమంగా ఒక ఇల్లు కట్టుకోవడం జరిగింది. ఆయనని సస్పెండ్ చేయడం జరిగిందని సమాధానంలో చెప్పారు. నారాయణగూడా ఎక్సైజ్ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటుచేసి ముఖ్యమంత్రిగారి ఫొటోపెట్టి 9-8-1998వ ప్రారంభించారు. ఈ విషయం 'సర్కారు మార్కు ఘరానా కబ్జ - ఎక్సైజ్‌శాఖ స్థలంలో వెలసిన దేశం ఆఫీసు' అన్న శీర్షికతో పత్రికలలో వచ్చింది. ఈ అంశాన్ని ఎక్సైజ్‌శాఖ అధికారులు ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్ళారు. ముఖ్యమంత్రిగారు వారి అధికారులకు చెప్పారో లేదో తెలియదు గానీ, ఎటువంటి చర్యలు తీసుకోలేదు. స్థానిక ఎం.ఎల్.ఎ. మరియు ప్రభుత్వ విప్ అయిన శ్రీ కృష్ణయాదవ్ ఆ కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగింది. మరి వారిని

10.10 ఉ.

మినిస్టరుగా ప్రమోట్ చేశారు. నేను మీద్వారా అడిగేదేమంటే, ఇప్పుడు అధికారంలో వున్న అధికారపార్టీ శాసనసభ్యులు,ఎక్సైజు ఆఫీసరు వున్న స్థలాన్ని, పేదవాళ్లు చిన్న చిన్న గుడిసెలు వేసుకునివుంటే 1988లో దానిపై సిటీ సివిల్ కోర్టులో కేసు పెట్టారని చెప్పారు. దానిలో స్థానిక ఎం.ఎల్.ఏ.లు పార్టీ కార్యాలయాన్ని పెట్టుకున్నారు. వారు దానికి ప్రారంభోత్సవం కూడా చేశారు? మరి వారిపైన ఏమి చర్యలు తీసుకున్నారు? పేపర్లలో కూడా టి.డి.పి. పార్టీ కార్యాలయం ప్రారంబోత్సవం చేయ బడినట్లుగా వార్తలు వచ్చాయి. మరి ఆ ప్రారంభోత్సవం చేసిన వారిపై ఏమి చర్య తీసు కున్నారు? ఆ ఎక్సైజ్ డిపార్టుమెంటు ఆఫీసరుగారు చేసిన దానిమీద ఏమి చర్య తీసుకున్నారు? ప్రారంభోత్సవంలోపాల్గొన్నందుకు చీఫ్ విప్‌గా వున్నవారికి మంత్రిగా ప్రమోషను యివ్వడం జరిగిందా? తెలుపమనండి.

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు:- ఈ ప్రహరీలో ప్రవేశించి వుంటున్న ఎక్సైజు అధికారి మీద కేసుపెట్టడం జరిగింది. జూన్ నెల ప్రాంతంలో అక్కడ వుంటున్న వ్యక్తిని గురించి అతని ఖాళీ చేయించడం జరిగింది. తరువాత అతను ఈ విధంగా చేసినందుకుగాను అతనిపై కేసు పెట్టడం జరిగింది. ఎంక్వయిరీ చేసి, సస్పెండ్‌చేయడం జరిగింది. అంతేకాకుండా అతనిని క్రిమినల్ కేసు కూడా ఫైల్ చేశాము. ఇది రాజకీయం చేయడం కాదు. గతంలో కూడా ఇటువంటి వాతావరణం యిక్కడ వుండేది. వెంకటస్వామినగర్ అన్న పేరుతో ఇక్కడ స్థలాన్ని ఆక్రమించారు. ఆక్రమణ చేసినవారు ఎవరైనా సరే, ఏ పార్టీకి చెందిన వారైనా సరే తగు చర్యలు తప్పకుండా తీసుకోవడం జరుగుతుందని తెలుపుతున్నాను. అసలు ఈ విషయమై సభ్యులు చెపుతున్నట్లుగా, కోరుతున్నట్లుగా యాక్షను తీసుకునేందుకు ప్రభుత్వం ఫర్మ్‌గా ఉంది. ఈ ల్యాండును సేల్‌చేయాలనే అక్కడ ఉన్నవారిని ఖాళీచేయించడం జరిగింది. అందుకుగాను నోటిఫైచేశాము. అయితే ఇది సేల్ అవడానికి కొంతసమయం పడుతుంది. 1,097 చదరపు గజాల భూమి ప్రభుత్వం అధీనంలో ఉంది.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అధ్యక్షా, నారాయణగూడలోని అబ్కారీశాఖ డిస్టిలరీ కాంపౌండులో వున్నట్టి భూమిని ఎక్సైజు అధికారి ఆక్రమించుకున్నారు. వారు ఆ భూమిని ఏవిధంగా ఆక్రమించుకున్నారు? వారిని అక్కడినుంచి బయటికి పంపించి ఇన్వెస్టిగేట్

చేస్తున్నామన్నారు· A specific allegation was made that a Telugu-Desam Party Office was constructed which was inaugurated by the present Hon'ble Minister. The Minister did not give reply for that. We would like to know from the Hon'ble Minister as to what action has been taken against the concerned Minister and who has raised the building and occupied it. Further, we would like to know the present stage of criminal case. It was stated in the answer that they have filed O.S.No. 561/88 and what is the latest status of it? 1988 నుండి అంటే దాదాపు 12, 13 సంవత్సరాలనుండి దీనిప్పైన చర్య తీసుకోకపోవడం, జడ్జిమెంటు రిజర్వులో పున్నదనడం ఇదంతా కూడా ప్రభుత్వ ఆస్థులపట్ల ఈ ఎక్సైజ డిపార్టుమెంటు అధికారుల అలసత్వాన్ని తెలియజేస్తున్నది· ఇలాంటి పరిస్థితులలో ఒక సామాన్యుని ఆస్తులకేమి రక్షణ కల్పించ గలరు?

శ్రీ ఎ· వెంకటేశ్వరరావు:- ఇంతకుముందే సభ్యులకు చెప్పాను· ఈ విషయమ్మై బాధ్యులైనవారు ఎవరైనాసరే, ఎంతటివారైనాసరే, ఏ పార్టీకిచెందిన వారైనా సరే, వారిమీద ఈ ప్రభుత్వం తప్పనిసరిగా తగు చర్యలు తీసుకుంటుంది· ఇప్పటికే చర్యలు తీసుకోవడం జరిగింది· అధికారిని సస్పెండుచేయడం జరిగింది· అతనిప్పై ఎంక్వయిరీ వేశాము· అతనిని డిస్మిస్ చేయడంకూడా జరిగింది· అసలు ఈ ప్రభుత్వం వచ్చినప్పటినుంచీ కూడా ఈ స్థలం దాదాపు 1100 గజాల భూమి ఇల్లీగల్ ఆక్యుపేషన్‌లోనే ఉంది· వారు ప్రశ్నలో డిస్టిలరీ కాంపౌండులోని అబ్కారీ శాఖ స్థలానికి సంబంధించి అడిగారు· అందులో రెండు బిట్స్ ఉన్నాయి· ఒకటి 1197 గజాల భూమి· ఈ విషయమ్మై వారు చెప్పినట్లుగా సంబంధితులప్పై చర్యలు తీసుకోవడం జరిగింది· అతనిని సస్పెండ్ చేయడం జరిగింది· అతనిప్పై పోలీసు స్టేషనులో క్రిమినల్ కేసుపెట్టడం జరిగింది· ఇన్వెస్టిగేషన్ నిర్వహించడం జరుగుతోంది·

శ్రీ ఎం· కోదండరెడ్డి:- అధ్యక్షా, ఇక్కడ రెండు విషయాలు ఉన్నాయి· వెంకట స్వామినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ భూమి ఒకటి, దీనిమీద చెప్పాలంటే, ఇక్కడ చాలా కాలంగా పేదవాళ్ళు ఇళ్ళు కట్టుకుని వుంటున్నారు· వాళ్ళకు అక్కడ నీళ్ళు, డ్రైనేజి, రోడ్లు అన్ని సౌకర్యాలు వున్నాయి· ఇది ఒక భాగం· గవర్నమెంటు దీనిప్పై కేసు వేసింది అది నడుస్తున్నది· ఇక రెండవ భాగం ఎక్సైజు అధికారి ఆక్రమించుకున్న భూమి, దీనికి సంబంధించి మనం చూస్తే ఇక్కడ టి·డి·పి· పార్టీ కార్యాలయం ఇనాగురేట్ చేయబడిన విషయం ఈ సందర్భంగా పత్రికలల్లో వార్తవచ్చిన విషయం కూడా అందరికీ తెలుసు· మరి టి·డి·పి· పార్టీ కార్యాలయానికి ఇనాగురేషన్ చేసిన వారిప్పైన, అలాగే ఒక ఎక్సైజు అధికారి, ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్న విషయమ్మై ఏమి చర్య తీసుకున్నారు? ఈ కేసులో అతనిని సస్పెండు చేశాము అంటున్నారు· ఇంత ఓపెన్‌గా ఒక అధికారి ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుంటే అతనిని సస్పెండు చేయడంతోను, కేసు పెట్టడంతోను సరిపోతుందా? అలా కాకుండా దీనిని సంక్షేమ సంఘానికి ముడిపెట్టడం మంచి పద్ధతి కాదు· అందువల్ల ఇందులో ఇన్వాల్వ్ అయిన వారిప్పైన కఠినమ్మైన చర్యలు తీసుకోవాలి· కనక పార్టీ కార్యాలయాన్ని ఇనాగేరేట్ చేసినవారిపై నా ఎక్సైజు అధికారిప్పైనా కూడా తగు

చర్యలు వెంటనే తీసుకోవలసిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను ఆనాడు ఆ కార్యక్రమంలో పాల్గొన్నవారిని మంత్రిగా నియమించడం, బాధ్యులైన ఆక్రమణదారులపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయం

శ్రీ డి. నాగేందర్:- అధ్యక్షా, నారాయణగూడలో వున్న డిస్టిలరీ కాంపౌండులో వున్నట్టి భూమిని ఆక్రమించి ఎక్సైజు అధికారి ఆక్రమించుకుని ఇళ్ళు కట్టుకుని వున్న విషయం ఈ ప్రభుత్వం దృష్టిలోకి వచ్చిందా లేదా? మంత్రిగారు ఇక్కడ ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. "Yes, Sir. the employee was placed under suspension immediately pending enquiry." నేను తమద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. ఎక్సైజు అధికారి ఇల్లీగల్‌గా ప్రభుత్వ ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు. ఇంకా ఎవరో ఆ భూమిని కబ్జాచేసుకున్నారంటున్నారు. ఈ విషయాలన్నీ అందరికీ తెలుసు. అసలు ఇతరులు కబ్జాచేసిన భూమి ఎంత? డిపార్ట్‌మెంట్ అధికారి ఆక్రమించుకున్న భూమి ఎంత? ఆ భూమియొక్క వాల్యూ ఎంత అన్నది మంత్రిగారు తెలియజేయవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు:- ఆ స్థలానికి సంబంధించి వాల్యుయేషన్ ఫిగర్స్ నా వద్దలేవు. అయితే ఆ స్థలం పూర్తిగా ఇప్పుడు ప్రభుత్వ అధీనంలోకి తీసుకున్నాం. ఆక్రమించుకున్న అధికారిపైన యాక్షను తీసుకోవడం జరిగింది. అతనిపైన ఎంక్వయిరీ వేయడం జరిగింది. పోలీసుస్టేషనులో అతనిపై క్రిమినల్ కేసుకూడా పెట్టాము. ఇందుకు బాధ్యులైనవారు ఏ పార్టీకి చెందినవారైనా సరే చర్యలు తీసుకోవడంలో వెనుకకు పోయేదేమీ లేదని తమద్వారా తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ ఆర్. చంద్రశేఖరరెడ్డి (వనపర్తి):- వెంకటస్వామి వెల్ఫేర్ అసోసియేషన్ పేరిట అక్కడ ఒక కాలనీ ఉంది. ఈనాడు మన హైదరాబాదులో రాజకీయనాయకుల పేరిట అక్కడ ఒక కాలనీ ఉంది. ఈనాడు మన హైదరాబాదులో రాజకీయనాయకుల పేరిట అమాయకులైన పేదలతో గుడిసెలను వేయించడం, దానికి ఓ రాజకీయ నాయకుని పేరు పెట్టడం పరిపాటి అయిపోయింది. ప్రభుత్వదృష్టిలో ఎన్ని ఉన్నాయి. దీనికి వెనకల ఎ...

10.20 ఉ. వుంటున్నారు. ప్రభుత్వ భూమిని రక్షించడానికి ఏమైనా చర్యలు తీసుక... న్నారా? మనుష్యులను ముందు ఐడెంటిఫై చేశారా? ఈ అసోసియేషన్ పేర... ప్రభుత్వ భూములను కొల్లగొడుతున్నారు. నాయకులపేరుమీద గు... వస్తున్నాయి.

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, ఎక్సైజ్ డిపార్టుమెంటులోని ఈ స్థలంలో వెంకటస్వామినగర్ పేరుమీద ఉన్నది. ఈ ప్రభుత్వం గతంలో ఎన్ని జరిగినా ఫర్మ్‌గా ఉంది. కేసు ఫైల్ చేస్తున్నాము. ఒక కోర్టులో ప్రభుత్వానికి ఫేవర్‌గా వచ్చింది. రెండవకోర్టులో కూడా జడ్జిమెంటు రడీగా ఉన్నది. కాబట్టి దీని మెరిట్సు అవసరం లేదు అటువంటివి ఎవరు చేసినా ఎప్పుడు చేసినా డిపార్టుమెంటులో మాత్రం ఎలాచేసే ప్రసక్తి లేదు. నేను రాజకీయాలు మాట్లాడడం లేదు. అందరు కూడా కోపరేట్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, నాయకుల పేరుమీద గుడిసెలు పడుతున్నాయని వారు చెబుతున్నారు· ఎవరు వేస్తున్నారో ఎంక్వైరీ చేయించమనండి· ఎవరైనా పేదవాళ్ళ గుడిసెలు వేసుకొంటే నాయకులపేర్లమీద పడుతున్నాయని చెబుతున్నారు· అంబానీ, బిర్లా పారిశ్రామిక వేత్తలకు కావలసిన భూమి పంచిపెడుతున్నారు· వేలాది ఎకరాలు పంచిపెడు తున్నారు· అక్కడ పార్టీ కార్యాలయం వెలిసిందా లేదా చెప్పమనండి·

శ్రీ ఎం· వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, పోలీసు ఎంక్వైరీ జరుగుతా ఉంది· బయట వాళ్ళు ఎవరైనా వుంటే యాక్షన్ తీసుకోవడం జరుగుతుంది·

(Interruptions by Sri P. Janardhan Reddy).

Mr. Speaker:- Please cooperate with the Chair. I have permitted four Members to speak on a simple question. We have to get answers for the other questions. He has answered it very well. I will not allow any one to speak on that question.

Question No. 12(7695) is postponed at the request of the Minister, who is incharge of the flood affected areas.

### నక్సలైట్ల ప్రాబల్యంగల ప్రాంతాలలో అభివృద్ధి చర్యలు

13-

*7453-సర్వశ్రీ జి· దేముడు(చింతపల్లి), సిహెచ్· రాజేశ్వరరావు, సిహెచ్· విఠల్ రెడ్డి(నర్సాపూర్):- గిరిజన సంక్షేమ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో నక్సలైట్ల ప్రాబల్యంగల ప్రాంతాలలో చేపట్టిన ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలు ఏమిటి?

(ఆ) ఇంతవరకు ప్రాంతాలవారీగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల వివరాలెవ్వి?

గిరిజన సంక్షేమశాఖ మంత్రి (శ్రీ జి నగేష్):- (అ, ఆ) లేదండి· రాష్ట్రంలోని నక్సలైట్ల ప్రాముఖ్యంగల ప్రాంతాలలో చేపట్టడానికి గిరిజన సంక్షేమశాఖవద్ద ప్రస్తుతం ఎలాంటి ప్రత్యేక అభివృద్ధికర కార్యక్రమాలు లేవు·

శ్రీ సిహెచ్· రాజేశ్వరరావు:- అధ్యక్షా, కార్యక్రమాలు ఏమీ లేవని మంత్రిగారు సమాధానం చెప్పారు· గిరిజన ప్రాంతం కావడం ప్రత్యేకించి తీవ్రవాదుల ప్రాంతం కూడా కావడంవల్ల ప్రభుత్వం తలపెట్టినటువంటి కార్యక్రమాలను మరింత త్వరగా పూర్తి చేయడానికి, ఎక్కువగా చేపట్టడానికి చర్యలు తీసుకొన్నారు అనేది మా ప్రశ్న· ఏ కార్యక్రమాలు తీసుకొన్నారు? ప్రత్యేకించి తీవ్రవాదుల పేరిట తీసుకొంటున్నారు అనేది మా ఉద్దేశ్యం కాదు· చాలాప్రాంతాలలో ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతూనే ఉన్నారు·

శ్రీ జి. నగేష్:- అధ్యక్షా, ఈనాడు ప్రభుత్వ రంగంలో గిరిజన ప్రాంతాలలో అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నో చేపట్టడం జరుగుతావుంది. ఈనాడు ఐపాడు ఒకటి ప్రకారంగా అగ్రికల్చర్‌కు, మైనర్ ఇరిగేషన్‌కు 77 కోట్ల రూపాయలు. ఐపాడ్ 2 ప్రకారంగా అగ్రికల్చర్‌కు మైనర్ ఇరిగేషన్‌కు 185 కోట్ల రూపాయలలో గిరిజనులను భాగస్వామ్యంచేస్తూ చేపట్టడం జరిగింది. ఆర్టికల్ 275 క్రింద గత సంవత్సరం 4 కోట్ల రూపాయలు, ఈ సంవత్సరం 6కోట్ల రూపాయలతో ఆ ప్రాంతాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. జన్మభూమి కార్యక్రమాలు గిరిజన ప్రాంతాలలో 95 శాతం, 5 శాతం గిరిజనుల భాగస్వామ్యంతో ప్రత్యేక కార్యక్రమాలను ముమ్మరంగా చేపట్టడం జరుగుతోందని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- అధ్యక్షా, ఈ ప్రశ్నకు సమాధానం ముఖ్యమంత్రిగారు చెబితే బాగుంటుంది. ఎందుకంటే రాష్ట్రంలో నక్సలైట్ల ప్రాముఖ్యంగల ప్రాంతాలలో ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. చేపట్టబోతున్నారు. పడావ్ భూములను తీసుకొని పేదవాళ్లకు పంచుతామని ముఖ్యమంత్రిగారు ప్రకటించారు

శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి:- అధ్యక్షా, సాధారణమైన అభివృద్ధి కార్యక్రమాలను గిరిజన ప్రాంతాలలో జరుగుతున్న విషయాన్ని సభ దృష్టికి తీసుకొచ్చారు. ఈ ప్రశ్న ప్రత్యేకంగా నక్సలైట్స్ ఇన్‌ఫెస్టెడ్ ఏరియాస్‌కు వర్తిస్తుంది. అటువంటి ప్రాంతాలు అన్నీ కూడా చాలా వెనుకబడిన ప్రాంతాలు. అటువంటి ప్రాంతాలలో ఒక ప్రత్యేకమైనటువంటి కార్యక్రమం అవసరం అని మీద్వారా ప్రభుత్వ దృష్టికి వచ్చింది. గతంలో చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆ రోజు ప్లాన్‌కంటే ఎక్కువగా 65 కోట్ల రూపాయలు కేటాయిస్తూ రిమోట్ ఏరియా డెవలప్‌మెంటు కార్యక్రమం క్రింద పనులు ప్రారంభం చేశారు. కాని ఇంతవరకు పూర్తికాలేదు. ప్రభుత్వం ప్రత్యేకంగా వెనుకబడిన ప్రాంతాలలో ఖర్చుపెట్టడానికి మొన్న బడ్జెటులో 20 కోట్ల రూపాయలు కేటాయించారు. ఆ డబ్బు కూడా ఇంతవరకు ఖర్చుపెట్టలేదు. ఈ సమస్య ప్రత్యేకంగా తెలంగాణాలో వుంది. కాబట్టి తెలంగాణా డెవలప్‌మెంటు బోర్డు ఏర్పాటుచేసి ప్రత్యేకమైన నిధులు కేటాయిస్తారా?

Mr. Speaker:- In what way it is related?

Sri K.R. Suresh Reddy:- Because it is connected with that. Let me put supplementary. This pertains to basically naxalite infested areas which are predominently very backward A special drive has to be takenup to create confidence among the people. The development works have to be taken in these areas on par with other areas. The Government has not replied to it. What the Minister has stated was mere development works. Our question is very specific. Is the Government contemplating any special drive as was done earlier in the year 1990. Is the Government contemplating any special programme as of now?

శ్రీ ఎస్. వెంకటవీరయ్య(పాలేర్):- అధ్యక్షా, నక్సలైట్స్ ప్రాముఖ్యంగల ప్రాంతాలలో గిరిజనులకు సంబంధించి ప్రధానమైన రోడ్లు, విద్య, వైద్య, రంగాలు అభివృద్ధికి నోచుకోలేదు. ఐటిడిఏ జన్మభూమి ద్వారా ఈ ప్రాంతాలలో విద్య, వైద్య రోడ్లు, అభివృద్ధికోసం ఏమేరకు నిధులు కేటాయించి ప్రణాళికలు సిద్ధం చేశారు. గతంలో 20 కోట్ల రూపాయలు కేటాయిందామని చెప్పారు. ప్రభుత్వం ఎంతమేరకు నక్సలైట్స్ ప్రాముఖ్యంగల ప్రాంతాలలో ఖర్చుపెట్టారు. రానున్న కాలంలో ఆ యొక్క ప్రాంతాల అభివృద్ధికోసం ఎంత నిధులు కేటాయించి ఎప్పటిలోగా అభివృద్ధి కార్యక్రమాలను చేపడతారో ముఖ్యమంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

10.30 ఉ. శ్రీ ఎమ్. కోదండరెడ్డి:- అధ్యక్షా, నా సూచన ఏమంటే నక్సలైట్స్ ఎఫెక్టెడ్ ఏరియాస్‌లో శంకరన్‌గారు, పొత్తూరి వెంకటేశ్వరరావుగారు సర్వేచేసి ఒక పుస్తకం వ్రాశారు. వారు ఇచ్చిన సలహాలు ప్రభుత్వం ఏమైనా పరిగణనలోకి తీసుకోదలచిందా? ప్రభుత్వం దానిని పరిగణనలోకి తీసుకుని శాసనసభలో చర్చించాలి.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్(డోర్నకల్):- అధ్యక్షా, ఈ విషయంలో గిరిజన శాఖ మంత్రిగారు కాక ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పాలి. ఎక్కడైతే వెనుకబడిన ప్రాంతాలు ఉంటున్నాయో, ఎక్కడైతే హరిజన, గిరిజన, తాడిత, పీడిత వర్గాలవారు ఉంటున్నారో అక్కడే నక్సలైట్లు ఉంటున్నారు. అటువంటి వెనుకబడిన ప్రాంతం చాలామటుకు తెలంగాణాలో ఉంది కాబట్టి నక్సలైట్లు అక్కడే ఎక్కువగా ఉంటున్నారు. నక్సలైట్స్ ప్రాబల్యం అధికంగా ఉన్న తెలంగాణా ప్రాంతాభివృద్ధికి తెలంగాణాభివృద్ధి బోర్డు ఏదైనా ఏర్పాటుచేస్తారా?

Mr. Speaker:- This is a different issue.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- రెండవ అంశం ఏమంటే ప్రభుత్వానికి సమాంతరంగా నక్సలైట్లు కూడా సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ విషయం అనేక వార్తా పత్రికలలో వచ్చింది. ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు రూ.25,000 చొప్పున నక్సలైట్లు పంచుతున్నట్లు పేపర్లో కూడా వచ్చింది. కరెంట్ మోటార్లుకూడా వారు సరఫరా చేస్తున్నట్లు పేపర్లలో వచ్చింది. ప్రభుత్వం దీనికి ఏవిధంగా రియాక్ట్ అవుతుంది? ఈ విషయంలో ప్రభుత్వానికి ఏమైనా ఆలోచన ఉన్నదా?

శ్రీ ఎమ్.బి. చౌహాన్(దేవరకొండ):- అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు ముందు ఏమి చేయటంలేదని అన్నారు. తరువాత మైనర్ ఇరిగేషన్ పనులు చేస్తున్నట్లు ఒప్పుకున్నారు. గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ సందర్భంగా ముందుకువచ్చి సమాధానం ఇస్తానని చెప్పడం సంతోషకరం. గిరిజన ప్రాంతాలలో రవాణా సౌకర్యాలు లేవు. లింక్‌రోడ్స్ ఎక్కడా లేవు. ఎలక్ట్రిసిటీ విషయానికి వస్తే ఈ ఎఫెక్టెడ్ ఏరియాస్‌లో 75 శాతం గ్రామాలకు వీధి దీపాలే లేవు. మాడా, చెంచు, పి.టి.డి. ఏరియాస్‌లో బావులు త్రవ్వించి నప్పటికీ విద్యుత్ కనక్షన్స్ ఇవ్వటంలేదు. ఈ సౌకర్యాలన్నీ కల్పిస్తేనే మీరు చెబుతున్న ఎఫెక్టెడ్ ఏరియాస్‌ను అభివృద్ధి చేయటానికి వీలవుతుంది.

శ్రీ కె. బొజ్జి(భద్రాచలం):- నా నియోజకవర్గం భద్రాచలంలో నక్సలైట్ల సమస్య ఉంది. గతంలో నక్సలైట్లు పోరాటం జరిపిన కొల్లూరు గ్రామానికి ఇప్పటివరకు కరెంట్ లేదు. రోడ్లు లేవు. చింతల మండలానికి హెడ్క్వార్టర్ సుమారు 5 కిలోమీటర్ల దూరంలో మాత్రమే ఉన్నది. ఎన్నో స్కీమ్స్ ఇంప్లిమెంట్ చేస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ అక్కడ కనీసం కరెంట్ సౌకర్యం కూడా లేదు. ఇటువంటి గ్రామాలు నా నియోజకవర్గంలో 100కుపైగా ఉన్నాయి. సి.ఎమ్. గారికి, ఛైర్మన్గారికి వినతిపత్రాలు ఇచ్చినప్పటికీ పట్టించుకోలేదు. కనీసం రోడ్లు ఉంటే పోలీసులు తిరుగుతుంటుంటే వారికి కొంచెం భయం ఉంటుంది. మీరు ఏమి చేస్తారో ఖచ్చితంగా చెబితే బాగుంటుంది.

Mr. Speaker:- That issue would be posted for debate according to the decision of the B.A.C.

శ్రీ టి. జీవన్రెడ్డి(జగిత్యాల):- తీవ్రవాదభరితమైన తెలంగాణా వెనుకబడిన ప్రాంతము. తెలంగాణా, కోస్తా ఆంధ్ర, మరియు వివిధ జిల్లాలలో ప్రత్యేకంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి 1990లో చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉండగా ఒక కార్యక్రమం చేపట్టారు. తరువాత ఆ కార్యక్రమం అర్ధాంతరంగా ఆపివేయటం జరిగింది.

Mr. Speaker:- Mr. Jeevan Reddy, this is not a debate. Why do you go to that?

శ్రీ కె.ఆర్. సురేష్రెడ్డి:- ఏవిధంగా నిర్లక్ష్యం చేస్తున్నారో చెబుతున్నాము.

Mr. Speaker:- Where is the time for all these things to discuss?

Sri K.R. Suresh Reddy:- Government will be able to rectify.

Mr. Speaker:- You want all discussions to take place on the Floor of the House.

Sri T. Jeevan Reddy:- I am talking only on the subject. అధ్యక్షా, గౌరవనీయులు చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉండగా తెలంగాణాలోని వెనుక బడిన గిరిజన ప్రాంతాలలో ముఖ్యంగా కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్లలో ప్రత్యేకంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. దురదృష్టమేమంటే ఆ కార్యక్రమాన్ని అర్ధాంతరంగా నిలిపివేయటం జరిగింది. ఆ కార్యక్రమాల క్రింద చేపట్టిన పనులలో పాలు పంచుకున్న గ్రామాభివృద్ధి పనుల కమిటీ చేసిన పనులకు బిల్స్ చెల్లింపు చేయడం జరగ లేదు. ఆ బిల్స్ చెల్లింపులు వెంటనే జరిపించాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. అదే విధంగా తెలంగాణా, రాయలసీమ, కోస్తా ఆంధ్ర ప్రాంతాలలోని వెనుకబడ్డ ప్రాంతాలను అభివృద్ధిచేయటానికి ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టుటకొరకు ఆ మూడు ప్రాంతాలలో డెవలప్మెంట్ బోర్డులు ఏర్పాటుచేయాలి. అప్పుడుమాత్రమే వెనుకబడ్డ ప్రాంతాలు అభివృద్ధి చెందటానికి అవకాశం ఉన్నదని ముఖ్యమంత్రిగారికి సూచిస్తున్నాను.

Mr. Speaker:- That is a different issue.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- నక్సలైట్స్ ప్రాబల్యంకల తెలంగాణా ప్రాంతంలో.....

(At this jucture, Sri T. Jeevan Reddy further attempted to speak).

Mr. Speaker:- You put a separate question.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- వెనుకబడ్డ ప్రాంతాలు, ముఖ్యంగా తెలంగాణా, నిర్లక్ష్యమునకు గురవుతున్నాయి. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత...

(అంతరాయం)

Mr. Speaker:- That is one of the issues decided by the BAC. Please speak when it is listed.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- అధ్యక్షా,.....

(అంతరాయం)

Mr. Speaker:- I am not allowing you. Why do you stand ?

(Sri D.S. Redya Naik, Sri K.R. Suresh Reddy and Sri T. Jeevan Reddy on their legs).

Mr. Speaker:- This is not the way. Mr. Janardhan Reddy, you have to control your Members.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- తెలంగాణాలో నక్సలైట్స్ ప్రాబల్యం ఉంది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత అటువంటి ప్రాంతాలలో కనీస సౌకర్యాలైన మంచినీరు, రోడ్లు మొదలైన వాటిపై ఎన్నికోట్ల రూపాయలు ఖర్చుపెట్టిందో వివరంగా చెప్పాలి. నక్సలైట్ల ప్రాబల్యం ఎక్కువగా ఉన్న జిల్లాలలో ప్రభుత్వం ఇంతవరకు తీసుకున్న చర్యలు ఏమిటి? ఎన్ని కోట్ల రూపాయలు అందుకొరకు ఖర్చుచేయబడింది. భూమిలేని వారికి ఎంతమందికి ఆ ప్రాంతాలలో భూమి ఇచ్చారు?

(అంతరాయం)

10.40 ఉ. శ్రీ టి. జీవన్‌రెడ్డి:- లాస్ట్ త్రీ ఇయర్స్ నుండి ఏమీ పట్టించుకోవడం లేదు.

శ్రీ డి. ఎస్. రెడ్యానాయక్:- గవర్నమెంట్ ఏమీ పట్టించుకోవడం లేదు.

Mr. Speaker:- Mr. Janardhan Reddy - what is this? You don't control your Members. You control your Members first.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- నాకు మైకు ఇవ్వండి సార్.

Mr. Speaker:- I have given him opportunity. Still he is continuing his speech. He has expressed his opinion.

శ్రీ టి· జీవన్‌రెడ్డి:– వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి తీవ్రవాద ప్రాంతాల అభివృద్ధికి చెందిన సమస్య సార్·

Mr. Speaker:- You are not on the subject. Unless I permit you, you cannot speak. This is the Question Hour.

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, ఇది చాల ఇంపార్టెంట్ క్వశ్చన్·

(అంతరాయం)

అధ్యక్షా, నక్సలైట్ ప్రాంతాల అభివృద్ధికి చెందిన సమస్య ఇది· మేము ఇటీవల అదిలాబాదు జిల్లాకు వెళ్లడం జరిగింది· అక్కడ సరియైన మందులు లేకపోవడం వల్ల రెండువేల మంది అతిసార వ్యాధికి గుర్తై చనిపోవడం జరిగింది· ముఖ్యమంత్రిగారు కూడా ఒప్పుకున్నారు· సరియైన మందులు లేక, తగినరోడ్లు లేక, అభివృద్ధి కార్యక్రమాలు లేక అక్కడ ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు· దీనిని లా అండ్ ఆర్డర్ సమస్యతో ముడిపెట్టకుండా అటువంటి వెనుకబడిన ప్రాంతాలను ఏ విధంగా అభివృద్ధి చేశారో చెప్పమనండి· దీనిమీద హోపెనవర్ డిస్కషన్ పెట్టమనండి·

Mr. Speaker:- Your request is very genuine. I can understand. I have permitted your Members to speak. They spoke. Even then they are still persisting to speak for how long to they speak? This is not correct. As a leader you have to control them. Anyway the subejct has come before BAC.

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– మీరు దయచేసి దీనిమీద డిస్కషన్ పెట్టండి సార్·

Mr. Speaker:- In BAC, that issue has come. As per the decision of the BAC, it will come up for discussion.

శ్రీ కడియం శ్రీహరి:– తెలంగాణాకు అన్యాయం చేసిన వారికి దీనిమీద మాట్లాడే హక్కు లేదు·

(అంతరాయం)

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– మీకు అడ్రెస్ చేయాలి సార్· మేము మీతో మాట్లాడు తున్నాము· ఆయన మమ్మల్ని ఉద్దేశించి అంటున్నారు·

శ్రీ పి· రామస్వామి(మహారాజ్‌గంజ్):– తెలంగాణా ఆజిటేషన్ చేపట్టి ముఖ్యమంత్రి అయిన తరువాత ఈ రాష్ట్రాన్ని బాగుచేస్తానన్న వ్యక్తి ఆనాడు శ్రీమతి ఇందిరాగాంధీ ప్రైమ్ మినిస్టర్‌గా ఉన్నప్పటికీ ఏమీ పట్టించుకోని వారు శ్రీ చెన్నారెడ్డిగారు. ఆయన పేరు చెప్పి తెలంగాణాకు 60 కోట్ల రూపాయలు ఖర్చుచేశామని చెబుతున్నారా?

(అంతరాయం)

శ్రీ సిహెచ్· రాజేశ్వరరావు:– ఒక సబ్‌మిషన్ సర్·

Mr. Speaker:- Let the Chief Minister speak first.

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– ప్లీజ్···

శ్రీ కడియం శ్రీహరి:– ఒకవేళ సమాధానం చెప్పినా ప్రజలకు చెప్పండి సర్· వారికి చెప్పవలసిన అవసరం లేదు·

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– ఒక మంత్రిగారు మీరుండగా ముఖ్యమంత్రిగారికి హెచ్చరిక చేస్తారా? ఇదేమిటి అధ్యక్షా?

శ్రీ పి· రామస్వామి:– అధ్యక్షా· ····

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:స్త్రీ– మాకు అవకాశమివ్వండి అధ్యక్షా·

Mr. Speaker:- I will give you opportunity. Let the Chief Minister speak.

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– అధ్యక్షా, ఈ క్వశ్చన్ వేసింది శ్రీ దేముడుగారు, శ్రీ సిహెచ్· రాజేశ్వరరావుగారు మరియు శ్రీ సిహెచ్· విఠల్‌రెడ్డిగారు· ఈ విషయంమీద సభ్యులు మాట్లాడి ఏదైనా సూచనలు చేస్తారేమో రాసుకుందామనుకుంటే ఎక్కడికో తీసుకు వెళ్ళారు· దానిని రాజకీయం చేస్తున్నారు· నేను క్వశ్చన్‌కు సంబంధించి రిలవెంట్ అంశాలు చెప్పదలచుకున్నాను· ట్రైబల్స్ ప్రాంతం, ఏజన్సీ ప్రాంతం, గిరిజనులు ఎక్కువగా ఉండే ప్రాంతాలలో ఏవిధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపటప్టామో చెప్పదలచుకున్నాను· ఆ ప్రాంతాలలో ఎక్స్‌ట్రీమిస్ట్స్, ఒకవిధంగా చెప్పాలంటే, వారిని ఎక్స్‌ప్లాయిట్ చేస్తూ అక్కడ అభివృద్ధి కార్యక్రమాలు జరగలేదు కాబట్టి మీరు మాతో వస్తే అభివృద్ధి చేస్తామని చెప్పి లా అండ్ ఆర్డర్ ఇబ్బందులు సృష్టిస్తున్నారు· కొంతమంది సభ్యులు మాట్లాడుతూ చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 60 కోట్ల రూపాయలు వచ్చాయి, అయినా వాటిని ఖర్చుపెట్టలేదని చెప్పారు· క్లియర్‌గా ఆ 60 కోట్ల రూపాయలను ఖర్చుపెట్టడం జరిగింది· Total amount was spent. అని తెలియజేస్తున్నాను· 1995–96లో రు·60 కోట్లు టోటల్‌గా ఖర్చుపెట్టాము· ఆ ప్రాంతాలలో ఇరిగేషన్ సమస్యలుండగా ఈరోజు చూస్తే స్వర్ణప్రాజెక్టు చెలిమల ప్రాజెక్టు సాతనాల, వట్టివాగు, తల్లిపేరు, సింగీతం మొదలైన వాటిని రు·200 కోట్లు ఖర్చుపెట్టి కంప్లీట్‌చేయడం జరిగింది· కడియం ప్రాజెక్టును రూ·15 కోట్లు ఖర్చుపెట్టి కంప్లీట్ చేయడం జరిగింది· కరీంనగర్, వరంగల్, అదిలాబాదు జిల్లాలకు జిల్లాకు రు·100 కోట్ల చొప్పున రిమోట్ ఏరియాలలో కూడా రోడ్లు మొదలైన వాటికోసం మొత్తం రు·300 కోట్లు ఖర్చుపెట్టామని తెలియ జేస్తున్నాను· ఇటీవల ఆదిలాబాదు జిల్లాకు వెళ్ళినప్పుడు అక్కడి ప్రజలు పదివేల ఇళ్ళు అడిగితే అక్కడే శాంక్షన్ చేయడంజరిగింది· 4 వేల బావులకు గాను ఇచ్చిన దానికంటే అదనంగా ట్రైబల్స్‌కు ఇవ్వడం జరిగింది· ట్రైబల్ హేబిటేషన్స్ ఎక్కడయితే ఉన్నాయో అక్కడ మాత్రం 25 మంది పిల్లలకు ఒక స్కూల్ ఓపెన్ చేస్తున్నాము· ట్రైబల్ ఏరియాల్లో మలేరియాను ఎరాడికేట్ చేయడానికి వెయ్యిమంది హెల్త్ వర్కర్స్ పోస్టులను శాంక్షన్ చేయడం జరిగింది· ట్రైబల్ ఏరియాల్లో ఉండే హాస్పిటల్స్‌లో ఒక్కొక్క హాస్పిటల్‌లో ఇద్దరు డాక్టర్ల చొప్పున పెట్టి 38 అంబులెన్స్‌లను శాంక్షన్ చేయడం జరిగింది· 1998–99 సంవత్సరంలో 50 ఆశ్రమ పాఠశాలలను ఇవ్వడం జరిగింది· 12 జూనియర్ రెసిడెన్షియల్ కాలేజీలను శాంక్షన్ చేశాము· అదేవిధంగా ఆరు ఆశ్రమ పాఠశాలలను

యిచ్చాము. ఆశ్రమపాఠశాలలకు సంబంధించి ఒక సొసైటీని పెట్టి భారీ ఎత్తున వివిధ కార్యక్రమాలను చేపట్టాలని ఆలోచిస్తున్నాము. పాడేరు నియోజకవర్గంలో రోడ్ల కనెక్టివిటీ కోసం రూ.6.5 కోట్లు ఖర్చు పెడుతున్నాము. ఈరోజు వరకు గ్రైబల్ ఏరియాలకు సంబంధించి 253 మంది డాక్టర్లను ఎంపికచేసి పోస్టింగ్స్ కూడా యిచ్చాము. ఇదే కాకుండా, 52 ట్రైబల్ హాస్పిటల్స్‌లో ఒక్కొక్క దాంట్లో యిద్దరు డాక్టర్లచొప్పున వేశాం.

ఈరోజు మనం చేసిన ఇరిగేషన్ పనులవల్ల రెండు, మూడు సంవత్సరాల్లో 20వేల హెక్టార్లను అదనంగా ఆయకట్టు క్రిందకు తేవడం జరిగింది. 12950 హెక్టార్లలో హార్టికల్చర్‌ను అభివృద్ధి చేశాము. మధ్యాహ్నభోజన పథకం క్రింద మూడు లక్షల యాభైవేల మంది గిరిజన పిల్లలకు భోజన వసతి కల్పిస్తున్నాము. అదేవిధంగా ట్రైబల్ ఏరియాల్లో నార్మ్స్ ప్రకారం ట్రైబల్స్‌నే 1250 మందిని విలేజ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్స్‌గా నియమించడం జరిగింది. ల్యాండ్ పర్చేజ్ స్కీము క్రింద తీవ్రవాదుల ప్రాబల్యం వున్న చోట్లలో కూడా ట్రైబల్స్‌కు ల్యాండ్ ఇవ్వాలని కూడా ఆలోచిస్తున్నాము. ఆ విషయాన్ని మీ అందరి ముందు పెట్టి డిస్కస్ చేస్తాము. వరంగల్‌లో ఎ.ఐ.పి.పి. క్రింద రూ.500 కోట్లు ఎ.పి. 3 క్రింద రూ.950 కోట్లు ఖర్చు చేస్తున్నాము, అదేవిధంగా పలువిధాలైన ప్రాజెక్టులను చేస్తున్నాము. రామగుండం నుంచి రాజమండ్రికి వెళ్లే రోడ్డుకు రూ.500 కోట్లు ఖర్చు చేస్తున్నాము. ఈ రోడ్డు వరంగల్, ఖమ్మంద్వారా వెళుతుంది. పనులు కూడా మొదలు పెట్టడం జరిగింది. గిరిజన ప్రాంతాలలో వారి అభివృద్ధికోసం కోట్లకొలది రూపాయలుఖర్చు చేస్తున్నాము. ఈరోజ సభ్యులంతా తీవ్రవాదం, నక్సలైట్ల గురించి డిస్కస్ చేద్దామని అడుగుతున్నారు. డిస్కస్ చేద్దాం, నాకు అభ్యంతరం లేదు. ట్రైబల్ ఏజన్సీల్లో ఖర్చుచేసిన డబ్బులే కాకుండా, జన్మభూమి కార్యక్రమంలో కూడా చాలావరకు మధ్యదళారీలు కాంట్రాక్టర్లు లేకుండా 95శాతం పనులను వాళ్లకే ఇచ్చి పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకున్నాము. ట్రైబల్ ఏరియాల్లో డబ్బులు ఖర్చుపెట్టడం ఒక ఎత్తైతే, వారిని చైతన్యవంతులను చేయడం మరొక ఎత్తు మనమంతా కలసి వారిని చైతన్యవంతులనుచేయాలి. వారిలో అవేర్‌నెస్ పెరిగేవిధంగా కృషిచేయాలి. ఇటీవల నేను అదిలాబాదుకు వెళ్లాను. అక్కడ ఒక అమ్మాయి డెలివరీ కేసు నా దృష్టికి వచ్చింది. ఆమెకు జ్వరం వచ్చి, చివరికి కోమాలోకి వెళ్లిన తర్వాత కూడా నాలుగైదు రోజులు ఇంటిదగ్గరే పెట్టుకున్నారు. చివరికి డాక్టర్లే బలవంతాన ఆమెను ఆసుపత్రికి తీసుకొచ్చి వైద్యం చేయవలసి వచ్చింది. ఎందుకు ఆమెను ఆసుపత్రికి తీసుకురాకుండా నాలుగైదు రోజులు ఇంటిదగ్గరే పెట్టారని ఆమె భర్త, అత్తమామలను విచారించగా, మాకు ఆ సాంప్రదాయం లేదని వారు స్పష్టంగా చెప్పారు. అదేవిధంగా ఒక కుటుంబంలో యిద్దరికి మలేరియా జ్వరం వచ్చి ఒక వారం రోజులనుంచి బాధపడుతూ, చివరికి ప్రభుత్వ ఆసుపత్రికి రావడం జరిగిందని, ఇన్నిరోజుల నుంచి ఎందుకు డాక్టర్లను సంప్రదించలేదంటే, మా ఏరియాలోనే ఏవో మందులు యిస్తున్నారు. వాటినే వాడుతున్నామని వారు స్పష్టంగా చెప్పారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని, ఒక్కొక్క ఆసుపత్రిలో అంబులెన్స్, ఇద్దరు డాక్టర్లను, అదేవిధంగా విలేజ్ హెల్త్ వర్కర్‌ను ఏర్పాటుచేయడం జరిగింది. రాజకీయనాయకులు, ప్రజా ప్రతినిధులు అందరూ కలసి గిరిజనుల్లో చైతన్యం తీసుకురాకపోతే ఎన్ని స్కీములు, పథకాలు చేపట్టినా అవి ఉపయోగపడవు. అందరం ఆ దిశలో కృషిచేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.

అదిలాబాదులో ఒకరోజు ట్రైబల్ గ్రామంలో ఉన్నాను. అందరం కలసి తిరుగుదాం వారు అభివృద్ధిలోకి వచ్చేవిధంగా కృషిచేద్దాం. ఒక ఇష్యూవస్తే, దాన్ని మరొక ఇష్యూలోకి డైవర్ట్ చేసి మాట్లాడడం మంచిది కాదని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- స్పీకర్ సార్, యిక్కడ స్పష్టంగా ఒక క్వశ్చన్ ఉంది. గౌరవ ముఖ్యమంత్రిగారు కొన్ని వివరాలు యిచ్చారు. ఇంతవరకు ప్రాంతాలవారిగా చేపట్టిన కొన్ని కార్యక్రమాల గురించి చెప్పారు. గౌరవ ముఖ్యమంత్రిగారు ఏమి చెప్పారంటే కొన్ని లక్షల ఎకరాల భూమిని పంచామని అంటున్నారు. నేను అడిగేదేమంటే, నక్సలైట్ల ప్రాబల్యంవున్న ప్రాంతాల్లో వారి బాధలకు గురైన గిరిజనులు, దళితులు, అట్టడుగు వర్గముల వారికి ఎన్ని ఎకారల భూమిని పంచుతున్నారో ముఖ్యమంత్రిగారు చెప్పలేదు. నిరుద్యోగ సమస్యవల్ల యువకులు నక్సలైట్లను ఆశ్రయించే అవకాశం ఉంది కాబట్టి యువకులకు ఉపాధికల్పన కోసం ఎటువంటి కార్యక్రమాలు చేపట్టారో ముఖ్యమంత్రిగారు చెప్పలేదు. రాష్ట్రంలోని తెలంగాణా, ఉత్తర తెలంగాణా ప్రాంతంలోని అదిలాబాదు, మెదక్, నిజాంబాదుల్లోనే కాకుండా కోస్తా, ఆంధ్ర, రాయలసీమల ప్రాంతాల్లో కూడా నక్సలైట్ల ప్రాబల్యం పెరుగుతోంది. తీవ్రవాదం పెరగకుండా వెనుకబడిన ప్రాంతాల్లో ప్రభుత్వం ఎన్ని కోట్ల రూపాయలకు ఖర్చుపెట్టిందో చెప్పాలి. మంచినీళ్ల కోసం, హౌసింగ్ స్కీముకోసం ఎంత ఖర్చుచేశారో చెప్పాలి. అక్కడ అసమానతలను తొలగించడానికి, అభివృద్ధి సమగ్రంగా జరగాలంటే ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవాలి. ఇది చాలా ముఖ్యమైన విషయం. వీటిగురించి ప్రభుత్వం వివరాలు చెప్పాలి. భూమిలేనివారికి భూములు పంచిన విషయం, అదేవిధంగా ఉపాధికల్పన గురించి చెప్పమనండి సార్. నిరుద్యోగ సమస్యను నిర్మూలించడానికి ప్రభుత్వం ఏ ఏ కార్యక్రమాలు చేపట్టిందో తెలియజేయవలసిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**Mr. Speaker:- It is Question Hour. Why do you raise so many things? Whatever you want to raise, you raise only about that question. If you request for half an hour discussion on this, I will allow.**

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, ఇంతవరకు ముఖ్యమంత్రిగారు కొన్ని విషయాలు చెప్పారు. అదే విషయాల గురించే నేను మాట్లాడుతాను. చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రై ఇప్పటివరకు మూడు సంవత్సరాలైంది. రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారు సార్? మొన్న అదిలాబాదు జిల్లాలో అతిసారవ్యాధి వల్ల మూడు వేలమంది దాకా చనిపోయారు. గిరిజనులకు సరైన వైద్య సదుపాయం లేదు. వారికి మందులు లేవు. ఆసుపత్రుల్లో డాక్టర్లు లేరు, ప్రైమరీ హెల్త్ సెంటర్లలో డాక్టర్లు లేరు. నర్సులు లేరు. ముఖ్యమంత్రిగారు అవాస్తవమైన విషయాలను చెప్పి, హౌస్‌ను ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారు. ముఖ్యమంత్రిగారు ఒక గర్భిణీ స్త్రీ గురించి చెప్పారు. ఆమెను మందులు వాడమంటే అది మా సాంప్రదాయం కాదని వారు చెప్పినట్లు ఆయన అన్నారు. అది అంతా అబద్ధం. అక్కడ డాక్టర్లు మందులు అమ్ముకుంటున్నారు.

(అంతరాయం)

అది శాంక్షన్ చేశాం. ఇది శాంక్షన్ చేశామని ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు అవన్నీ అవాస్తవాలే. గిరిజనులకోసం వారు యిన్నిరోజులనుంచి ఏమి చేశారో స్పష్టంగా చెప్పమనండి? వారు చెప్పేమాటలు ఉపన్యాసాలు యివ్వేందుకే ఉపయోగపడతాయి. గిరిజన ప్రాంతాలలో మందుల సరఫరా సరిగా ఉండదు. చాలామంది నానా బాధలకు గురవుతున్నారు ఈ రాష్ట్రంలో గిరిజనులకు సంబంధించి తెలంగాణా, కోస్తా, రాయలసీమల్లో మూడు బోర్డులు ఉండేవి. వాటిని తీసేశారు. మేము కూడా అదిలాబాదులో విజిట్ చేశాం. అక్కడ త్రాగడానికి నీళ్ళులేవు. రోడ్లు సరిగా లేవు. స్కూల్స్ లేవు ఉద్యోగాలు లేవు. నిరుద్యోగ సమస్యతో చదువుకున్న యువకులు సతమతమవుతుంటె ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ అసెంబ్లీని హౌస్‌ను తన తెలుగుదేశం పార్టీ ప్లాట్‌ఫార్మ్‌గా ఉపయోగించుకుంటూ, ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు.

(మైకు నిలిపివేయబడినది)

(అంతరాయం)

మేము మాట్లాడుతుంటే మైకు ఆఫ్ చేస్తే ఎలా సార్? ముఖ్యమంత్రిగారు మాత్రమే మాట్లాడాలంటే ఎలా? మాకు మైకు ఇవ్వండి. సబ్జెక్టు మీదే మాట్లాడుతున్నాను సార్.

Mr. Speaker:- I am very sorry. There should be some limit. Your Members are not able to confine to the subject. Everybody should know the rule position. I have allowed them to speak thrice. You are failing to know the importance of the time of the House. I am very sorry.

11.00 ఉ. | శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మా మైక్ బంద్‌చేశారు. మైక్ బటన్ వత్తారు...

Mr. Speaker:- You are unable to understand the procedure. There should be some limt to the behaviour. This is very bad.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధికారపక్షంవారికి చెప్పండి. రెండువేల మంది చనిపోయారు. మందులు లేక, హౌస్ కమిటీని వేయమనండి. ప్రూవ్ చేస్తాము. మాటలు మాట్లాడితే కాదు....

Mr. Speaker:- There are several other important issues. I am very sorry.

(Interruptions)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- సర్, ఫ్లోర్ లీడర్స్‌ను చూస్తున్నాను. ఇది అసెంబ్లీ, దీనికి హుందాతనం ఉంది. ఒక డిగ్నిటీ ఉంది.. మనందరం కూడా ప్రజా ప్రతినిధులం అనేది మరచిపోయి ఏవిధంగా మాట్లాడుతున్నారో మీరే ఆలోచించుకోండి. నేను దీనిగురించి కామెంట్ కూడా చేయను. ప్రజలే ఆలోచించుకొంటారు...

శ్రీ పి. ఇంద్రారెడ్డి(చేవెళ్ల):- అధ్యక్షా, ఇది శాసనసభ, మైక్ కట్ చేయడానికి ఆయన జాగీరా ఇది? శాసనసభ ఇది. లీడర్ మాట్లాడుతుంటే మైక్ కట్ చేస్తారా మీరు? ఇది చంద్రబాబునాయుడు జాగీర్ కాదు. పీపుల్స్ సభ ఇది...

(అంతరాయం)

Mr. Speaker:- Please take your seat. Eventhough your Members' names are not in the list. I have allowed them to speak. If you want to discuss it, I will post that issue for half an hour discussion.

(Interruptions)

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- మైక్ కట్ చేస్తారా?

(ఈ సందర్భంలో శ్రీ టి. జీవన్‌రెడ్డి, శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి, శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్, తదితర కాంగ్రెస్‌పక్ష సభ్యులు లేచి నిలుచున్నారు).

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మాట్లాడుతుంటే మైక్ కట్ చేస్తే ఎట్లా? నేను ఏమైనా అన్‌పార్లమెంటరీ మాట్లాడానా?....

Mr. Speaker:- You should know the parliamentary procedure. When the Chair asked you to sit, you should sit. If you don't follow the procedure, you will be liable for actiion.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- మైక్ కట్ చేస్తారా?...

Mr. Speaker:- Please hear me. Eventhough your Members' are not in the list, I have allowed them to speak because of the importance of the issue. You don't understand anything and you are rising for everything. You should know the parliamentary procedure.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- థాంక్యూ...

Mr. Speaker:- The Leaders are supposed to control their Members. If you yourselves deviate from the procedure, how can the other Members follow it? The Leaders should co-operate with the Chair.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ఇది ఒక్కొక్కసారి బాధాకరం...

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, వారు ఏమి పార్లమెంటరీ పద్ధతిలో బిహేవ్ చేస్తున్నారు? మమ్మల్ని ఒక్కరినే అంటారా?...

Mr. Speaker:- Please take your seat.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి.- రికార్డ్సు తీసి చూడండి. మేము ఏం మాట్లాడామో...

మిస్టర్ స్పీకర్:- కోఆపరేట్ చేయండి otherwise, I cannot run the House.

(Interruptions)

What is this? You are all very senior Members.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- గౌరవనీయులు రాజేశ్వరరావుగారిలాంటి వ్యక్తులు ఉన్నారు ఇక్కడ. మీరే ఆలోచించాలి. వెంకటరెడ్డిగారు కూడా లా చేశారు. నిన్నటివరకు ప్రాక్టీస్‌చేశారు. ఇది ప్రజాస్వామ్యం, ఎవరి జాగీరు కాదు. రాజ్యాలు పోయాయి. రాజులు పోయారు, మనం ప్రజాస్వామ్య యుగంలోకి వచ్చాం. అయితే ఈ రోజు కుస్తీలు పడితే, దానితో ఓట్లు వస్తాయనో, ప్రజలు మిమ్మల్ని హీరోలుగా చూస్తారని అనుకొంటే జరిగే పనికాదు. ప్రజాస్వామ్యంలో సభ్యత లేకుండా చేతులు తిప్పడయో, మైకులు విరగ్గొట్టడమో ఇంకొకటో కాదు. అందరు మెంబర్స్ మాట్లాడిన తరువాత నేను ఇన్ఫర్మేషన్ చెప్పాను తప్ప ఏ మెంబర్‌నూ ప్రొవోక్‌చేస్తూ మాట్లాడలేదు. ఈ రోజ హౌస్‌లో చూస్తున్నాం. ఎవరు ఏ విధంగా ప్రవర్తిస్తున్నారో, ఎవరు ఎలా చేస్తున్నారో ప్రజాస్వామ్యంలో ప్రజలే నిర్ణయించుకొంటారు. ఈ రోజున ప్రజలు మీకు ఒక రోల్ ఇచ్చారు. మాకు ఒక రోల్ ఇచ్చారు ఇక్కడ. ఇక్కడ కూడా మనం ఆలోచించుకోవలసింది...

(అంతరాయము)

వినే అలవాటు లేకపోతే ఎవరం ఏమీ చేయలేం. ఇదే సభ్యత అనుకొంటే ఆన్ ఫ్లోర్ లీడర్స్ చెప్పండి. నేను ప్రొటెస్ట్‌చేస్తూ కూర్చుంటాను. నేను సీరియస్‌గా చెప్పాను. అరగంట నుంచి కూడా మాట్లాడుతుంటే, అప్పీలు చేస్తుంటే వినకుండా కామెంటరీ చేయడం ఈ హౌస్ హుందాతనానికి మంచిదికాదని చెపుతున్నాను....

(శ్రీ పి. ఇంద్రారెడ్డి, శ్రీ టి.జీవన్‌రెడ్డి తదితరులనుంచి అంతరాయము)

(అధికార పక్షానికి చెందిన అనేకమంది గౌరవసభ్యులు, గౌరవమంత్రులు శ్రీ టి. దేవేందర్‌గౌడ్, డా. ఎన్. జనార్ధన్‌రెడ్డి మొదలైనవారినుంచి అభ్యంతరం).

శ్రీ పి. ఇంద్రారెడ్డి:- ఇది ప్రజాస్వామ్యం, మేము బడిపిల్లలం అనుకొంటున్నారా?

(ఈ సందర్భంలో, శ్రీ పి. ఇంద్రారెడ్డి తన ముందుగల డెస్క్‌పై ఎక్కి నిలుచున్నారు).

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, హౌస్‌లో ఇది డిస్కస్ చేయవలసిన అవసరం ఉంది.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:- ముఖ్యమంత్రిగారు బెదిరిస్తున్నారు. యూ ఆర్ ది స్పీకర్, యూ మస్ట్ ప్రొటెక్ట్ మెంబర్స్ రైట్స్

(ఈ సందర్భంలో శ్రీ పి ఇంద్రారెడ్డి పోడియంలోకి వచ్చారు·)
శ్రీ కన్నా లక్ష్మీనారాయణ, శ్రీ టి· జీవన్‌రెడ్డి, శ్రీ టి· నాగేందర్,
శ్రీ యం· విజయ శిఖామణి మొదలైన గౌరవసభ్యులు కూడా
పోడియంలోకి వచ్చారు·)

**Mr. Speaker:-** Please take him away.

(Interruptions)

Please leave the Podium.

(Interruptions)

**Sri P. Indra Reddy:-** He is threatening me. You have to protect us.

**Mr. Speaker:-** I have been following the proceedings.. He has not threatened you. Please leave the Podium. You have no right to stand on the desk. I am very sorry.

(Interruptions)

**Sri P. Indra Reddy:-** The Chief Minister should apologize.

**Mr. Speaker:-** I have been following the proceedings. He has not threatened you. This is very bad. He said that the running commentary is not good.

(Interruptions)

Is it good on his part to stand on the desk?

(Interruptions)

Mr. P. Indra Reddygaru, please take your seat.

**Sri P. Indra Reddy:-** The Chief Minister should apologize.

11·10 ఉ· **Mr. Speaker:-** I am sorry. I want to take action because you know you are not supposed to stand on the chair. This is not your house. You should have some discipline. I have come to your rescue. This is why I am taking your issue even beyond time. It does not mean that you do all nuisance on the floor of the House. It is very bad. I am sorry. I will not allow the proceedings. I want apology from

Sri P. Indra Reddy. Unless he apologizes, I won't allow. Why did he stand on the chair? Let him say. He is the concerned person. I will give you chance. Let him apoligize. No, this is not his house. This is the House of Parliamentary Democracy. I do not allow all these things. I do not allow any indecency on the Floor of the House. You should have asked for permission and I would have permitted. It is not good on your part to stand on the chair for which you should say 'sorry'. Otherwise, I will have to take action, I am sorry. I do not heed to anybody. Let us stick to some discipline. Unless he apologizes, I do not conduct the business of the House. Standing on the chair is most unparliamentary behaviour. Let him apoligize. Then only, I will conduct the House. I am sorry. You are a Senior Member. If you do not understand, I cannot help you. What is this? There must be some limit to it. What made him stand on the chair? Let him apologize.

Sri Ch. Rajeswara Rao:- Point of submission Sir.

(Interruptions)

Mr. Speaker:- No, I am sorry. He would have requested. What does he mean by standing on the chair? It is not a school. You should behave in a proper manner and represent the matters. I will not listen to you. Let him apologize. I will ask the opinion of the leaders.

(Interruptions)

No, Sri P. Janardhan Reddygaru. Let him apologize. I am very particular about the behaviour of the Members. So, I request you to behave in a proper way. He should have asked for time to react to what the Chief Minister has said. I would have permitted him. Standing on the chair is not at all good. In addition, he is rushing to the podium. This is another crime. I want apology from the Member. Please, no discussion. I do not allow any discussion or any proceedings unless the Member apologizes.

Sri J.C. Diwakar Reddy:- Please allow our Leader to speak.

Mr. Speaker:- This is pertaining to the behaviour of a Member. Please take your seats. I am not allowing. What is this?

(Interruptions)

Janardhan Reddygaru you should advice the Chair on these matters. You should not precipitate the matter. I simply said, unless he apologizes I will not run the business of the House. For that you tell me. Yes, I permit you.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- డిస్కషన్ జరగాలని మేము మొదటినుంచి కోరుతున్నాము. శ్రీ పి. ఇంద్రారెడ్డిగారు బెంచిమీద నిలబడ్డారని చెప్పారు. ఆయన 1984లో ఎలక్ట్ అయ్యారు. మీరంతా కలిసి గండిపేటలో ట్రయినింగు పొందారు. శ్రీ చంద్రబాబునాయుడు, శ్రీ ఇంద్రారెడ్డి అంతా కలిసి ఒకే స్కూలులో నేర్చుకున్నారు.

(ఇంటరప్షన్స్)

నేను తప్పుచెప్పడం లేదు... ఎన్.టి.ఆర్. పేరు తీస్తే తప్పా?....

Mr. Speaker:- If you do not cooperate with the Chair, what can I do? What is this? I have been here and I have been following the proceedings. Let us not make our House a laughing stock. Stick to the point. You are a leader of a political party. The only point is whether he has to apologize or not.

(Interruptions)

I am sorry, This is not the way to behave.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- అధ్యక్షా, సమస్యపై మాట్లాడేటప్పుడు తమరిని మాత్రమే ఉద్దేశించి మాట్లాడాలి. ఈ సందర్భంగా తమరు చాలా ఇబ్బందిలో ఉన్నారు. చాలా ఆందోళనగా ఉన్నారు. అలసిపోయి కూడా యీ చర్చలో పాల్గొంటూ, యీ సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తున్నందుకు అభినందిస్తున్నాను. ఆందోళన చెందుతున్న, ఆందోళనలో పాల్గొంటున్న ప్రతిపక్ష మిత్రులను ప్రత్యేకించి కోరుకుంటూ, మొత్తం సభకు కూడా సవినయంగా మనవిచేస్తున్నాను. ఇవాళ మనమంతా సభకు సంబంధించిన ఎథిక్స్‌కమిటీ రిపోర్టును ప్రవేశపెట్టాము. ఏ ముహూర్తంలో ప్రవేశపెట్టామో గాని, ఎథిక్స్‌కమిటీ రిపోర్టువచ్చే సందర్భంలో యీ బాజాభజంత్రీలు వస్తే, ఎక్కడికి పోతుందో తెలియదు – ఏమీ తెలియడం లేదు. ఎట్టి పరిస్థితుల్లో కూడా శాసనసభలో ప్రతిపక్షంవారు సందర్భోచితంగా వ్యవహరించాలి. ఇందాక ప్రశ్న వచ్చినప్పుడు, 'ఎక్స్‌ట్రీమిస్టు ప్రాబ్లమ్' అనడం బాగా వుండదు అని గిరిజనప్రాంత సమస్యయని చెప్పాలని కోరడం జరిగింది. మంత్రిగారు, తమరు, ముఖ్యమంత్రిగారు వివరణ చెప్పారు.

11·20 ఉ· సంతోషం· అది అక్కడినుంచి వెళ్ళి తెలంగాణా ప్రాంతానికి పాకింది అక్కడ నుంచి వెళ్ళి వెనుకబడిన ప్రాంతాల కమిటీల క్రింద పోయారు· అంతవరకూ అర్థం చేసుకోవచ్చు· సమయం వృథా చేసుకోకుండా ఉండాలి అక్కడ నుంచి వర్గోపవర్గాలకు వెళ్ళి, ఒక రకమైన శాసనసభ యొక్క సభ్యతకి కూడా ప్రమాదం ఏర్పడే విధంగా ఈ రోజు చర్చ జరగడం చాలా చాలా విచారకరం· మీరు చాలా ఉదారంగా, దయతో, అవసరంగా, అనవసరంగా కూడా ఎంతో ఉదారంగా ప్రవర్తించడం వల్ల ఇంత దూరం వచ్చిన తరువాత, ఒక గౌరవసభ్యుడు బెంచీమీద నిలబడి 'ఇక చూసుకోండి నా తడాఖా' అని చెబితే – నేను పేరు చెప్పదలచుకోలేదు కానీ ఒక సభ్యుడు ఆందోళన చెంద వచ్చు·

(ఇంటరప్షన్స్)

(అధికార పక్షంనుండి షేం షేం అనే నినాదాలు)·

నా మనవి వినండి· ఆందోళన చెందవచ్చు· కోపం రావచ్చు· కానీ ఇది ప్రయివేటు సందర్భం కాదు· ప్రజలచేత ఎన్నుకోబడిన, చాలా చాలా హుందాతనం కలిగిన శాసనసభలో ప్రతిక్షణం విలువ గలది· ఏడెనిమిది కోట్ల ప్రజలయొక్క విలువగల సమయం, మనందరి సమయం· ఏ ఒక్కరి సొత్తూ కాదు· అటువంటప్పుడు మన ప్రవర్తన రాష్ట్రానికి, దేశానికి, సభ్యులందరి హుందాతనానికి ఆపాదించే విధంగా ఉండాలి· ఎట్టి పరిస్థితిలోను ఈ సభలో సభ్యత కోల్పోయాము అనే దురభిప్రాయం రాకూడదు· అటువంటి దురభిప్రాయం వస్తే మనందరికీ అవమానంగా ఉంటుంది· ఒక సభ్యుడు పోడియం వద్దకు వచ్చినా, మిమ్మల్ని ఘెరావ్ చేసినా, అసభ్యంగా వ్యవహరించినా మంచిది కాదు· నీతినియమావళి, ప్రవర్తనా నిబంధనల గురించి చర్చించుకునే సమయంలో ఇటువంటి పరిణామాలు రావడం పూర్తిగా దురదృష్టకరం· ఎట్టి పరిస్థితిలోను క్షంతవ్యం కాదు· ఆ సభ్యుడు మీ ముందు, ఏడెనిమిది కోట్ల ప్రజలు 295 మంది శాసనసభ్యులను దృష్టిలో పెట్టుకుని చూపించిన, చేసిన ప్రదర్శన సహేతుకమైనది కాదు· అహేతుకమైనది· అక్షరపాతం కాదు· దీనిని వారు ఉపసంహరించుకోవాలి అని మా పార్టీ తరఫున మనస్ఫూర్తిగా కోరుతున్నాను· ఉపసంహరించుకుంటేనే మన గౌరవాన్ని కాపాడుకోగలుగుతాము· లేకపోతే ఆత్మహత్యా సదృశ్యం అవుతుంది· అది పనికిరాదు·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– అధ్యక్షా, మీరు ఉదారంగానే సభ్యులకు ఉపప్రశ్నలకు అవకాశం ఇచ్చారు· ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పారు· వారి సమాధానం తృప్తి కలగకపోవచ్చు· ఒక విధంగా అంతా మాకు సంతృప్తికరంగా చెప్పాలంటే కూడా ఏ ప్రభుత్వం కూడా చెప్పలేదు· అటువంటప్పుడు మనకు నిరసన తెలిపే హక్కు ఉంటుంది కానీ బెంచి ఎక్కే హక్కు ఎట్లా ఉంటుందో అర్థం కాదు· రాష్ట్రంలో అత్యవసర విషయాలు చాలా ఉన్నాయి· ఒకవైపున వరదలు, రెండోవైపున శ్రీశైలం పవర్‌ప్రాజెక్టు మునిగిపోయింది· వారు వన్యప్రాణులు అంటున్నారు· మేము ధరలు అన్నాము· ఈ సమస్యలతో రాష్ట్రంలో జనమంతా అల్లాడిపోతుంటే, వాటిని వదలిపెట్టి, ఏదో ఒకటి పెట్టుకుని, సభా సమయాన్ని హరించి, ఈ పదిరోజులు ఇట్లా ముగించుకునిపోతే ప్రజలు మమ్మల్ని క్షమించరు· ప్రధాన ప్రతిపక్షానికి విజ్ఞప్తి చేస్తున్నాను· కొంత సంయమనం చూపించండి· దాంతోపాటు

సభ్యుడు వ్యవహరించిన పద్ధతి సవ్యమైనది కాదు. మీరు చెప్పిన విధంగా విత్‌డ్రా చేసుకునేందుకు అంగీకరించి, సభ గౌరవాన్ని నిలిపి, వారి గౌరవాన్ని నిలుపుకోవాలని కోరుతున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా....

(కాంగ్రెస్‌పార్టీ నుండి అంతరాయం)

Mr. Speaker:- What can I do? You are deviating every line, I am very strict about the procedures. Unless, he apologizes, I do not conduct the business of the House.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- నిన్న కూడా బి.ఎ.సి.లో ప్రతిపక్షాలను మీరు కోరింది ఇదే. సమయం వృధా చెయ్యరాదు. మొత్తం ఇచ్చిన అంశాలు 39 వరకూ ఉన్నాయి. కుదించి 33 చేశారు. నేను కూడా నిన్న అడిగాను. ఒకటి, రెండు అంశాలు కూడా చర్చించే అవకాశాలు రావడం లేదు. సమయం వృధా అవుతోంది. ప్రజల సమస్యలు పట్టించుకోలేక పోతున్నాము. ప్రజలచేత ఎన్నుకోబడిన ప్రజాసభ అయినప్పటికీ, ఇది మనందరిదీ. ప్రజలు ఎన్నుకున్న తరువాత, ఈ సభ అందరికీ అనే విషయం మరచిపోతున్నాము. ఇది మంచి పద్ధతి కాదు. సమయానుకూలంగా మాట్లాడే సందర్భాలు వస్తే, దానికి మీరెంతో కష్టపడి సభ గౌరవాన్ని కాపాడే ప్రయత్నం చేస్తున్నారు. మేము అభినందిస్తున్నాము. ఏ మాత్రం కూడా మీరు విసుగు చెందకుండా, ఎన్ని ఉపప్రశ్నలు వేసినా, మీరు మాకు అవకాశం ఇస్తున్నారు. మేము ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే ప్రయత్నం చెయ్యాలి. అట్లాగే ప్రభుత్వం కూడా సరిగ్గా సమాధానాలు ఇవ్వాలి. మీరు ఇప్పించే ప్రయత్నం చేస్తున్నారు. గౌరవ ముఖ్యమంత్రిగారు నక్సలైట్ల విషయం వస్తే వివరంగా చెప్పారు. కొన్ని విషయాలు మరచిపోయారు. మళ్ళీ ఒకసారి చెప్పాలని కోరాము. అదే విధంగా ఆ సభ్యుడు కూడా కోరాలి. పెద్దలు రాజేశ్వరరావుగారు వెనుకబడిన ప్రాంతం కానీ, గిరిజన ప్రాంతం కానీ అట్టడుగు వర్గాలను కానీ అభివృద్ధి చెయ్యడానికిగానీ ప్రభుత్వం చేసిన పనులను గురించి అడగడంలో తప్పులేదు. కానీ తెలంగాణా విషయంలో మళ్ళీ మాట్లాడడం, గతంలో ఉద్యమాలు నడిపినవారు ఎవరు, ఎన్నికోట్ల రూపాయలు ఖర్చుచేశారని ప్రతిసారి మాట్లాడడం అసందర్భంగా ఉంటుంది సమయం వృధా అవుతుంది. తోటి సభ్యులను కోరుతున్నాను. తెలంగాణా కాంగ్రెస్‌వారిదే కాదు. మా అందరిదీ. కమ్యూనిస్టులకూ తెలంగాణానే. తెలంగాణా బి.జె.పి. టి.డి.పిలది కూడా. ఏ ప్రాంతం వారు ఆ ప్రాంత అభివృద్ధిని కోరడంలో తప్పులేదు. నేను తెలంగాణా వాడిని, తెలంగాణా అభివృద్ధి కోరడంలో తప్పులేదు. అయితే సందర్భోచితంగా ఉండాలి. అసందర్భంగా మాట్లాడి సమయం వృధా చెయ్యరాదు. 'ముఖ్యమంత్రిగారు బెదిరిస్తున్నారు' అంటే మీకు చెప్పాలి. నేనే ఒక విషయం మీ దృష్టికి తెచ్చాను. వారి మంత్రిగారు సి.ఎం.గారిని హెచ్చరిస్తుంటే, అది మంచి పద్ధతి కాదని మీకు చెబుతున్నాను. ఏ విషయంలో అయినా ముఖ్యమంత్రిగారు బెదిరిస్తుంటే మిమ్మల్ని అడగాలి. అధ్యక్షా, ఈ రకంగా మమ్మల్ని సి.ఎం.గారు బెదిరిస్తున్నారు. చంపుతాను అంటున్నారు. జైలులో పెడతాను అంటున్నారు. నా మీద తప్పుడు కేసులు పెడుతున్నారు. అని మీకు చెప్పుకునే హక్కు ఉంది. కానీ గౌరవసభ్యులు ఈ విధంగా బెంచిమీద నిలబడి అపహాస్యం చేయడం మంచిది కాదు.

సమయం వృధా చెయ్యరాదు. వారు క్షమాపణ చెప్పుకోవాలి. మీకు చెప్పాలి. ఇంకెవరికో చెప్పాలని అనడంలేదు. దయచేసి వారు క్షమాపణ చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్(చాంద్రాయణగుట్ట):- అధ్యక్షా, నిన్ననే బి.ఎ.సి.లో చర్చ జరిగింది. అన్ని పార్టీలవారి సమస్యలు చెప్పారు. బి.ఎ.సి. మినిట్స్ మీరు ఇచ్చారు. 33 అంశాలను పెట్టారు. మేము కూడా చెప్పాము. మైనారిటీ వెల్ఫేర్, వక్ఫ్‌బోర్డు, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ వంటివి ఉన్నాయి. సెషన్ వచ్చింది. తెలంగాణా మాకు కూడా ఉంది. తెలంగాణా అభివృద్ధి కావాలి. ఇంద్రారెడ్డిగారిది నో షలిస్టు మైండ్. చిన్నప్పటినుంచీ వారిని చూస్తున్నాను. ఓల్డ్‌సిటీలో ఉండేవారు. ఇప్పుడు ఇట్లా ఎందుకు జరిగిందో నాకు బాధగా ఉంది. సుమోటోగా వారు క్షమాపణ చెబితే మంచిది. మీకు చెప్పాలి. చెబితే సింపుల్‌గా బిజినెస్ చేసుకునే వీలు ఉంటుంది. కాబట్టి నా మనవి ఏమంటే వారికి అప్పీల్ చేస్తున్నాను.

శ్రీ ఎన్. యతిరాజారావు(చెన్నూర్):- అధ్యక్షా, పెద్దలు రాజేశ్వరరావుగారు చెప్పారు. ముహూర్తం బాగా లేదన్నారు. ముహూర్తం బాగానే ఉంది. నైతిక విలువల కమిటీ రిపోర్టు ఇచ్చిన తరువాత విషయం చూస్తే రిపోర్టు పెట్టిన తరువాత అమలు విషయంలో చెప్పాలంటే నైతిక విలువలు పాటించబడుతాయా, ఒకవేళ పాటించబడకపోతే ఎందుకు అవస్థపడడం అనేది ఉంది. నేను 7 సార్లుగా శాసనసభ్యుడిగా ఉన్నాను. ఇది ఏడవసారి. కానీ నేను నిన్నటినుంచీ చూస్తున్నాను. రోజూ పత్రికలలో చూస్తున్నాను. మన డెలిబరేషన్స్ పత్రికలద్వారా తెలుపుతున్నాము.

11.30 ఉ. మనం ఏమి చెబుతున్నామో, ఏమి చేస్తామో అనే విషయం చెబుతున్నాం. కాకపోతే రికమండేషన్స్ దాచిపెట్టి ఉంచాము కానీ అన్ని విషయాలు ప్రెస్‌కి ఇచ్చాము. మనం ఎలా ఉండాలి. ఎంత హుందాతనంగా ఉండాలి అన్న ప్రతివిషయం మీద చర్చించాము. బెంచిమీన ఎక్కకూడదని కూడా వ్రాశాము. ఏమిటి ఈ పద్ధతి? నిన్నటినుంచి చూస్తున్నాను. క్వశ్చనవర్ తీసుకుందాము. బి.ఎ.సి.లో డిస్కస్ చేద్దామని మీరు అన్నారు.

మిస్టర్ స్పీకర్:- ప్రజెంట్ ఇస్యూ గురించి చెప్పండి.

శ్రీ ఎన్. యతిరాజారావు:- ఈ విధంగా అయితే ఎథిక్స్ కమిటీ రిపోర్టు మేము పెట్టినట్లయితే అభాసుపాలు చేయడమే అవుతుంది. (కాంగ్రెస్‌పార్టీ శాసనసభ్యులనుంచి 'జేబులో పెట్టుకోండి' అన్న మాటలు) జేబులో పెట్టుకోవడానికో, దేనికో చెప్పలేను కానీ ఆ సభ్యులు బేషరతుగా క్షమాపణ చెప్పాలని కోరుతున్నాను. దీనిమీన వాదన కానీ, విచారణ కాని అవసరం లేదు. బేషరతుగా క్షమాపణ ఉండాలి. లేకపోతే ఆ శాసనసభ్యుని సస్పెండ్ చేయాలని కోరుతున్నాను.

Mr. Speaker:- You do not worry. I will protect the report given by the Ethics Committee. If anybody violates it I will see what action I can take.

శ్రీ పి. అశోకగజపతిరాజు:- అధ్యక్షా, నాకు చాలా బాధ వేస్తున్నది.

మిస్టర్ స్పీకర్:- మీకు ఒక్కరికే బాధ వేస్తున్నట్లు చెబుతారేంటి? అందరికీ బాధ వేస్తున్నది·

(సభలో నవ్వులు)

శ్రీ పి· అశోక్‌గజపతిరాజు:- అధ్యక్షా, నా జీవితంలో ఇలాంటి దృశ్యం చూస్తానని అనుకోలేదు· మనం సభలో ఇలాంటి సీను చూడడం జరుగుతుందని కలలో కూడా అనుకోలేదు· సిగ్గు విడిచి ఇలాంటి పని ఏ మానవుడు చేయగలుగుతాడని అనుకోలేదు· తమరు అవకాశం ఇచ్చారు· ఇంత ఘోరం జరిగినా తమరు విశాల హృదయంతో అవకాశం ఇచ్చారు· ఏ మాత్రం, ఎవరికైనా చిన్న జ్ఞానం ఉంటే, మానవత్వం ఉంటే వెంటనే లేచి షాటాఫ్ ది మూమెంట్‌లో జరిగిందని క్షమాపణ చెప్పి ఉంటే బాగుండేది· స్పీకర్‌గారికి చెబితే సభకు చెప్పినట్లే అయ్యేది· Sir, you are the repository of the powers of this August House. Do such antics enhance the prestige of the House? Do such antics enhance the prestige of democracy? No, Sir. Does it enhance a civilized debate? No, Sir. What type of quality does it throw up? That type of quality will never, enhance the prestige of peoples' representatives cutting across the party lines. This is my honest submission. This House should not be helpless. If he does not rise to the occasion of yielding to your suggeston to tender unconditional apology to this August House this House should not be helpless. This is my submission to the Chair.

Mr. Speaker :- Dr. P.V. Ranga Rao.

(Interruptions)

Mr. Speaker:- He is one of the Ethics Committee Members. Let him say. If you want I will give opportunity to you. This is a very important issue which I cannot avoid.

Dr. P.V. Ranga Rao(Hanumakonda):-As I permitted to speak, Sir?

Mr. Speaker:- Yes.

(Interruptions)

Mr. Speaker:- Please resume your seat. I know how to react.

డా· పి·వి· రంగారావు:- అధ్యక్షా, ఇందాక యతిరాజారావుగారు పెద్దలు ఎథిక్స్ కమిటీ రిపోర్టు ఇవ్వాళ సబ్మిట్ చేస్తామన్నారు· ఈ సందర్భంగా భారతదేశంలోనే మొట్టమొదటి రాష్ట్రంలో మనం ఈ ఎథిక్స్ కమిటీ ఏర్పాటుచేసి ఢిల్లీవెళ్లి లోక్‌సభ స్పీకర్‌గారిని, షక్దర్‌గారిని, సీనియర్ పార్లమెంటేరియన్స్‌ను, మాజీ స్పీకర్స్‌ను, ఇక్కడ

అనేకమంది జర్నలిస్టులను, ప్రజలను సమావేశం జరిపి తయారుచేసిన రిపోర్టు, దానిని ఈ రోజు ప్రవేశపెట్టబోతున్న సందర్భంలో, సంయమనం, సహనం తప్పి వారు ప్రవర్తించిన తీరు హర్షనీయం కాదు. ఇది ఇరుపక్షాలకు సమానంగా వర్తిస్తుంది. నేను ఎవరి పేరు చెప్పదలచుకోలేదు. కనుక సంయమనం పాటించాలి. ఎవరు రెచ్చగొట్టడానికి ప్రయత్నించినా, దాని రియాక్షన్ ఎక్కువగా వచ్చినా ఇరువురూ సమాన బాధ్యత వహించాలి. నా ఉద్దేశ్యంతో ఈ ఎథిక్స్‌కమిటీ మీద చర్చించినప్పుడు పోడియం దగ్గరకు వెళ్ళడం కాని, స్పీకర్‌గారిని ఘెరావ్ చేయడానికికాని, దానికి దారితీసిన పరిస్థితులను కాని క్షుణ్ణంగా పరిశీలించి ఈ పూర్తి కమిటీ రిపోర్టును మీ ముందు ప్రవేశపెట్టడం జరిగింది. కనుక ఈ రోజు ఎవరు తప్పిదం చేసినా శిక్షవేస్తే ఇద్దరికీ శిక్షవేయాలి. లేకపోతే మరింత హుందాగా వ్యవహరించి దీనిని ఇంతటితో విరమించాలి.

(అంతరాయం)

శ్రీ టి. భద్రయ్య(పాలకొండ):– ఆయన ఎథిక్స్ కమిటీ మెంబర్ అయి ఉండి అలా చెబుతారేంటి సర్?

(అంతరాయం)

**Mr. Speaker:-Please resume your seat. I know how to react.**

డా. పి.వి. రంగారావు:– నేను ఎవరినీ సమర్థించడం లేదు. దయచేసి వినండి. సీరియస్‌గా తీసుకోకండి.

(అంతరాయం)

**Mr. Speaker:- Mr. P.V. Ranga Rao, is there mike?**

**Dr. P.V. Ranga Rao:- Mike is already there. Sir.**

**(Interruptions)**

**Mr. Speaker:- Please let him say.**

డా. పి.వి. రంగారావు:– హౌస్ చాలా సీరియస్‌గా ఉంది కనుక దానిని కాస్త లైటర్‌వేన్‌లో తీసుకోవాలనే ఉద్దేశ్యంతో చెబుతున్నాను తప్ప ఎవరినీ సమర్థించాలని కాదు.. ఆవేశాన్ని తగ్గించడానికి నేను ప్రయత్నం చేస్తున్నాను. ఎవరినీ సమర్థించడానికి కాదు. మీరందరూ ఓపిక, సహనం వహించాలని అభ్యర్థిస్తున్నాను. ఆవేశాన్ని తగ్గించడానికి మాత్రమే నా ప్రయత్నం.

**Mr. Speaker:- What is your suggestion?**

డా. పి.వి. రంగారావు:– ఆవేశాన్ని తగ్గించడానికి, మన సభ్యులలో హాస్యరసాన్ని చొప్పించడానికి చెప్పాను తప్ప ఎవరినీ సమర్థించడం లేదు. దానికి కావలసిన కారణాలను పరిశీలించవలసిన అవసరం ఉందని భావిస్తున్నాను. ఎథిక్స్ కమిటీస్పీకర్‌గారియొక్క ఆదేశంతో వేశారు.

...గారు. The Speaker is the supreme. Whatever he says all of us have to follow. I leave it to you, Sir. with a broad mind you ignore both of them or punish both of them.

Sri P. Janardhan Reddy:- Sir,

Mr. Speaker:- What do you want to say finally? Let us not drag on the subject.

11.40 ఉ. శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, ఇప్పుడు ఇంద్రారెడ్డిగారు బెంచిమీద ఎక్కిన దాని విషయంలో నేను తమతో ఒక్కటే మనవిచేస్తున్నాను. తమరు హౌస్‌ను మంచిగా నడిపిస్తున్నారు. కంట్రోల్ చేస్తున్నారు. తమరి విషయంలో మాకు ఎలాంటి అభిప్రాయబేధాలు లేవు. మేము ఏదయినా పొరబాటు చేస్తే అడగడానికి తమరు వున్నారు. కానీ ముఖ్యమంత్రిగారు వార్న్‌చేయడం మంచిది కాదు. వాళ్ళ సభ్యులకు, పార్టీ ఆఫీసులో చెప్పమనండి మాకు ఎందుకు చెప్పాలి? అసెంబ్లీని పార్టీ ఆఫీసుగా ఉపయోగించుకుంటే ఎలా సర్? వార్న్ చేస్తున్నాను.. అది చేస్తున్నాను. ఇది చేస్తున్నాను అని చెయ్యి ఎత్తి చూపిస్తున్నారు. ఇలా అయితే ఎలా సర్?

మిస్టర్ స్పీకర్:- మీరు కూడా చెయ్యిఎత్తి నాకు చూపిస్తున్నారు. Does not mean that you are going to beat me? Let us be serious about the issue.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- నేను ఒక్కసారి చెయ్యి చూపిస్తాను. తమరు 10 సార్లు మంచి హృదయంతో చెయ్యి చూపిస్తున్నారు. అది వేరే విషయం.

మిస్టర్ స్పీకర్:- మీరు రెండుచేతులు నాకు చూపిస్తున్నారు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- తమరు అదే పద్ధతిలో ముఖ్యమంత్రిగారిని సమర్థిస్తూ ఉంటే నేను ఏమీ అనలేను. ముఖ్యమంత్రిగారు రెచ్చగొట్టినట్లు మాట్లాడిన దానిమీద ఆయన బాధ భరించలేక బెంచిమీద నిలబడడం జరిగింది. దానికి మేము చింతిస్తున్నాము. తమరు చెప్పిన దానిని మేము కాదనడం లేదు. ముఖ్యమంత్రిగారు లీడర్ ఆఫ్ ద హౌస్ అయినప్పుడు హుందాతనంగా వుండాలి. ఆ హుందాతనాన్ని నిలబెట్టుకోకపోతే ఎలా?

(అధికారపక్షం నుంచి అంతరాయం)

ఇలా చేసే రామారావుగారిని ఇంటికి పంపించారు. నాలుగురోజులు అయితే ఇక చంద్రబాబు నాయుడుగారిని కూడా మీరు ఇంటికి పంపిస్తారు. జరిగిన దానిని మేము మంచిదని అనడం లేదు. ఎథిక్స్ కమిటీరిపోర్టులో బెంచిమీద నిలబడే సబ్జెక్టు లేదని రంగారావుగారు అన్నారు. అందుచేత దానిని అమెండ్ చేయవలయునా, లేదా అనేది తమరు ఆలోచించండి. దాని గురించి నేను మాట్లాడడం లేదు. నేను మనవిచేసేది ఏమిటంటే వారిని కూడా కొద్దిగా కంట్రోల్ చేయండి. ముఖ్యమంత్రిగారిని రెచ్చిపోవద్దని చెప్పండి. ఎందుకంటే ప్రజలు తీర్పు చెబుతున్నారు. రెండు పార్లమెంట్ ఎలక్షన్లలో తీర్పు చెప్పారు. రేపు రాబోయే

అసెంబ్లీ ఎన్నికలలో తీర్పు చెప్పబోతున్నారు. అందుచేత ఇంద్రారెడ్డిగారికి అవకాశం ఇవ్వండి. వారు మాట్లాడుతారు.

Mr. Speaker:- This is not speech.

Sri P. Ashok Gajapathi Raju:- With regard to calling Indra Reddy garu, I have no objection to that. But, the debate is getting diluted. My submission to you is offering unconditional apology to this August House is fine. If it does not happen, you take action.

శ్రీ పి. ఆర్. చంద్రశేఖరరెడ్డి:- అధ్యక్షా, చుట్టూవున్న పరిసరాల ప్రభావం మనుషులమీద వుంటుంది. ఏ సీటు సభ్యుడికి అలాటు అయిందో ఆ సీటులో కూర్చోవాలి. నేను తమద్వారా అభ్యర్థిస్తున్నాను. సభ్యుడికి అలాటు చేసిన సీటు దగ్గరకు వెళ్ళి కూర్చోమనండి. అలాట్ చేసిన సీటు దగ్గర వున్న మైకునుంచే మాట్లాడాలని నిర్దిష్టంగా ఉన్నది. దానిని ఇంప్లిమెంట్ చేయవలసినదిగా నేను కోరుతున్నాను. రెండవది మాటిమాటికి తెలంగాణా అనే పదం కరెక్టు కాదు. ఎందుకంటే ఆ ప్రయోజనాలను తాకట్టు పెట్టిన వాళ్ళు దానిని తరచుగా వాడడం అనేది బాధకరమైన విషయం. అది సరైనది కాదు.

(ఆ సమయంలో గౌరవసభ్యులు ఆర్. దామోదరరెడ్డి, టి. జీవన్‌రెడ్డి, కె.ఆర్. సురేష్‌రెడ్డి, పి. ఇంద్రారెడ్డి, డి. నాగేందర్, డి.ఎస్.రెడ్యానాయక్‌ల నుంచి నిరసన).

Mr. Speaker:- I can understand. Please do not raise that issue. Please come to the point. You are in Andhra Pradesh. Please resume your seats. All are in Andhra Pradesh.

(Interruptions)

This is not the way to deal with things. I am very sorry. Please resume your seats. Okay. You are committed. We have no objection. Please resume your seats. Are you committed for Telangana? What is this?

Sri R. Chandrasekhara Reddy:- I have got every right to express my opinion. Nobody can dictate to me. Sir, with your permission I am on my legs.

Mr. Speaker:- This is not the way. He has got his own opinion. Why do you bother? I am sorry. This is very bad.

శ్రీ ఆర్. చంద్రశేఖరరెడ్డి:- ఈ సభలో చాలామంది గౌరవప్రదమైన వ్యక్తులు ఉన్నారు. ఇంతకుముందు కూడా చరిత్ర సృష్టించిన వాళ్ళే సభలో ఉన్నారు. ఇవాళటి

సంఘటన మాత్రం చాలా దురదృష్టకరమైనది. బాధాకరమైనది కాబట్టి దీనిని ఖండించవలసిన అవసరం ఉన్నది. ఎవరుచేసిన తమరు అన్నట్లుగా ముందు అపాలజీ చెబితే తప్ప ఇతర ప్రొసీడింగ్స్ తీసుకోవద్దనేది నా మనవి.

(ప్రధాన ప్రతిపక్షంనుంచి అంతరాయం)

Mr. Speaker:- Mr. Indra Reddy.

(Interruptions)

I called Indra Reddy. This is not the place where you exchange arguments and counter-arguments. You should have decency in the Houe. I called Indra Reddy. Please resume your seat. What are your leaders doing? You have raised several issues before. I never stopped that. He has expressed his opinion. I called Indra Reddy. Indra Reddy, you have to tender unconditional apology first of all.

(Interruptions)

Mr. Speaker:- This is not correct. I ask one simple question. You answer me first. When a Member has committed certain mistake.

(Interruptions)

I am sorry. I will protect you. If your behaviour is in proper way I will protect you. I will protect you as far as your parliamentary behaviour is concerned. But, I do not protect you for your unparliamentary behaviour. If any Member including Minister has uttred unparliamentary word let me know. I will see it. I have been following the proceedings from the beginning. You stood on the bench for which you have to apologise. Then you can say whatever you want.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:- స్పీకర్ సర్, బాధతో నేను మాట్లాడుతున్నాను. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో సభా కార్యక్రమాలు సాంప్రదాయంగా నిర్వహించడంకోసం తమరు కృషి చేస్తున్న దానిని నేను అభినందిస్తున్నాను. కానీ బాధాకరమైన విషయం ఏమిటంటే ఈ రాష్ట్రంలో పరిపాలనా వ్యవస్థకు ముఖ్యమంత్రిగా వున్న వ్యక్తి. ఈ సభకు నాయకత్వం వహిస్తున్న వ్యక్తి ఒక సభ్యుడి హక్కులను ....మైక్ కట్ అయిందండీ.

మిస్టర్ స్పీకర్:- ఇది పద్ధతి కాదు. ముందు అపాలజీ చెప్పండి.

(అంతరాయం)

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– ఆయన తప్పు మాట్లాడడం లేదు· మైక్ ఎందుకు కట్ చేశారు· ముఖ్యమంత్రిగారి పేరు ఎత్తితే మైక్ కట్ చేస్తున్నారు·

**Mr. Speaker:- I am not allowing. Mr. Indra Reddy, you tender apology.**

శ్రీ పి· ఇంద్రారెడ్డి:– ముఖ్యమంత్రిగారు రెచ్చగొట్టడం తప్పు కాదా? చంపి వేస్తాము అన్నారు· బెదిరించారు· నన్ను కాపాడండి·

(Interruptions)

11·50 ఉ· **Mr. Speaker:- Yes, let himsay. I gave him mike and I called him.**

శ్రీ పి· ఇంద్రారెడ్డి:– నేను పొరబాటు చేయలేదు· అయినా క్షమాపణ చెప్పమంటున్నారు కనుక చెబుతున్నాను· ముఖ్యమంత్రిగారు ఆవేశపూరితంగా మాట్లాడుతూ నన్ను చూపించి బెదిరించారు· ఇది మూడుకోట్ల తెలంగాణా ప్రజలకు సంబంధించిన అంశం·

**Mr. Speaker:- I did not hear you.**

(Interruptions)

**I am a man. I can understand what he said. You need not tell me.**

'నేను తప్పు చేయలేదు· మీరు చెప్పమంటున్నారు కనుక చెబుతున్నాను' అని అంటున్నారు· **I am not a fool. Jeevan Reddy Raju, I can hear everything. I can understand what he said. Don't think Otherwise. Let us be serious about the issue. Otherwise I will adjourn the House and go. I am very sorry. Be serious. O.K., emotionally he has done. But be serious.**

(Interruptions)

శ్రీ పి· ఇంద్రారెడ్డి:– అధ్యక్షా, **Kindly allow me to speak.** పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో సభ నిర్వహిస్తున్న సందర్భంగా ఎంతో ఆవేదనతో బెంచ్ ఎక్కాను· ఈ చర్య శాసనసభ హుందాతనాన్ని అగౌరవపరచినట్లు అవుతుందని పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షపాత్ర వహించిన పెద్దలు చెప్పారు· వారు సూచించిన విధంగా అపాలజీ చెబుతున్నాను· ముఖ్యమంత్రిగారు కూడా హుందాగా వ్యవహరించాలి·

(ఇంటరప్షన్స్)

సభ గత పద్నాలుగు సంవత్సరాలుగా శాసనసభలో ఉన్నాను· తమరంటే నాకు గౌరవం ఉంది·

**Mr. Speaker:- Let us have respect for the House. But standing on the Bench is nto at all good.**

శ్రీ పి. ఇంద్రారెడ్డి:- అధ్యక్షా, నేనుకూడా సీనియర్ సభ్యుడినే. సభానాయకుడైన ముఖ్యమంత్రి పిల్లకాయ చేష్టలు చేయకూడదు. ముఖ్యమంత్రి హుందాగా ఉండాలి. ముఖ్యంగా నన్ను చూపించి ప్రత్యేకంగా బెదిరించడం జరిగింది.

(ఇంటరప్షన్స్)

ముఖ్యమంత్రి రెచ్చగొట్టే పద్ధతులను విడనాడాలి. ప్రతిపక్షాలు అడిగిన దానికి వారు హుందాగా జవాబు చెప్పాలి. అప్పుడే ముఖ్యమంత్రి స్థానానికి గౌరవం ఉంటుంది. మూడు కోట్ల తెలంగాణా ప్రజలు సమగ్రాభివృద్ధికోసం వనరులను కేటాయించి, ఖర్చుచేయాలని సభ్యులు చెబుతున్నప్పుడు, వారి ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా సభ్యులను తప్పుత్రోవ పట్టించినప్పుడు నేను లేచి అవకాశం యివ్వవలసిందిగా కోరాను. మీరు అవకాశం యిచ్చే సమయంలో ముఖ్యమంత్రి నన్ను బెదిరించారు. తమరు ముఖ్యమంత్రిగారిని మందలించండి.

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- Yes, you have attracted the attention of the Chair. You need not stand on the Bench for that. I am following the proceedings. If there is anything you bring it to my notice. I will verify the records.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:- మంచిగా వుండండని తమరు వారికి చెప్పాలి. వారికి ఎట్లాగూ యింటికిపోయే రోజులు దగ్గరకు వచ్చాయి. జాగ్రత్తగా ఉండాలి.

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- O.K. let us go to the next issue. Let us leave it.

Sri P. Ashok Gajapathi Raju:- Speaker Sir, we are nearing 12.00 noon. The issue relating to floods and cyclone has to be discussed today.

(Interruptions from Smt. E. Seetharamma)

Mr. Speaker:- You have to follow the procedure. He has apologized. It is O.K.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, తమరు కూడా చూస్తున్నారు. ఫ్లోర్ లీడర్స్ అందరూ చూస్తున్నారు. నేను లేచి నిలబడి అరగంట ప్రయత్నం చేసినా రిపీటెడ్‌గా రిక్వెస్ట్ చేసినా, రన్నింగ్ కామెంటరీ మానలేదు. ఈనాడు ఎలక్ట్రానిక్ మీడియాద్వారా జరిగేదంతా బయటకు పోతూ ఉంది. అందువల్ల దయచేసి అర్థం చేసుకోవలసిందిగా నేను ఓపిగ్గా చెప్పాను. చాలామంది రన్నింగ్ కామెంటరీ చేస్తూఉంటే మంచిది కాదని గట్టిగా చెప్పాను తప్ప మరొకటి కాదు. 'నన్ను చూపించారు. నన్ను గురించి మాట్లాడారు' అని ఊహించితే ఏమీ సమాధానం చెప్పలేను. ఫ్లోర్‌లీడర్స్ అందరూ చెప్పారు. రన్నింగ్ కామెంటరీ మంచిది కాదని గట్టిగా చెప్పాను తప్ప యింకొకటి కాదు. చాలామంది 'నన్ను

చూపించారు. నా పేరు చెప్పారు 'అని అంటూ వుంటారు. నేను ఎవరి పేర్లు చెప్పదలచు కోలేదు. అందరమూ కలిసి హుందాగా హౌస్‌ను రన్‌చేయాలనే ఉద్దేశంతో, రేపిటెడ్‌గా కామెంటరీ చేస్తూవుంటే అన్నాను. ఎథిక్స్ కమిటీ గురించి కూడా అన్నారు. మంచి కార్యక్రమాలు చేయాలంటే మధ్యలో చిన్నచిన్నవి వస్తూ ఉంటాయి. తమరు సభ హుందా తనాన్ని కాపాడతారనే నమ్మకం నాకు ఉంది. ఆ రకంగా హుందాగా సభను నడుపుతూ ముందుకు పోవాలని సభలోని సభ్యులందరినీ కోరుతున్నాను.

Mr. Speaker:- The rest of the questions will be postponed to some other day.

(Interruptions)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, సింగిల్ సప్లిమెంటరీతో క్వశ్చన్స్ తీసుకోండి.

Mr. Speaker:- O.K., I will take them up with single supplementary.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, I want to make a submission. In our agenda we have an important item today discussiuon on flood and cyclone. There are people who are affected. Ir is now nearing 12 noon. If you can take it up.. అందరికీ న్యాయం చేసినవారము అవుతాము.

Mr. Speaker:- I will try please. Hereafter single supplementary.

## విద్యావిషయిక ట్రిబ్యునలు ఏర్పాటు

14-

*7967-సర్వశ్రీ డి. రాజగోపాల్(ఆచంట), ఎస్. వెంకటవీరయ్య, ఎం.ఎ. గఫూర్ (కర్నూల్), పాటూరు రామయ్య, ఎన్. రాఘవరెడ్డి, శ్రీమతి పి.భారతి(సత్తెనపల్లి), సర్వశ్రీ సిహెచ్. రాజిరెడ్డి(జనగాము), ఎన్. రామమోహనరావు(మంగళగిరి), ఎన్. నరసింహా రెడ్డి(నల్గొండ):- ఉన్నత విద్యాశాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాల మాదిరిగా, ఉన్నత విద్యాసంబంధమైన సమస్యల విషయంలోను, ఆ రంగంలోని సిబ్బంది పనితీరు విషయంలోను ప్రభుత్వానికి సహాయపడి సలహాలిచ్చుటకై విద్యావిషయిక ట్రిబ్యునలును ఏర్పాటుచేసే ప్రతిపాదన ఏదైనా వున్నదా;

(ఆ) అయినచో, స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్‌కంటే అది ఏ రకంగా భిన్నంగా వుంటుంది; అది స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ చేసే పనులను నకలు చేయబోవటం లేదా?

ఉన్నత విద్యాశాఖామంత్రి(శ్రీమతి కె. ప్రతిభా భారతి):– (అ) అటువంటి ప్రతిపాదన ఏ ప్రభుత్వ పరిశీలనలో లేదు.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ డి. రాజగోపాల్:– అధ్యక్షా, స్కూల్ ఎడ్యుకేషన్‌లోను, హయ్యర్ ఎడ్యుకేషన్‌లోను, టెక్నికల్ ఎడ్యుకేషన్‌లోను వేలాది సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయి. సిబ్బంది సమస్యలు, విద్యార్థుల సమస్యలు, ప్రభుత్వ సమస్యలు ఉన్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం తగువిధంగా ఆలోచించి బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మాదిరిగా ఎడ్యుకేషనల్ ట్రిబ్యునల్స్ ఏర్పాటుచేసే విషయంలో ఆలోచించి, ప్రయత్నం చేస్తారా? ప్రభుత్వానికి సంబంధించి కానీయండి, సిబ్బంది సమస్యల విషయంలో కానీయండి. విద్యాసమస్యల విషయంలో కానీయండి ట్రిబ్యునల్స్ అవశ్యకత ఎంతయినా ఉంది. మంత్రిగారు యిప్పటికైనా ఆలోచించి ట్రిబ్యునల్స్ పెట్టే ప్రయత్నం చేస్తారా?

శ్రీమతి కె. ప్రతిభా భారతి:– అధ్యక్షా, ప్రస్తుతం ప్రభుత్వం దగ్గర అటువంటి ప్రతిపాదన ఏదీ లేదు. యు.జి.సి. రికమండేషన్స్ కొరకు 1989లో ప్రతిపాదనలు పంపడం జరిగింది. యూనివర్సిటీల వారు యు.జి.సికి పంపించారు. అవన్నీ క్షుణ్ణంగా పరిశీలించి ఎంతవరకు చేయగలమో ఆలోచించడం జరుగుతుంది. ఇంతవరకు అటువంటి ప్రతిపాదనలేవీ ప్రభుత్వ పరిశీలనలో లేవు. కానీ పరిశీలిస్తాము.

## నేతపనివారి సంక్షేమంకోసం ప్రత్యేక పథకాలు

15–

*4340–సర్వశ్రీ చిక్కాల రామచంద్రరావు(తాళ్ళరేవు), బద్దం బాల్‌రెడ్డి, పి. రామస్వామి, కె. రామభూపాల్ రెడ్డి(పాణ్యం), కె. రామకృష్ణ(అనంతపూర్), డి. చినమల్లయ్య(ఇందుర్తి):– చేనేత, జౌళి శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలోని నేతపనివారి సంక్షేమంకోసం ప్రభుత్వం ఏవైనా ప్రత్యేక పథకాలను చేపట్టిందా;

(ఆ) అయినచో, అందుకు సంబంధించిన వివరాలెవ్వి?

చేనేత, జౌళిశాఖామంత్రి(శ్రీ నిమ్మల కిష్టప్ప) (అ) సహకార రంగంలోని చేనేత పనికారులు సంక్షేమంకోసం రాష్ట్రప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తున్నది.

(ఆ) చేనేత పనివారల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు వివరాలు కలిగిన వివరణను సభముందు ఉంచడం జరిగింది.

**ANSWER TO CLAUSE (b) OF L.A.Q. No. 4340 (STARRED) GIVEN NOTICE OF BY SRI CHIKKALA RAMACHANDRA RAO, MLA. REGARDING WELFARE SCHEMES FOR THE HANDLOOM WEAVERS.**

The Handloom Industry is the Largest Cottage Industry in India occupying a prominent place in the economy of the Country. The State Government have been giving considerable important for the development of Handloom Industry and improving the lot of Handloom Weavers. There are a number of developmental Scheme sponsored by the Government of India for implementation by the State. some of the Schemes are wholly assisted by the Government of India and some of the schemes are wholly assisted by State. Most of the other schemes are funded by Central and State Governments on matching basis.

The details of the varous schemes takenup and being implemented by the Government for the welfare of Handloom Weavers are as follows:

(1) MARGIN MONEY FOR DESTITUTE WEAVERS (100% Central Scheme):

The Government of India have approved a scheme entitled 'Margin Money for Destitute Weavers' as 100% Central Plan Scheme from the financial year 1991-92. The objectives of the Schemes are (i) to cover weavers who are in destitution by providing capital support (ii) to sustain the above support through organisation backup and (iii) to provide for skill upgradation wherever low income level is identifiable with low skill level. The scheme is available for both existing societies as well as for new societies registered for destitutes.

Under this scheme each society shall be provided with margin money @ Rs.2,000/- per destitute weaver member subject to a maximum of Rs.1.00 lakh per society.

(2) HEALTH PACKAGE SCHEME (100% Central Scheme):-

Government of India have introduced a Welfare Scheme entitled. 'Health Package Scheme" for Handloom Weavers as a 100% Centrally Sponsored Scheme from the year 1992-93 to ameliorate some of the health problems related to profession

of handloom weaving. The Scheme envisages assistances as detailed below:

a) Reimbursement of cost of medicines and treatment of diseases, namely T.B., Asthama and Inflammation of alimentary systems. Weavers who are members of handloom societies, attached to the Handloom Corporations would be eligible for reimbursement upto a maximum of Rs.1500/- per weaver per annum under the Scheme.

(b) Reimbursement of cost of testing of eyes and cost of spectacles upto Rs. 40/- towards cost of testing and Rs.150/- towards cost of spectacles under the Scheme.

(c) Supply of Drinking Water:- For every 50 Weavers house-holds one bore well is not feasible sanitary dug well, subject to a maximum expenditure of Rs.35,000/- would be provided under the Scheme.

(d) Maternity benefit for women weavers/women in weaver households. A women weaver or a woman belonging to a weaver household will be entitled to a lumpsum grant of Rs.500/- per delivery twice in her life time.

(e) Payment of additioinal monetary compensation for permanent measures of Family Planning. Each Handloom Weaver/ his or her spouse who undertakes permanent measure for family planning is eligible for monetary incentives at Rs.100/- per head over and above the incentives given by other agencies once in life-time. The benefit is available for male weavers below 50 years age and female weavers below 45 years age.

(f) Infrastructure for Primary Health Care: In the area having concentration of weavers population with atleast 150 weavers house-holds, funds will be provided under the scheme limited to Rs.1.00 lakh per centre for utilisation towards cost of land, building, electrification, water supply and purchse of equipment. The State Government has to meet all recurring expenses including appointment of personnel and supply of medicines.

(3) INTEGRATED HANDLOOM VILLAGE DEVELOPMENT SCHEME (100% Centrally Scheme):-

Government of India, Ministry of Textiles have introduces a Scheme called "Integrated Handloom Village Development Scheme" with the concurrence of Ministry of Rural Development Government of India from the year 1991-92.

The Scheme aims to providing comprehensive support in areas such as supply of raw materials, training of weavers, marketing support, supply of equipment, upgradation of technology, housing community development, up-gradation managerial skills etc. The objectives of the scheme are:-

(a) To follow cluster approach for development of selected Handloom Villages.

(b) To provide all types of facilities in terms of skills up-gradation productivity, infrastructure and give fillup to the motivation level.

(c) To give concerted and special attention to the languishing crafts and traditional crafts. The scheme has to be implemented in a backward district where there is weavers concentration, tradition of crafts etc.

(4) HANDLOOM DEVELOPMENT CENTRES (100% Central Scheme):-

Government of India intends to setup 3000 Handloom Development Centres in the Country and of them 500 would also have Quality Dyeing Units. The salient features of the scheme are:

(i) It is 100% Centrally Sponsored Scheme.

(ii) Existing Primary Handloom Weavers Cooperative Societies that have good track records of profits are eligible.

(iii) Each Centre should cover atleast 150 looms.

(iv) The Centre will prepare bankable schemes for sanction of loan under NABARD refinance programme as per the existing norms.

The cost of each Handloom Development Centre is Rs. 27.00 lakhs, out of which Rs.10.00 lakhs is grant and Rs.17.00 lakhs is loan.

QUALITY DYEING UNITS:

Government of India intends to set up 500 Quality Dyeing Units. Each Unit will cover 100 families of dyers and cater to 1000 weaver families. The cost of each centre is Rs.7.83 lakhs out of which Rs.4.265 lakhs is grant and Rs.3,565 lakhs is loan.

5. REBATE/MARKET DEVELOPMENT ASSISTANCE (MDA) SCHEME: (50:50 STATE AND CENTRAL):-

Government of India have introduced the scheme of Market Development Assistance (MDA) with effect from 1st April, 1989 in lieu of Rebate Scheme. The expenditure and the scheme will be at 50:50 by State and Central Government. The funds required for sanction of M.D.A. in A.P. State Handloom Weavers Cooperative Society Limited, (APCO), A.P. State Textile Development Corporation Limited (APTEX), A.P. Handicrafts Development Corporation and to Primaries.

The above Scheme has been dispensed with by Government of India from 1.4.1998.

6. THRIFT FUND SCHEME (60:40 STATE AND CENTRAL):-

As Welfare measure the State Government has been implementing Thrift Fund-cum-savings and Security Scheme to the Handloom Weavers in Cooperative Sector from 1.1.1982. In the beginning each weaver member of the Handloom Weavers Cooperative Society used to contribute 6% of his wages earned by him per annum and the State Government used to contribute 3% of the wages earned by the weaver per annum. From the year 1984-85, the Government of India have also started assisting weaver members under this scheme.

At present under the scheme the weaver member subscribes 3% of their wages, while State Government will contribute 3% and Central Government will contribute 4% and at the end of the financial year. Concerned Assistant Director of the

District will verify the accounts and arrange to take National Savings Certificates(NSCs) or fixed Deposites covering minimum period of 5-6 years.

The weaver member after attaining 60 years will get total amount alongwith the accrued interest. There is a provision of temporary and part loan facility for the enrolled members.

Number of weavers covered under Thriftfund Scheme in Co-operative Sector is 41,030/-

7. WORKSHED-CUM HOUSING SCHEME (80:20 [illegible] AND STATE)

The Department of [illegible] implementing the Workshed-cum-Housing Scheme since [illegible] as a Welfare Scheme. The object of the scheme is to provide decent living accommodation to Handloom Weavers and work place. The members of Handloom Weavers Cooperative Societies, who do not posses houses and having house sites are being provided assistance for construction of Workshed-cum-Houses and those who posses houses are sanctioned assistance for construction of Worksheds through the nodal agency i.e., A.P. State Housing Corporation Limited, Hyderabad.

The details of sanctions under the scheme from 1985-86 are as follows:-

| S.No. | Year of Sanction | Housing Units sanctioned | |
|---|---|---|---|
| | | Workshed-cum-Houses | Work-sheds |
| 1. | 1985-86 | 842 | 453 |
| 2. | 1986-87 | 1,614 | 582 |
| 3. | 1987-88 | 1,361 | 507 |
| 4. | 1988-89 | 1,417 | 758 |
| 5. | 1989-90 | 2,012 | 706 |
| 6. | 1990-91 | 1,506 | 501 |
| 7. | 1991-92 | 280 | 589 |
| 8. | 1992-93 | 380 | 717 |
| 9. | 1993-94 | 500 | 500 |
| 10. | 1994-95 | 683 | 1,507 |
| 11. | 1995-96 | 1,122 | 566 |
| 12. | 1996-97 | 2,351 | 1,301 |
| 13. | 1997-98 | 1,464 | 152 |
| | Total: | 15,532 | 8,839 |

It is proposed to construct 3,800 Workshed-cum-Houses and 1000 Worksheds for the year 1998-99 by allocating Budget Provision for 1998-99 as indicated hereunder:-

Central Plan : Rs.760.00 lakhs
State Plan : Rs. 225.00 lakhs

To overcome the cost of escalation in the construction House-cum-Worksheds, Government of India has revised the norms of funding of this scheme from IXth Five Year Plan (i.e) 1997-98 as under:-

| Name of the Scheme | Unit Cost<br>Rs. | Maximum sunsidy<br>Rs. | Loan from HUDCO/Financial Institution<br>Rs. | Weavers (Beneficiary contribution<br>Rs. |
|---|---|---|---|---|
| Rural Worksheds | 9,000 | 7,000 | - | 2,000 |
| Urban Worksheds | 14,000 | 10,000 | - | 4,000 |
| Rural House-cum-Worksheds | 35,000 | 18,000 | 14,000 | 3,000 |
| Urban House-cum-Worksheds | 45,000 | 20,000 | 20,000 | 5,000 |

Keeping in view the norms laid down by the Government of India and proposal sent by the Commissioner and Director of Handlooms and Textiles, the State Government have issued orders in G.O.Ms.No. 121, Industries and Commerce(Tex) Department, dated 16.4.1998 approving the following funding pattern of worksheds and workshed-cum-houses to the Handloom Weavers of Cooperative Societies in the State:-

| Sl. NO. | Name of the Unit | Unit Cost<br>Rs. | Central sub-sidy<br>Rs | State sub-sidy<br>Rs. | Loan from HUDCO/ Financial Institution<br>Rs. | Weaver contri-bution<br>Rs. |
|---|---|---|---|---|---|---|
| 1. | Rural Workshed | 9,000 | 7,000 | 2,000 | - | - |
| 2. | Urban Workshed | 14,000 | 10,000 | 2,000 | - | 2,000 |
| 3. | Rural House-cum-Workshed | 35,000 | 18,000 | 5,000 | 8,000 | 4,000 |
| 4. | Urban House-cum-Workshed. | 45,000 | 20,000 | 5,000 | 14,000 | 6,000 |

HOUSING UNITS SANCTIONED DURING THE YEAR 1998-99 UNDER STATE PLAN:

State Government have allocated 20,000 houses to weavers and coastal fishermen as a special housing category under State Reserve with a distribution of 10,000 houses to the weaving community vide G.O.Ms.No. 54, Housing (RH) Department, dated 18-7-1998. Further State Government have also allocated 25,000 houses additionally to the weaving community during the year 1998-99 under weaker sections housing programme. These houses are earmarked to the weavers outside the co-operative fole in the State.

8. PROJECT PACKAGE SCHEME (50:50 STATE AND CENTRAL):-

The Project Package Scheme is being introduced from the year 1991-92 with a focus to assist the Handloom Weavers. It could have an area development Project approach, it envisages adoption of traditional ethic designs into improved marketable items and utility production. It intends steady supply of raw materials, dyes and chemicals, modernisaton, additional marketing support design improvement and product deversification. Great stress should be placed on improvement of designs and their actual adoption for commercially viable products. The emphasis should be on improving the production techniques.

The approach is for improving techniques of weaving and for developing and implementation of new designs and technological upgradation as well as tor marketing the regular products keeping in view the consumer tastes, effective implementation of modernisaton programme for supply of improved looms and appliances to the weavers. The training facilities are to upgrade the skills of the weavrs for improving the quality of the products as well as to increase the rate of production which give higher returns to the weavers.

The expenditure under the scheme shall be met equal by the State and Central Governments.

9. GROUP SAVINGS LINKED INSURANCE SCHEME:

The weaver members who are enrolled in Thrift Fund Scheme also will be covered under Group Insurance Scheme of Life Insurance Corporation of India.

Under the scheme the premium amount of Rs.180/- payable for each beneficiary will be contributed by both State and Central Governments and the beneficiary as under:-

| | | |
|---|---|---|
| State Government | .. | Rs. 120.00 |
| Central Government | .. | Rs. 40.00 |
| Beneficiary | .. | Rs. 20.00 |
| | | 180.00 |

Out of Rs. 180/- paid towards Insurance premium Rs.75/- is towards risk coverage and Rs.105/- is towards savings. This savings amount of Rs.105/- with compound rate of interest at 11% will be paid to the weaver member in case of he/she survives beyond 60 years of age or after retirement from the society. In case of death of the weaver member, the nominee will be paid Rs.15,000/- together the savings accumulated in his account with interest.

So far 29,495 weaver members in (316) weavers Cooperative Societies are covered under the Scheme.

This Scheme is also being implemented to the weavers who are outside the cooperative sector for their benefit. The Insurance coverage is Rs.10,000/- under the scheme. The premium of Rs.120/- will be shared equally at Rs.40/- each by beneficiary State and Central Governments. Out of Rs.120/- premium, Rs. 60/- is towards risk and Rs.70/- is towards savings.

This savings will be paid with 11% compound rate of interest. In case of death, the nominee will be paid Rs.10,000/- plus savings accrued thereon with interest and if a weaver survives beyond 60 years, the weaver will get the savings accumulated thereon alongwith interest. So far 13,707 weavers are covered under the scheme.

10. FAMILY PENSION SCHEME FOR HANDLOOM WEAVERS:
(100% State Scheme):

The Salient features of the scheme are as follows:-

(i) The scheme is extended to all the weaver members of the Cooperative Societies in the State.

(ii) He should be an active member engaged in weaving for the society for minimum period of five years on the date of his application for admission.

(iii) He should have achieved the production level of atleast 75% of the average annual production per head per the society during the proceeding 5 years at the time of admission.

(iv) He should be subscriber under Co-operative Handloom Weavers Thrift-Fund-cum-Savings and Security Scheme.

(v) He should not be in default in the payment of subscription under Thrift Fund Scheme for continuous period of atleast 6 months.

(vi) He should not have attained the age of 58 years.

(vii) The Government will subscribe and amount at the rate of Rs.24/- per annum per member for all the members admitted under the scheme towards family pension fund.

(viii) In the event of death of a member, below 58 years of age, the nominee/legalheir will be paid Rs.250/- per month towards family pension for a maximum period of 10(Ten) years.

All the weavers admitted under the Thrift-fund Savings and Security Scheme are covered under the Family Pension Scheme for the Handloom Weavers with effect from 1-1-1994. The State Government has released an amount of Rs.9.60 lakhs for the year 1993-94.

11. NEW INSURANCE SCHEME RECENTLY INTRODUCED BY GOVERNMENT OF INDIA FOR HANDLOOM WEAVERS FOR THE YEAR 1997-98.

The New Insurance Scheme for the Handloom Weavers implemented through United India Insurance Company from the current year 1997-98. An annual premium of Rs.120/- will be paid for the coverage which will be shared between the Central Government, State Government and Handloom Weavers at the rate of Rs.60/-, Rs.40/- and Rs.20/- respectively, so far (64862) Weaver members are enrolled under the scheme.

UNDER NEW INSURANCE SCHEME FOLLOWING BENEFITS WILL BE AVAILABLE:

**SECTION NO. I:**

| | | |
|---|---|---|
| A) Dwelling: | Firelighting, expolsion of boiler of gas used for domestic purpose only riot and strike. Malicious damage Aircraft damage, flood inundation. Cyclone, Storm, Tempest, Typhoon, Tarnado, Hurricane. | Rs. 10,000/- |
| B) Contents of of the dwelling, loome yarn, raw material pertaining to the trade. | Same as above | Rs. 10,000/- |

**SECTION No. II**

| | | |
|---|---|---|
| Janata personal Accident: | 1) Death only (100%) | Rs. 1,00,000/- |
| | 2) Loss of use of two limbs of two eyes or one limb and one eye (100%). | Rs. 1,00,000/- |
| | 3) Loss of use of one limbos or one eye(50%) | Rs. 50,000/- |
| | 4) Permanent total disablement from injuries other than named above (PTO ...100%). | Rs. 1,00,000/- |

**SECTION NO. III:**

| | | |
|---|---|---|
| A) HOSPITALISATION: | Hospitalisation including reimbursement of expenses incurred upto specified limits per treatment towards injury, disease, illness, or sickness. | Rs. 2,000/- |
| B) EYE TESTING: | Cost of spectacles Testing of Eyes upto Rs.40/- + Rs. 150/- (once in 3 years). | Rs. 190/- |
| C) MATERNITY BENEFITS: (upto 2 live children) | Reimbursement subject to | Rs. 750/- |

శ్రీ సిహెచ్ రామచంద్రరావు:– అధ్యక్షా, రాష్ట్రంలోని చేనేత కార్మికులకొరకు అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టినట్లుగా మంత్రిగారు వివరాలు యిచ్చారు. సంక్షేమ పథకాల విషయం అలా ఉంచితే, చేనేత కార్మికులు నేసిన బట్టలు కూడా ఆప్కో దగ్గర నిల్వ ఉన్నాయి. గత సంవత్సరం నుండి పేమెంట్స్ ఏమీ లేవని చేనేత సంఘాలవారు చెబుతున్నారు. చేనేత కార్మికులు పనిలేక ఆర్థిక యిబ్బందుల్లో దీనస్థితిలో ఉన్నారు. ఆప్కోద్వారా పేమెంట్స్ యిప్పిస్తారా? సంవత్సరం మొత్తంమీద పండుగల సందర్భంగా 60 రోజులు రిబేట్‌యిచ్చే కార్యక్రమం సరిగా నడవడం లేదు. ఆ కార్యక్రమం ప్రవేశ పెడతారా? కేంద్రప్రభుత్వం గ్రాంట్స్ యివ్వడంద్వారా నడిచే కార్యక్రమాలు కొన్ని సరిగా అమలుజరగడం లేదు. మార్కెట్ డెవలప్‌మెంట్ స్కీమ్, హాండ్లూమ్ డెవలప్‌మెంట్ స్కీములు కేంద్రప్రభుత్వం యిచ్చే గ్రాంట్స్‌ద్వారా నడిచే కార్యక్రమాలు, రు.10 లక్షలు హాండ్ లూమ్ డెవలప్‌మెంట్‌వారు యిస్తారు. మార్కెట్ డెవలప్‌మెంట్ వారు రు. 10 లక్షలు యిస్తారు. కేంద్రం, రాష్ట్రం 50 శాతం చొప్పున చేసే ఆర్థికసహాయం చేయడం లేదు. కేంద్రానికి సభద్వారా తీర్మానం చేసి పంపించే ఆలోచన ఉందా?

శ్రీ నిమ్మల కిష్టప్ప:– ఆప్కో పేమెంట్స్ గురించి గౌరవసభ్యులు అడిగారు. ఈ మధ్యనే 10 శాతం రిబేట్‌ను అదనంగా ఎలౌచేసి డబ్బు రిలీజ్ చేశాము. చాలా సంవత్సరాలుగా పెండింగ్ వున్న సహకార సంఘాలకు బకాయిలు యివ్వాలనే ఉద్దేశంతో అదనంగా రు.15 కోట్లు షేర్ క్యాపిటల్ క్రింద రాష్ట్రప్రభుత్వం రిలీజ్ చేయడం జరిగింది. 60 రోజులు పండుగ రిబేట్ కావాలని కోరారు. పండుగ రిబేట్ యివ్వాలనే ఆలోచనతో ఫైల్ సర్క్యులేట్ చేయవలసిందిగా అధికారులను ఆదేశించాము. ఫైల్ పరిశీలనలో ఉన్నది. తప్పకుండా పరిశీలన జరిపి ఆమోదించడానికి ప్రయత్నం చేస్తామని సభాముఖంగా తెలియ జేస్తున్నాను. అదేవిధంగా కొన్ని స్కీమ్స్ ఎనిమిదవ ప్లాన్‌లో ఇంప్లిమెంట్ చేయడం

12.00 మ. జరిగింది. అయితే తొమ్మిదవ ప్లాన్‌లో కొన్ని స్కీమ్స్ తీసివేశారు. అందులో మార్జిన్ మనీ ఫర్ డెస్ట్రిబ్యూట్ వీవర్స్, మార్కెట్ డెవలప్‌మెంట్ అసిస్టెన్స్ (ఎం.డి.ఎ.), హాండ్లూమ్ డెవలప్‌మెంట్ సెంటర్స్(హెచ్.డి.సి.) తీసివేశారు. స్కీమ్స్‌ను కంటిన్యూ చేయాలని ఇటీవల ఢిల్లీలో కేంద్ర చేనేత, జౌళిశాఖ మంత్రి అధ్యక్షతన జరిగిన రాష్ట్రాల చేనేత, జౌళి శాఖల మంత్రుల సమావేశంలో కోరడం జరిగింది. వారు అందుకు సూత్రప్రాయంగా అంగీకరించడం జరిగింది. అయితే మనకు అథారిటీ రావలసిన అవసరం ఉంది. పై స్కీమ్స్‌ను కంటిన్యూ చేయాలని అన్ని రాజకీయ పార్టీలుకోరడం జరిగింది. సంక్షోభంలో వున్నచేనేత పరిశ్రమను ఆదుకోవడానికి మేము అన్నిరకాలుగా చర్యలు తీసుకొంటున్నామని ఈ సభాముఖంగా తెలియచేసుకొంటున్నాను.

## కాకినాడ ఓడరేవునుండి బియ్యం ఎగుమతి

16–

*7652–సర్వశ్రీ యం. గోపాలకృష్ణ(కాకినాడ), చిక్కాల రామచంద్రారావు, పి. నాగేశ్వరరావు(పిఠాపురం):– పౌరసరఫరాల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) కాకినాడ ఓడరేవునుండి విదేశాలకు బియ్యం ఎగుమతి జరుగుతున్న విషయం వాస్తవమేనా;

(ఆ) బియ్యం ఎగుమతి విషయంలో రాష్ట్రప్రభుత్వం అనుసరిస్తున్న అస్పష్ట విధానంవల్ల బియ్యం మద్రాసుకు చేరుతున్న విషయం, అక్కడినుండి విదేశాలకు ఎగుమతవుతున్న విషయం వాస్తవమేనా;

(ఇ) తత్ఫలితంగా రాష్ట్రప్రభుత్వం ఆదాయాన్ని కోల్పోయిన విషయం, కాకినాడ ఓడరేవులోని కార్మికులు తమ ఉపాధి అవకాశాలను కోల్పోయిన విషయం కూడా వాస్తవమేనా?

పౌరసరఫరాల శాఖమంత్రి (డా. వి. సుబ్బయ్య):- (ఎ) అవునండీ.

(బి) లేదండీ. ఆంధ్రప్రదేశ్ ఓడరేవులనుండి, రాష్ట్రం వెలుపల ఓడరేవులనుండి కూడా ఎగుమతి చేసేందుకు అనుమతికోరుతూ బియ్యం ఎగుమతిదారులు పెట్టుకొన్న అభ్యర్థనపై ఆంధ్రప్రదేశ్, తదితర రాష్ట్రాల రైసుమిల్లర్లనుండి కొనుగోలుచేసిన బియ్యం ఎగుమతిచేసేందుకు ఎగుమతిదారులకు అనుమతి ఇవ్వడం జరుగుతున్నది

(సి) లేదండీ

శ్రీ ఎం. గోపాలకృష్ణ:- స్పీకర్ సార్, మన రాష్ట్రంలో బియ్యం సమృద్ధిగా వచ్చినప్పుడు మాత్రమే ఎప్పటికప్పుడు రైస్ ఎక్స్‌పోర్ట్ పాలసీని డిక్లేర్ చేయడం జరుగుతున్నది. ఇందులో రెండు సమస్యలున్నాయి. ఒకటి, ఎర్లీగా పాలసీని డిక్లేర్ చేయకపోవడంవల్ల ఉత్పత్తిదారులైన రైతులు పూర్తిగా నష్టపోతున్నారు. దానివల్ల మిల్లర్స్ మధ్యదళారీలు లబ్ధిపొందుతున్నారు. అంతేకాకుండా, సరైన పాలసీ లేకపోవడం వల్ల, ఇక్కడి బియ్యం ఇతర రాష్ట్రాలకు ఎక్స్‌పోర్ట్ అవుతున్నది. అనేకవిధాలుగా నష్టం జరుగుతున్నది. కాబట్టి మీద్వారా మంత్రిగారిని కోరేది ఏమిటంటే, ఇక్కడ బియ్యం సరిప్లస్‌గా ఉన్నప్పుడు పాలసీని ముందుగానే డిక్లేర్ చేస్తే అవినీతికి ఎటువంటి అవకాశం లేకుండా, రైతులకు మంచి రేటు రావడానికి అవకాశం ఉంటుంది.

శ్రీ వి. సుబ్బయ్య:- అధ్యక్షా, మన రాష్ట్రంలో బియ్యం ముఖ్యంగా రెండు ఓడరేవులనుండి ఎగుమతి అవుతుంది. కాకినాడనుండి 8,97,740 టన్నుల బియ్యం, అదే రకంగా, వైజాగ్‌నుండే దాదాపు 70వేల టన్నుల బియ్యం గతంలో ఎగుమతి అయింది. అదేవిధంగా బయట రాష్ట్రాలైన బొంబాయి, మద్రాస్‌ల నుండి 5 లక్షల 30 వేల టన్నుల బియ్యం ఎగుమతి కావడం జరుగుతున్నది. ఎక్స్‌పోర్ట్ పాలసీని ముందుగానే అనౌన్స్ చేయాలని గౌ. సభ్యులు చెప్పారు. మీకు తెలుసు. మన రాష్ట్రంలో పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ స్కీమ్‌ద్వారా దాదాపు 27 లక్షల టన్నుల బియ్యం అవసరమవుతుంది. అందువల్ల ప్రొక్యూర్‌మెంట్ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని, మార్చినెలవరకు మన అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని అనౌన్స్ చేయవలసి ఉంటుంది. అవసరానికి సరిపడ ప్రొక్యూర్‌మెంట్ చేసిన తరువాత అంటే మార్చి తరువాత సాధారణంగా పర్మిట్స్ ఇస్తాం. అందులో ఇబ్బంది ఏమీ లేదు. ఎగుమతిదార్లకు కూడ, అది రేపు 18వ తేదీతో పూర్తవుతుంది. రైతులను దృష్టిలో పెట్టుకొనే అన్ని విధానాలు తీసుకొంటున్నాం.

Mr. Speaker:- Question No. 17(7847).

శ్రీ గాదె వెంకటరెడ్డి:- సార్, ఇది చాల ముఖ్యమైనది· దీనిని పోస్ట్‌పోన్ చేసి, ఈ సెషన్‌లోనే వచ్చేటట్లు చేయండి· ఈ ప్రశ్న అందరికీ సంబంధించినది·

Mr. Speaker:- O.K., I will postponed Question No. 17(7847).

Question No. 18(5036).

Postponed at the request of the Member.

### తుఫానుల నివారణకు పరిశోధన

19-

*3089-సర్వశ్రీ జి· విజయరామారావు(గజ్వేల్), ఎం· పెదరత్తయ్య(ప్రత్తిపాడు), ఎం· కాశిరెడ్డి(కనిగిరి), డి· శివరాం, డి· ఎల్· రవీంద్రారెడ్డి(మైదుకూరు), జె·సి· దివాకర రెడ్డి, గాదె వెంకటరెడ్డి, కె· లక్ష్మీనారాయణ(పెదకూరపాడు), ఎం· కోదండ రెడ్డి(ముషీరాబాద్), కె·ఆర్· సురేష్‌రెడ్డి, డి·నాగేందర్, డి·ఎస్· రెడ్యానాయక్:- రెవిన్యూ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) తరచుగా సంభవించే తుఫానులు, వరదల నివారణకు పరిశోధన, అభివృద్ధి శాస్త్రాన్ని అభివృద్ధిపరిచేందుకు ప్రభుత్వం యోచిస్తోందా;

(ఆ) అందుకు అవసరమైన నిధులను ప్రభుత్వం కేటాయిస్తుందా; అయినచో వివరాలెవ్వి; లేనిచో కారణాలెవ్వి?

రెవిన్యూ శాఖమంత్రి (శ్రీ టి· దేవేందర్‌గౌడ్):- (అ) అవునండీ·

(ఆ) అవునండీ వివరాలను సభాసమక్షంలో ఉంచడమైనది· *

<u>శ్రీ జి· విజయరామారావు తదితరులు అడిగిన ప్రశ్న నెం· 3989లో(బి) ఖండానికి వివరాలు:</u>

ఆంధ్రప్రదేశ్ ప్రమాద ఉపశమన మరియు అత్యవసర తుఫాను ఉద్ధరణ ప్రాజెక్టును ప్రపంచబ్యాంకు సహాయంతో అమలుపరచడమవుతున్నది· బ్యాంకు రుణం 9·7·1977 తేదీనుండి ఇవ్వడం ప్రారంభించింది· ఈ ప్రాజెక్టు మొత్తం అంచనా వ్యయం రూ·800·00 కోట్లు· దీనిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వవాటా రు·743·65 కోట్లు· సత్వర హెచ్చరికల విధాన ఏర్పాట్లుచెంచే నిమిత్తం ఐ·ఎమ్·డి· క్రింద కేంద్రప్రభుత్వం వాటా మొత్తం రు·57·14 కోట్లు·

ప్రమాద ఉపశమన అధ్యయనాలు, మౌలిక సదుపాయాల పునరుద్ధరణ, సాంకేతిక సహాయం అనునది ఈ ప్రాజెక్టులోని ప్రధాన అంశాలు· లీగల్ డాక్యుమెంటు ప్రకారం, ఈ క్రింది రెండు ప్రమాద ఉపశమన అధ్యయనాలను 1·11·1997 నాటికల్లా ఇంటర్నేషనల్ కన్సల్టెంట్సుకు అప్పగించవలసివున్నది·

అధ్యయనం: ఏ:– భవిష్యత్సూచనతోసహా వాటర్ హెడ్ మరియు డెల్టా మేనేజిమెంటు.

అధ్యయనం 'బి': కోస్టల్‌జోన్ మేనేజిమెంటుతో సహా వర్షపాతం, విండ్ అండ్ స్టోరమ్ సర్జిమోడలింగ్.

పై రెండు అధ్యయనాల లక్ష్యాలు(1) మానవ జీవితాలు, పశువులు, పంటలు, ఆస్తుల పరిరక్షణ కోసం 9 కోస్తా జిల్లాలలో వరద భవిష్యత్సూచన, వరద నియంత్రణలను నిరంతరంగా, సమర్థవంతంగా సాధించేందుకోసం "ఆన్‌లైన్ రియల్ టైమ్ డెసిషన్ సపోర్ట్ సిష్టమ్"ను రూపొందించి, అభివృద్ధి పరచడం.

(2) కోస్తా వరద భవిష్యత్సూచన ఖచ్చిత సమయం నిర్ధారించి, ముంపు తప్పుకొనే విధానాలను సాధించేందుకు, కోస్తావరద పరిస్థితి లేనట్లు చూపడంకోసం ఖచ్చిత సమయంలో నిర్ణయ మద్దతు విధానాన్ని (డి.ఎస్.ఎస్.) రూపొందించి, అమలుపరవడం ద్వారా ప్రాణ, ఆస్తినష్టాలను తగ్గించేందుకుగాను వాయువేగం, వర్షపాతం, ఉప్పెన అలల భవిష్యత్సూచనచేసే విధానాలను నిరంతరంగా సమర్థవంతంగా పొందడం.

(3) ప్రస్తుతమున్న నిర్వాసిత, సహాయ విధానాలను, అధ్యయనం చేయడం, ప్రమాద ఉపశమన ప్రయత్నాలు ప్రణాళిక చేయడంతోపాటు, వాటిని మెరుగుపరిచేందుకు సలహాలివ్వడం.

(4) థీమాటిక్ మ్యాప్‌లను తయారుచేయడం, వాటికి నంబర్లువేయడం, జి.ఐ.ఎస్. డేటాబేస్‌ను సృష్టించడం, కంప్యూటరు, కమ్యూనికేషను నెట్‌వర్కు సముపాయాలను స్థాపించడం, వరదలు, తుఫానులకు గురిఅయ్యే కోస్తాప్రాంతం వెంబడి హాజార్డ్ మ్యాప్‌లను తయారుచేయడంకోసం అవసరమైన పరికరాలను సమకూర్చడం.

అధ్యయనాలు పూర్తిఅయ్యేందుకు సుమారు రెండు సంవత్సరాలు పట్టవచ్చును. అధ్యయనాలు పూర్తయిన మీదట, తుఫాను,వరదలకు గురిఅయ్యే ప్రాంతాలలోని ప్రజలకు సకాలంలో హెచ్చరికలు జారీచేసేందుకు వాయువేగం, వర్షపాతం, వరద, తుఫాను అలల తీవ్రతలను ఖచ్చితంగా, భవిష్యత్సూచన చేసేందుకు, సరైన విధానాలను అభివృద్ధి పరచడమవుతుంది. ప్రస్తుతంవున్న రూపకల్పన విధానాలు, నాణ్యతానియంత్రణ పద్ధతులను అధ్యయనంచేసి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవిద్యుత్ సంస్థ, రోడ్లు, భవనాలశాఖ, పంచాయతీ రాజ్, సాగునీటిపనులు శాఖలు భవిష్యత్తులో వచ్చే తుఫానులు తప్పుకొనేందుకోసం వాటి మౌలిక పనులతీరు, వాటి నాణ్యతలను మెరుగుపరిచేందుకు సరైన విధానాలను సూచించడంకోసం ముగ్గురు స్వతంత్ర జాతీయ సంప్రదింపుదారులను నియమించడం జరుగుతున్నది. సమాజంలో సత్వరహెచ్చరికలుచేసి, వారిలో అవగాహన కలిగించేందుకుగాను జాతీయ సంప్రదింపుదారులద్వారా మరొక అధ్యయనాన్ని కూడా చేపట్టడం జరుగుతున్నది. నిర్దేశాంశాలను రూపొందించడమయింది. సంప్రదింపుదారులను నిర్ధారించే ప్రక్రియ ఖరారుదశలో ఉన్నది. భారత వాతావరణశాఖ అనుసరిస్తున్న ప్రస్తుత సత్వర హెచ్చరికల విధానాన్ని హెచ్చించడంలో భాగంగా, వాయువేగాన్ని తుఫానుతాకిడిని కరెక్టుగా కొలిచేందుకు వరద, తుఫానుపీడిత ప్రాంతంలో ప్రజలకు తుఫాను హెచ్చరికలను సత్వరం వ్యాపింపచేసేందుకోసం, మూడు డోప్లర్ రాడార్లను, 10 హైవిండ్ స్పీడ్ రికార్డర్లను,

100 సి.డబ్ల్యు.డి.ఎస్. రిసీవర్లను ఆంధ్రప్రదేశ్ కోస్తావెంబడి స్థాపించాలని ప్రతిపాదించవడ మయింది. ఈ ప్రాజెక్టు భాగాన్ని అమలుపరిచేందుకు భారత వాతావరణశాఖ చర్య తీసుకొంటున్నది.

ఈ ప్రాజెక్టు క్రింద రూ.18.00 కోట్ల ప్రారంభ డిపాజిటులో "ఉపద్రవ తగ్గింపు సహాయనిధి" (వి.ఆర్.ఎఫ్), అనే పేరుతో ఒక ట్రస్టును కూడా ప్రతిపాదించడమయింది. దీనినుండి వచ్చే వడ్డీమొత్తాన్ని ఉపద్రవ తగ్గింపు నిమిత్తం సామాజిక పనులుచేపట్టడం కోసం మ్యావింగ్ గ్రాంటుగా వినియోగించడమవుతుంది మౌలిక పనుల పునరుద్ధరణ క్రింద ఇచ్చే వార్షిక విడుదలలు 2 శాతం మొత్తాన్ని కూడ డిపాజిటు చేయవలసి వుంటుంది. ట్రస్టు దస్తావేజును రిజిస్టరు చేయించడమయింది. ట్రస్ట్‌బోర్డును ఏర్పాటుచేయడమవు తున్నది. సుమారు 102.00 కోట్ల వ్యయంతోపాటు, రూ.427.20 కోట్ల వ్యయాన్ని గత తుఫాను సమయంలో దెబ్బతిన్న మౌలిక పనుల పునరుద్ధరణకోసం ప్రాజెక్టు సమకూరు స్తుంది. ఈ ప్రాజెక్టు వివిధ అంశాలక్రింద ఇప్పటివరకు అంటే 1998 జూలై చివరినాటికి రూ.711.70 మిలియన్ల మొత్తాన్ని ఖర్చుచేయడమయింది. ఈ ప్రాజెక్టుకు 1998–99 సంవత్సరంలో ఇచ్చిన బడ్జెటు కేటాయింపు రూ.200.20 కోట్లు.

Dr. G. Vijaya Rama Rao:- Sir, this question is more pertinent for this season. The A.P. Hazard Mitigation and Emergency Cyclone Recovery Project is costing about Rs.800 crores. ఈ ప్రాజెక్టు అమలుకొరకు ఈ ప్రాజెక్టును ఇంటర్నేషనల్ కన్సల్టెన్స్ వారికి రిఫర్‌చేయడం జరిగింది. వారు కోస్టల్ జోన్‌లో తరచుగా వచ్చే తుఫానులు గురించి, ఇంటరిమ్ రిపోర్టులో ఇచ్చిన రికమండేషన్స్ ఏమిటి? అట్లాగే, డ్రాట్ ప్రోన్ ఏరియా ఆఫ్ తెలంగాణా, రాయలసీమల గురించి ఇచ్చిన రికమండేషన్స్ ఏమిటి? ఈ రికమండేషన్స్ ప్రకారం నిన్న వచ్చిన తుఫానుకు అతలాకుతలమైన విశాఖపట్టణానికి గాని, లేదా డ్రాట్ ప్రోన్ డిస్ట్రిక్ట్ ఆఫ్ తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలకు ఈ ప్రాజెక్టు క్రింద ఎంత మొత్తం ఖర్చు చేయబడింది? ఈ 800 కోట్ల రూపాయల్లో స్పెక్లోన్ పాటి ఏరియాకు ఎంత ఖర్చు చేయబడింది? అట్లాగే డ్రాట్‌ప్రోన్ ఏరియాల క్రింద హజారస్ మిటిగేషన్ కొరకు ఎన్నిజిల్లాల్లో ఎంత మొత్తం ఇవ్వబడింది తెలియచేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

డా.పి.వి. రంగారావు:– అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ చలికాలం, ఎండాకాలం, వర్షాకాలంతోబాటు వరదలకాలం కూడ వస్తున్నది. దాదాపు ప్రతి సంవత్సరం వరదలు, తుఫానులు లేకుండా ఆంధ్రప్రదేశ గడవడం లేదు. గత వారం రోజుల నుండి వస్తున్న తుఫాను సంగతి మీకు తెలుసు. ఆంధ్రప్రదేశ్‌లో శ్రీకాకుళం నుండి నెల్లూరు వరకు 960 కి.మీ. విస్తీర్ణంలో సముద్ర తీరప్రాంతం ఉన్నది. ఈ తుఫాను, వరదల తాకిడికి దాదాపు 2500 కోట్ల రూ.ల నష్టాన్ని ఆంధ్రప్రదేశ్ చవిచూడవలసి వస్తున్నది. శాశ్వత ప్రాతిపదికన ఈ వరదలను తట్టుకోవడానికి సముద్రతీర ప్రాంతం వెంబడి ఒక వాల్‌ను కాని, లేదా నీళ్ళురాకుండా చెట్లు పెంచడానికి కాని అవకాశం ఉందా? ఎందుకంటే అనేక దేశాలు చెట్లు పెంచి, తుఫాను తాకిడి తగలకుండా చర్యలు తీసుకొంటున్నారు. ఆ విధంగా

ప్రభుత్వం ఏమైన చర్యలు తీసుకొంటున్నదా? ఆ చర్యలను పూర్తి చేశారా? ఆ ఇన్ఫర్మేషన్ ఏదైన మీ దగ్గర ఉందా? వాతావరణ పరిశోధన ఫలితాలను ముందే మనం అందుబాటులో ఉంచుకోగల్గుతామా? ఇప్పటికే విజన్ 2020......

మిస్టర్ స్పీకర్:- దిస్ ఈజ్ నాట్ కరక్టు. సప్లిమెంటరీ మాత్రమే అడగాలి.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- సార్, వారు అన్ని విషయాలు అడుగుతున్నారు కాబట్టి...

మిస్టర్ స్పీకర్:- అన్ని విషయాలు తీసుకోవడానికి నాకు టైమ్ లేదు. ఆన్సర్ చెప్పండి.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- సముద్రతీర ప్రాంతం ఆనుకొని ఉన్న ప్రాంతంలో తరచుగా ఏర్పడుతున్న తుఫానులను నివారించడానికి గాను, తుఫాను యొక్క ప్రభావం ఏ యే ప్రాంతాల్లో ఏ విధంగా ఉంటుందని చెప్పి, ఇప్పుడు అందుబాటులోకి వచ్చిన ఆధునిక పద్ధతుల్లో, ఫర్దర్‌గా స్టడీ చేయడానికి, తుఫాను ప్రభావాన్ని ఏ విధంగా తగ్గించగల్గుతామో అనే దానిని పరిశీలించడానికి ప్రభుత్వం ఒక టీమ్స్‌ను కానిస్టిట్యూట్ చేయడం జరుగుతున్నది. దానిని ఏ అండ్ బి టీమ్‌ల క్రింద కానిస్టిట్యూట్ చేయాలని చెప్పి ఈ హాజార్డ్స్ మిటిగేషన్ ప్రాజెక్టు క్రింద చర్చజరిగింది. ఆ ప్రకారంగా ఇంటర్నేషనల్‌గా బిడ్స్ కాల్‌ఫర్ చేయడం జరిగింది. అది యిప్పుడు వరల్డుబ్యాంకు ఎయిడెడ్ ప్రాజెక్టులో

12.10 మ. యిన్‌క్లూడ్ చేయడం జరిగింది. ఆ యొక్క స్టడీస్ జరిగాక చాలా ఎలాబొరేట్‌గా సైంటిఫిక్‌గా మనకు కావలసిన జి.ఐ.ఎస్. డాటాబేస్ ఏర్పాటు చేయడం, కంప్యూటరైజు చేయడంకొరకు వాటినన్నింటినీ ఈ స్టడీలో పార్టుగా చేయడం జరిగింది. ఆ స్టడీస్ రిపోర్ట్సు వచ్చేక యిమీడియట్‌గా దానికి కావలసిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఇంతలోగా మనకు డూప్లార్ రాడార్ సిస్టమ్స్‌ను పెట్టడంవలన ప్రస్తుతం వున్న పరిస్థితులలో వంద కిలోమీటర్లలో వున్న తుఫానును మాత్రమే డిటెక్టు చేయగలుగుతున్నాం - కాని 400 కిలోమీటర్ల దూరం వరకూ ఉన్న సైక్లోన్‌ను ఏ పరిస్థితిలో వుంటుందో డిటెయిల్డ్‌గా స్టడీచేయడం జరుగుతుంది. వీటికోసం కావలసిన నిధులను కూడా మంజూరు చేయడం జరిగింది. ఆ స్టడీస్ వివరాలు రాగానే దానిపైన తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

Mr. Speaker:- The Question No. 20(4404) is postponed at the request of the Minister.

## ప్రశ్నలు - వ్రాతపూర్వక సమాధానములు

### LOCK UP DEATH OF CHANDRA REDDY IN BAYYARAM POLICE STATION

1-

7250-Q-Sarvasri S. Venkata Veeraiah, Kunja Bojji, Paturu Ramaiah, N. Raghava Reddy, J. Venkaiah, Ch.Raja Reddy, M.A. Gafoor, N. Narasimha Reddy and Smt. P. Bharathi:- Will the Chief Minister be pleased to state:

(a) whether the Government received any representation in October, 1997 regarding the death of Chandra Reddy, Resident of Bayyaram Village, Khammam District while in Police lockup under Bayyaram Police Station;

(b) if so, the details thereof?

(c) whether any action was taken on the guilty and if not, the reasons thereof;

(d) whether any financial assistance/compensaton was paid to the bereaved family and if not, whether the Government will consider the same; and

(e) the time by which a decision in the matter will be finalised?

A.-(a) Yes, Sir.

(b) Sri Tammineni Veerabhadram the then Member of Parliament, Lok Sabha 40- Khammam Parliamentary Constituency has represented to the State Government on 5-10-97 that the Police acted in a very highhanded manner and did not indicate the crime, if any, committed by the deceased Sri Chandra Reddy, even to his wife, and brutally tortured him in Police custody leading to his death. He has therefore requested to order an impartial high level enquiry into the matter and do justice to the helpless widow at the earliest.

(c) Sri J. Sadniranjan, Sub-Inspector of Police, Garla Bayyaram was placed under suspension by the Superintendent of Police, Khammam. The Director General and Inspector General of Police has been requested to get the matter enquired into and furnish a report and the report is awaited.

(d) An amount of Rs.20,000/- was sanctioned towards ex-gratia relief to the family of the deceased by the Collector and District Magistrate, Khammam.

(e) The Collector, Khammam, has also ordered a Magisterial Enquiry to inquire into the incident and the report is awaited.

**ALLOTMENT OF GOVERNMENT LAND TO THE PUBLIC UNDERTAKINGS**

7511-Q-Sarvasri N. Narasimha Reddy, N. Raghava Reddy and J. Ranga Reddy:- Will the Minister for Revenue be pleased to state:

a) whether the Government will allot required land to the public undertakings out of the land at its disposal;

(b) if so, whether the Government land will be allotted to the public undertakigns at free of cost or at market value;

(c) whether Acs. 3.20 of Government land in Sy.No. 643 in Nalgonda town has been requisitioned to be allotted for the construction of A.P.S.R.T.C. Second Depot; and

(d) if so, the steps taken so far in this regard?

A.-(a) Yes, Sir.

(b) Government land will be allotted to the public undertakings on payment of market vale;

(c) Yes, Sir.

(d) The alienation proposals can be considered if the Managing Director, A.P.S.R.T.c., agrees to pay the market value of the proposed land. A Civil Suit bearing No. DS102/97 is pending in the District Munsiff Court, Nalgonda, against the sand land.

**LAND GRABBING IN KANOOZGUDA ALWAL, HYDERABAD**

3-

1916-Q-Sarvasri K. Viswanatham and S. Madhusudhana Chary: Will the Minister for Home be pleased to state:

(a) whether a Congress Worker by Name sri Bimachari has made a complaint to the C.M. and City Policy Commissioner that former Minister Dr. Sankara Rao is threatening to kill him and harassing his family members, for refusing to Co-operate in his attempts at getting 75 acres of land worth nearly Rs.4 crores in the Survey Number 87 and 88 of Kanoozguda village near Alwal in the outskirts of Hyderabad City from Sri Ramlingam, Owner of the said land; and

(b) if so, the action taken thereon?

A.-(a) No, Sir.

(b) Does not arise.

## SANCTION OF NEW FIRE STATIONS

4-

7303(O)-Q-Sri Seethamsetti Venkateswara Rao:- Will the Minister for Home be pleased to state:

(a) the number of new Fire Stations sanctioned during the years 1997-98 and 1998-99 in Andhra Pradesh; and

(b) in case they are not sanctioned the reasons therefor?

A.-(a) No Fire Stations have been sanctioned during the years 1997-98 and 1998-99 so far.

(b) Due to financial constraints.

## SNATCHING CASES IN TWIN CITIES

5-

7347-Q-Sarvasri Baddam Bal Reddy and P. Rama Swamy:- Will the Minister for Home be pleased to state:

(a) whether it is a fact that instance of snatching are rampant in twin cities of Hyderabad and Secunderabad;

(b) the number of snatching cases registered so far; and

(c) the efforts being made by the police departments to prevent the snatching thefts?

A.-(a)d No, Sir.

(b) During the year 1997, (198) cases were reported, whereas this has come down to (57) cases till 20.5.98.

(c) Sincere efforts are being made to detect snatching offences. During 1997, (95) cases were detected. Apart from detecting cases, effective, preventive measures like patrolling keeping surveillance on known criminal are taken.

NEW POLICE STATION IN BHAVANIPURAM, VIJAYAWADA

6-

7499-Q-Sarvasri K. Subba Raju, Vanka Satyanarayana and G.M.N.V. Prasad:- Will the Minister for Home be pleased to state:

(a) whether it is a fact that there is inordinate delay in implementing the proposal to open a New Police Station in Bhavanipuram area, behind the bund(gattu) of Vijayawada;

(b) whether it is also a fact that there is delay in sanctioning a new post of Assistant Commissioner of Police (Crime) in order to check the crime rate in the city; and

(c) if so, the steps being taken in the matter?

A.-(a) The proposal of the Director General and Inspector General of Police, A.P. Hyderabad for creation of new Police Station at Bhavanipuram of Vijayawada City was examined and defected due to difficult ways and means position of the State.

(b) in G.O.Ms.No. 77, Home (Pol. D) Dept., dated 30.3.98 Government have accorded permission for creation of one post Assistant Commissioner of Police (Crime) to Vijayawada City. Sri Sivaji has been posted as Assistant Commissioner of Police (Crime) Vijayawada.

(c) Does not arise.

P.W.S. SCHEMES IN CHITTOOR DISTRICT

7-

7387-Q-Sarvasri Chinthala Ramachandra Reddy and G. Veera Siva Reddy:- Will the Minister for Panchayati Raj be pleased to state:

(a) whether it is a fact that the local M.L.A. laid a foundation stone in 1995 in Nadimi Kandriga Village in Gurramkonda Mandal in Chittoor District to provide protected water supply in 15 villages in the Mandal;

(b) whether the contractor completed the tank at Sarimaduga Gram Panchayat while the bore well is yet to be takenup, while in Gurramkonda water tank was heldup; and

(c) if so, the reasons therefor?

A.-(a) The Protected Water Supply Scheme to Nadimikandriga was sanctioned under A.R.W.S. (P) for Rs. 2.50 lakhs. The M.L.A. Vayalpadu has laid foundation stone for the above Scheme and not for Schemes to provide Protected Water Supply to 15 Villages.

(b) The Junior Geologist has recommended one of the existing Bore Well in the village as source. But the villagers have objected to install pumpset to the proposed bore well. Subsequently the Junior Geologist has identified new source and drilling work is under process.

(c) Construction of O.H.S.R. at Gurrammkonda is completed except vertical connections. Revised Administrative sanction was accorded to complete work in all respects. The work will be completed soon.

**CONSTRUCTION OF BRIDGE ON ERRAVAGU, ADILABAD DISTRICT**

8-

7791-Q-Sri P. Purushotham Rao:- Will the Minister for Panchayat Raj be pleased to state:

(a) whether it is a fact that funds have been sanctioned from NABARD for the construction of bridge on Erra Vagu on Venkatapoor to Girevelli in Adilabad District;

(b) if so, whether it has been brought to the notice of the Government that the construction work of the bridge has not been started;

(c) if so, the reasons therefor and the persons responsible for the same; and

(d) the time by which the construction of the bridge will be completed?

A.-(a) Yes, Sir.

(b) Yes, Sir.

(c) The tenders received in the 1st call were cancelled due tó high tender premium and conditional tenders. The 2nd call tenders were also rejected as no qualified tenderer has participated. Hence, the Superintending Engineer (P.R.), Adilabad has been asked to recall the tenders.

(d) The construction of bridge will be completed within a period of one year after entrusting the work to contractor.

## PROMOTION OF WORK INSPECTORS AS ASSISTANT ENGINEERS

9-

7848(I)-Q-Sarvasri Seethamsetti Venkateswara Rao and G. Demudu:- Will the Minister for Panchayat Raj be pleased to state:

(a) the number of Work Inspectors promoted as Assistant Engineers in the year 1997-98;

(b) if so, the number of Assistant Engineers allotted to Rural Water Supply Scheme and to Panchayat Raj Department respectively; and

(c) the number of persons who have been transferred on promotion as Assistant Engineers?

A.-(a) 70 Work Inspectors were appointed by promotion as Assistant Engineers in the year 1997-98.

(b) Out of 70 work Inspectors appointed as Assistant Engineers 21 Assistant Engineers were allotted to R.W.S. wing and remaining 49 Assistant Engineers were allotted to Panchayat Raj wing.

(c) 32 candidates have been transferred on promotion as Assistant Engineers.

## TORRIGEDDA PUMPING SCHEME, EAST GODAVARI DISTRICT

10-

3599(I)-Q-Sarvasri G. Butchaiah Chowdary, A.J.V. Butchi Maheswara Rao and J. Venkata Appa Rao:- Will the Minister for Major and Medium Irrigation be pleased to state:

(a) whether it is a fact that pumps of the Torrigedda Pumping Scheme in East Godavari District have been damaged and become useless; and

(b) if so, the steps taken to fix new pumps and motors?

A.-(a) The Torrigedda Pumping Scheme was Commissioned in the year 1954. The Scheme comprises of 3 Nos. of 740 H.P. Pumps including one standbye, manufactured by M/s. K.S.B. West Germany. They are working for the last 33 years. The pumps have outlived their lives resulting in frequent repairs. The frequent replacement of parts is done by manufacturing locally with great difficulty as the spares are not readily available in the market (as the pumps are of West Germany make).

(b) The breakdowns of pumps are causing frequent interruptions to the supply of water to the standing crops and hence there is a proposal to improve the head works, including replacement of pumps by new pumps and constructions of new pump houses and also to improve the channel system and drainage net work etc. It is subsequently proposed to include the 2nd phase ayacut under Tarakarama Ramavarapu Ava Lift Irrigation Scheme also under Torrigedda pumping Scheme, by improving the channel system of Tarakarama Ramavarapu Ava LIft Irrigation Scheme and installation of additional pumps. The above improvements are now taken up with the loan assistance from NABARD(under RIDF. III) for Rs.811.00 lakhs.

The works will be grounded shortly.

## SUBMERGENCE OF VILLAGES UNDER TANDAVA DAM IN VISAKHAPATNAM DISTRICT

11-

7452-Q-Sarvasri G. Demudu and Vanka Satyanarayana:- Will the Minister for Major and Medium Irrigation be pleased to state:

(a) whether it is a fact that the measurs taken in respect of Gantavari Kothagudem Village which has been submerged due to the construction of Thandava Dam in Visakhapatnam District; and

(b) if so, the nature of assistance provided by the Government to the village so far?

A.-(a) Yes, Sir. it is a fact that measures have already been taken in respect of Gantavari Kothagudem Village and other villages, submerged due to construction of Thandava Dam, by shifting the villagers and rehabilitated at Madhavinagaram and Gandhinagaram villages in Nathavaram (M), Visakhapatnam District.

(b)d Land submerged due to construction of Thandava Dam was acquired upto F.R.L. and 300.00 contour and the compensation of lands was paid. Assignment of alternative Government land was provided in addition to land compensation. They have been provided rehabilitation at Madhavinagaram and Gandhinagaram Villages.

**COMPLETION OF "CHITRAKOTA BODDUVALASA" RESERVOIR**

12-

544(S)-Q-Sri S.V. China Appala Naidu:- Will the Minister for Minor Irrigation be pleased to state:

(a) whether it is a fact that the "Chitrakota Bodduvalasa" reservoir in Minor Irrigation Scheme, which was started in 1989 has been discontinued; and

(b) if so, the reasons therefor?

A.-(a) Yes, Sir.

(b) The work was started in 1989, and entrusted to Sri Ranganadha Raju who discontinued after completing Rs.10.23 lakhs value of works against an agreement value of Rs.18.294 lakhs. Subsequently the said work was included under NABARD assistance for which Government have accorded administrative sanction in G.O.Ms.No. 331, dt.26.2.95 and the estimate was technically sanctioned for Rs.54.00 lakhs with S.S.R. 1995-96 and the work was entrusted to Sri S. Venugopal Naidu, Contractor. The head works are completed and canal works are under progress.

## PAYMENT OF COMPENSATION FOR THE SUBMERGED LAND UNDER 'GONDIKUNTA' CHITTOOR DISTRICT

13-

7211-Q-Sri Chinthala Ramachandra Reddy:- Will the Minister for Minor Irrigation be pleased to state:

(a) whether it is a fact that compensation has not been paid till date for the submerged lands under "Gondi Kunta" percolation tank in Vayalapadu Village, Vayalapadu Mandal, Chittoor District; and

(b) if so, the time by which the compensation will be paid to those, who lost their lands?

A.-(a) Yes.

(b) An amount of Rs.80,000/- was deposited with Revenue Divisional Officer, Madanapally towards L.A. charges, the D.N. and D.D. proposals are under finalisation. The amount will be paid soon after finalisation of the same.

## BOGUS MEDICAL INSTITUTIONS IN THE STATE

14-

7369-Q-Sarvasri M. Kodanda Reddy, P. Janardhan Reddy, D. Nagender and E. Pratap Reddy:- Will the Minister for Health and Medical be pleased to state:

(a) whether it is a fact that bogus Medical Institutions have cropped up in the State cheating innocent unemployed youth stating that the medical courses offered by them will fetch employment in various Government Hospitals, etc., and

(b) if so, the action taken on these bogus Institutions?

A.-(a) Yes, Sir. Advertisement of some of the institutions i.e., Dr. P.Y.R. Reddy College of Para Medical Sciences and Research, Jeedimetla, Hyderabad; Neo-Medical Tech. Hyderabad; Non-Medical Tech. Academy, Himayathnagar, Hyderabad and Modern Institute of Medical Technology, Malakpet Hyderabad have been notified in the daily News-papers.

The Commissioner, Information and Public Relations, Hyderabad has been requested to give wide publicity in the

News Papers to inform the public not to seek admission in such colleges. The matter has been referred to Lok Ayuktha for appropriate action.

## ALLOTMENT OF SHOPS IN BOWENPALLY MARKET YARD IN TWIN CITIES

15-

7364-Q-Sarvasri G. Vijaya Rama Rao, K. Sadasiva Reddy and A.V. Satyanarayana:- Will the Minister for Marketing be pleased to state:

(a) whether it is a fact that many persons on benami names have managed to get the allotment in the recently build up market yard at Bowenpally, Secunderabad;

(b) whether the un-employed S.Cs and B.Cs were not considered for the allotment of shops; if so, the details thereof; and

(c) whether any proposals to build up cold storages by the present Market Yards in twin cities?

A.-(a) No, Sir. Such instances have not come to the notice of the Government.

(b) No, Sir. Does not arise.

(c) There are no proposals for construction of Cold Storage plants in twin cities by the Agricultural Market Committee, Hyderabad.

## IMPORTANT OF TELUGU LANGUAGE IN SCHOOLS AND OFFICES

16-

3176-Q-Sarvasri Baddam Bal Reddy and P. Rama Swamy:- Will the Minister for Higher Education be pleased to state:

(a) whether it is a fact that due importance is not being given to Telugu Language in the Schools and Offices . in accordance with the Directions of the Central and State Government; and

(b) if so, the steps taken by the Government to give importance to the mother tongue at various levels in Andhra Pradesh?

A.-(a) No, Sir.

(b) The following steps have been taken for teaching of Telugu as First/Second Language in Private Institutions. Under Rule 10(2) of the G.O.Ms.No. 1, Education, dated 1.1.94 every permission/recognition granted to the Schools under Government of Andhra Pradesh shall invariably provide for teaching of Telugu as First/Second Language irrespective of Medium of Instruction. Under Rule 11 of the G.O.Ms.No.1, Education, dated 1.1.94, for "violation of these ruels, the permission/recognition granted will be cancelled."

DISTRICT-WISE NUMBER OF HANDLOOMS IN THE STATE

17-

6465-Q-Sarvasri N. Varadarajulu Reddy, P. Janardhan Reddy and D.L. Ravindra Reddy:- Will the Minister for Handlooms and Textiles be pleased to state:

(a) the district-wise number of handlooms in the State;

(b) the number of looms damaged in the cyclone that occured in November, 1996;

(c) whether the Government have extended any assistance for purchasing looms;

(d) if so, the district-wise details of the same; and

(e) whether the State Government have provided housing facility to the handloom weavers?

A.-(a) There are 2,12,471 number of Handlooms in the State.

(b) 6,173 number of looms are reportedly damaged.

(c) Yes, Sir.

(d) (i) In East Godavari 5,369 looms were damaged and financial assistance for an amount of Rs.26,84,500/- was extended.

(e) Yes, Sir. Government have issued orders in G.O.Ms. No. 1043, Revenue (Relief-I) Department dated 16.12.1996 sanctioning 5000 workshed-cum-houses to be taken up for the benefit of the affected weavers with a unit cost of Rs.22,500/- All the damaged looms owners shall be assisted with subsidy under D.R.D.A. wth a margin money support from S.C./B.C. Corporation and with loan from Banks for procuring new looms.

FILLING-UP OF VILLAGE FOREST WORKERS

18-

7460-Q-Sarvasri P. Nageswara Rao, Vanka Satyanarayana, K. Subba Raju and D. China Mallaiah:- Will he Minister for Forest and Environment be pleased to state:

(a) whether it is a fact that a proposal has been made to the Government by the Forest Department to fill-up the 900 vacant posts in the said Department with the Village Forest Workers removed in the State;

(b) whether it is a fact that the Government have sent orders to the officials of the Forest Department to again provide employment to the Village Forest Workers in A.P. Forest Project and Joint Forest Management and that the officials of the Forest Department have made it clear to the Government that there is no such scope to do so; and

(c) if so, the steps being taken in this regard?

A.-(a) No, Sir.

(b) Yes, Sir.

(c) In Government Memo No. 11921/For.II/97-3, dt. 18-5-98, the Prl. Chief Conservator of Forests has been directed to accommodate the retrenched Village Forest Workes in Vans Samrakshana Samathies on consolidated wages and to give first preference to the Village Forest Workers while filling up the vacant posts in future by following norms:

SNAKE BITES IN THE VILLAGES

19-

7854-Q-Sri Chintala Ramachandra Reddy:- Will the Minister for Forests and Environment be pleased to state:

(a) whether it has been brought to the notice of the Government that many deaths are occurring due to snake bits in the Villages;

(b) whether it is a fact that the Government have prohibited catching and killing of snake; and

(c) the steps being taken by the Government to control the increasing of snakes?

A.-(a) Government has no information to the effect that there has been a significant increase in the number of snakes bites.

(b) Yes, Sir. As per the provision of the Wild Life (Protection) Act, 1972 catching and killing of snakes is prohibited.

(c) There are no reports about the increase of snakes in the State.

### E.S.I. DISPENSARY AT PATANCHERU

20-

6214-Q-Sarvasri R. Chandrasekhar Reddy, K. Chitti-Naidu, P.Singanna Dora, A. Sudarshan, Seethamsetti Venkateswara Rao and Smt. A.V. Laxmi Devamma:- Will the Minister for Labour be pleased to state:

(a) whether it is a fact that great inconvenience is being caused to the Women and Children living in surrounding areas to go to Patanchervu, E.S.I. Dispensary as it is in the town;

(b) whether it is a also a fact that the patients are experiencing hardship to go to E.S.I. Hospital located at Ramachandrapuram from the E.S.I. Dispensary at Patanchervu as there is no proper bus facilities; and

(c) whether the Government will consider to solve the problem?

A-(a) No, Sir.

(b) No, Sir.

(c) Does not arise.

**ALLOTMENT OF PUCCA HOUSES TO THE MINORITY COMMUNITIES**

21-

. 7217-Q-Sri Mohd. Amanullah Khan:- Will the Minister for Housing be pleased to state:

(a) whether it is a fact that in 1996 the Government of Andhra Pradesh has issued orders earmarking some rural pucca (Permanent) houses to be allotted to minority communities in each District of Andhra Pradesh from the constructed houses of Housing Department;

(b) whether it is also a fact that the Executive Officers of Housing Committee and Collectors of the Districts have not initiated such allotment to minority communities in general and muslim community in particular both in the city and districts;

(c) whether it is also a fact that the allotment of such houses could not be made to them being a resident of twon and having no information;

(d) the steps being taken by the Government to allot such houses; and

(d)if not, the reasons therefor?

A.-(a) Yes, Sir, from out of the allocation made to the District.

(b) No. Sir.

(c) No, Sir.

(d) Does not arise.

(e) Does not arise.

## CONSTRUCTION OF HOUSES FOR POOR PEOPLE

22-

7514-Q-Sarvasri N. Narsimha Reddy, J. Ranga Reddy and N. Raghava Reddy:- Wil the Minister for Housing be pleased to state:

(a) whether it is a fact that the Chief Minister has announced when he visited Nalgonda Town that 1500 houses will be constructed in that town;

(b) whether it is also a fact that the Government have allotted houses sites to about 2000 poor and houseless persons in eight areas at Nalgonda Town;

(c) whether the houses will be constructed in the said sites as announced by the Chief Minister; and

(d) if so, the time by which the houses will be constructed?

A.-(a) Yes, Sir.

(b) Yes, Sir.

(c) Yes, Sir.

(d) The proposals will be taken up during 1998-99 under Urban Permanent Housing Programme, on submission of proposals by the Empowered Committeed(s).

## CONSTRUCTION OF PUCCA HOUSES UNDER I.A.Y. PROGRAMME

23-

7597-Q-Sri Chintala Ramachandra Reddy:- Will the Minis for Housing be pleased to state:

(a) the number of Pucca Houses constructed so far und Indira Awass Yojana Programme in the State;

(b) the number of persons benefited so far under t said scheme;

(c) whether it is a fact that the financial assistan being provided to the beneficiaries by the Government under the said scheme is not adequate;

(d) whether the said financial assistance to be given to the beneficiaries by the Government is likely to be enhanced; and

(e) if so, the steps being taken by the Government in this regard?

A.-(a) So far 4,27,941 houses have been constructed under I.A.Y. Programme in the State.

(b) 21,39,705 persons so far benefitted under I.A.Y. Programme (Considering the fact that one family consists of 5 members on an average).

(c) No, Sir.

(d) Does not arise.

(d) Does not arise.

### DHOBI GHAT IN IBRAHIMPATNAM, KARIMNAGAR

24-

7706-Q-Smt. Komi Reddy Jyothi Devi - Will the Minister for Backward Classes Welfare be pleased to state:

(a) whether it is a fact that there is no Dhobi Ghat in Ibrahimptnam of Karimnagar District; and

(b) if so, is there any proposal to provide a Dhobi Ghat in Ibrahimpatnam?

A.-(a) and (b) No Sir, no Dhobi Ghat is sanctioned so far at Ibrahimpatnam of Karimnagar District. The Mandal Parishad Development Officer, Ibrahimpatnam has been requested to send proposals for sanction of Dhobi Ghat and necessary action will be taken soon after the receipt of proposals in the matter.

### REGISTRATION OF TUTORIAL INSTITUTIONS

25-

6931-Q-Sri K. Subba Raju:- Will the Minister for School Education be pleased to state:

(a) whether it is a fact that managements of the Private Schools in the State are getting agitated against the G.O.Ms. No. 200, dated 6.8.97.

(b) whether it is also a fact that on 22nd and 23rd of September, the representatives of A.P. Children Schools and Tutorial's Associations has submitted a representation to the Government requesting to amend the orders regarding the registration of tutorial institutions; and

(c) if so, the steps being taken by the Government in this regard?

A.-(a) No. There is no agitation from the Management of recognised Private Schools.

(b) Yes, Sir.

(c) The matter is under examination.

## ప్రకటన

## అధ్యక్షుల పేర్ల పట్టిక గురించి

Mr. Speaker:- I am to announce that I am nominating the following Members to the Panel Chairman for the 15th Session of A.P. Legislature Assembly.

1. Sri A.V. Suryanarayana Raju
2. Sri K. Jairam
3. Sri Karnam Ramchandra Rao
4. Dr. Abdul Rehman S.
5. Sri D.S. Redya Naik
6. Sri D. Rajagopal

## సంతాప ప్రతిపాదనలు: కొంతమంది మాజీ శాసనసభ్యుల మృతిపట్ల

మిస్టర్ స్పీకర్:- "ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ్యులు శ్రీ పేర్ని కృష్ణమూర్తిగారి మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది."

శ్రీ పేర్ని కృష్ణమూర్తిగారు 1989-94 సంవత్సరాలలో బందరు నియోజకవర్గానికి శాసనసభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు. వీరు ప్రముఖ న్యాయవాదిగా, కార్మిక నాయకునిగా, బందరు మున్సిపల్ ఛైర్మన్‌గా, శాసనసభ్యునిగా, సమాచార మంత్రిగా కూడా వున్నారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. వీరు కొంత కాలంగా అస్వస్థతగా వుంటూ 1998, సెప్టెంబరు 10వ తేదీన ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించారు. వీరి వయస్సు 62 సంవత్సరాలు.

"ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ్యులు శ్రీ ఎస్.వి. రమణారెడ్డిగారి మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది."

శ్రీ ఎస్.వి. రమణారెడ్డిగారు 1991లో జరిగిన ఉప ఎన్నికలలో పెనుకొండ నియోజకవర్గం నుండి శాసనసభ్యునిగా ఎన్నికైనారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. వీరు 1998 ఆగస్టు 22వ తేదీన ప్రత్యర్థులు జరిపిన దాడిలో మరణించారు.

"ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ్యులు శ్రీ అరిబండి లక్ష్మీనారాయణగారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది."

శ్రీ అరిబండి లక్ష్మీనారాయణగారు 1978–83, 1985–89 సంవత్సరాలలో మిర్యాలగూడ నియోజకవర్గానికి శాసనసభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు. వీరు తెలంగాణా సాయుధ పోరాటం, నైజాం వ్యతిరేక, భూస్వామ్య వ్యతిరేక పోరాటాల్లో చురుకుగా పాల్గొన్నారు. వీరు శాసనసభ చర్చలలో ఆసక్తిగా పాల్గొనేవారు. తమ నియోజకవర్గ అభివృద్ధికై వీరు ఎంతో కృషి చేశారు. వీరు కొంత కాలంగా అస్వస్థతగా వుంటూ 1998, ఆగష్టు 10వ తేదీన నిమ్స్ ఆసుపత్రిలో మరణించారు. వీరి వయస్సు 75 సంవత్సరాలు.

"ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ్యులు శ్రీ సి. దాస్ గారి మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది."

శ్రీ సి. దాస్‌గారు 1972–78 మరియు 1978–82 సంవత్సరాలలో సత్యవేడు (ఎస్.సి.) నియోజకవర్గానికి శాసనసభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు. వీరు పార్లమెంటు సభ్యునిగా కూడా వున్నారు. వీరు పి.వి. నరసింహారావు, మర్రి చెన్నారెడ్డి, అంజయ్య, భవనం వెంకట్రామరెడ్డిల మంత్రి వర్గంలో మంత్రి పదవులను నిర్వహించారు. ఇంకా వీరు ఎస్టిమేట్స్ కమిటీ ఛైర్మన్‌గానూ, ప్రెస్ కౌన్సిల్ సభ్యునిగానూ, రాష్ట్ర మత్స్య పరిశ్రమాభివృద్ధి కార్పొరేషను అధ్యక్షులుగానూ పలు పదవులు చేపట్టారు. వీరు చిత్తూరు జిల్లాలో గ్రామీణాభివృద్ధికి, బలహీనవర్గాల సంక్షేమానికి ఎంతో కృషి చేశారు. వీరు 1998, అక్టోబరు 18వ తేదీన మరణించారు.

"ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ్యులు శ్రీ ఎన్. నర్సప్పగారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది."

శ్రీ ఎన్. నర్సప్పగారు 1972–78 మరియు 1978–83 సంవత్సరాలలో జడ్చర్ల నియజకవర్గానికి శాసనసభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు. వీరు రద్దయిన పి.సి.సి., బి.సి. సెల్ మాజీ అధ్యక్షునిగా కూడా పని చేశారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికై ఎంతో కృషి చేశారు. వీరు 1998, నవంబరు 12వ తేదీన మరణించారు.

"ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ్యులు శ్రీ బొడ్డు అబ్రహాంగారి మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది."

శ్రీ బొడ్డు అబ్రహాంగారు 1967–72 సంవత్సరాలలో చెర్యాల్ నియోజకవర్గానికి శాసనసభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు. వీరు 1928 సంవత్సరంలో వరంగల్ తాలూకాలోని ధర్మసాగరు గ్రామంలో నిరుపేద కుటుంబంలో జన్మించారు. వీరు జిల్లా వ్యవసాయ కార్మిక సంఘాధ్యక్షులుగాను, రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘ ఉపాధ్యక్షులలో ఒకరిగానూ గ్రామీణ పేదల అభ్యున్నతికి జరిగే సమరశీల ఉద్యమాలకు నాయకత్వం

వహించారు· తమ నియోజకవర్గ అభ్యున్నతికై ఎంతో కృషి చేశారు· వీరు కొంత కాలంగా ఆస్తమా, పక్షవాతంతో బాధపడుతూ 1998, సెప్టెంబరు 14వ తేదీన మరణించారు· వీరు వయస్సు 70 సంవత్సరాలు·

"ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ్యులు శ్రీ హెచ్· సీతారామరెడ్డిగారి మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది·"

o

శ్రీ హెచ్· సీతారామరెడ్డిగారు 1962-67 సంవత్సరాలలో ఆదోని నియోజకవర్గానికి శాసనసభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు· వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికై ఎంతో కృషి చేశారు· వీరు 1998 జూలై 29వ తేదీన మరణించారు·

"ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ్యులు శ్రీ నామవరపు పెద్దన్నగారి మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది·"

తెలంగాణా సాయుధ పోరాటయోధుడు, స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీ నామవరపు పెద్దన్నగారు 1957-62 సంవత్సరాలలో ఖమ్మం నియోజకవర్గానికి శాసనసభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు· వీరు శ్రీయుతులు రావి నారయణరెడ్డి, రాజబహాదూర్‌గౌడ్, సర్వదేవభట్ల రామనాథం నాయకత్వంలో వివిధ ప్రజా ఉద్యమాలలో పాల్గొన్నారు· నైజాం పాలనకు వ్యతిరేకంగా తెలంగాణా సాయుధ పోరాటంలో పాల్గొన్నారు· అనేక నిర్బంధాలకు గురయ్యారు· వీరు 1998 అక్టోబరు 6వ తేదీన మరణించారు· వీరి వయస్సు 80 సంవత్సరాలు·

"ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ్యులు శ్రీ పుస్కూరు రామచందర్‌రావుగారి మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది·"

శ్రీ పుస్కూరు రామచందర్‌రావుగారు 1957-62 సంవత్సరాలలో కరీంనగర్ జిల్లా సుల్తానాబాద్ నియోజకవర్గానికి శాసనసభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు· వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికై ఎంతో కృషి చేశారు· వీరు 1998 సెప్టెంబరు 11వ తేదీన నిమ్స్ ఆసుపత్రిలో మరణించారు· వీరు వయసు 60 సంవత్సరాలు·

"పూర్వపు హైదరాబాదు రాష్ట్ర మాజీ శాసనసభ్యులు శ్రీ కొల్లా వెంకయ్యగారి మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది·"

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, ఆంధ్రరాష్ట్ర కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత శ్రీ కొల్లా వెంకయ్యగారు 1952లో మధిర నియోజకవర్గం నుండి శాసనసభ్యునిగా

ఎన్నికైనారు. వీరు 1957లో శాసనమండలి సభ్యునిగా కూడా వున్నారు. 1962లో పార్లమెంటు ఎన్నికలలో తెనాలి నియోజకవర్గం నుండి లోక్‌సభకు ఎన్నికైనారు. వీరు జాతీయోద్యమ కాలంలో, భారత – చైనా సరిహద్దు సంఘర్షణలో, తెలంగాణా రైతాంగ సాయుధ పోరాటంలో, నల్లమడ ముంపు నివారణకు ఎంతో కృషి చేశారు. వీరు ఆంధ్ర కమ్యూనిస్టు భీష్మునిగా పేరు పొందారు.

వీరు 1998 సెప్టెంబరు 17వ తేదీన మరణించారు. వీరి వయస్సు 89 సంవత్సరాలు.

వీరి ఆత్మలకు శాంతి చేకూరాలని రెండు నిముషాలు పాటు మౌనం పాటిద్దాము.

(సభ రెండు నిముషాల పాటు మౌనం పాటించింది.)

## నైతిక విలువల సమితి నివేదిక సమర్పణ

శ్రీ ఎన్. యతిరాజారావు:– అధ్యక్షా, తమ అనుమతితో ఈ నివేదికను సభకు సమర్పిస్తున్నాను. తమకు జ్ఞాపకం వుండే వుంటుంది, మొదటిసారిగా గడచిన ఏప్రిల్ 18వ తేదీన, ఎథిక్స్ కమిటీని నియమిస్తున్నామని తమరు సభలో ప్రకటించారు. సభలో అన్ని పక్షాల సభ్యులూ ఈ నిర్ణయం పట్ల హర్షామోదాలు తెలియచేశారు. కమిటీ వేసి తయారు చేసిన నైతిక నిబంధనలను అంతా పాటించేటట్లు చూడాలని చాలా మంది సూచించారు. తర్వాత 11 రోజులకు తేది. 29–4–98న నేను అధ్యక్షుడుగా, సిహెచ్. రాజేశ్వరరావు, నర్రా రాఘవరెడ్డి, గాదె వెంకటరెడ్డి, బషీరుద్దీన్ బాబూఖాన్, డా. విజయరామారావు, జి. అప్పల సూర్యనారాయణగారలను సభ్యులుగా నియమించారు. అదే రోజు కమిటీకి తోడ్పడటానికి ఒక స్టడీ గ్రూపును కూడా నియమించారు. అడ్వకేట్ జనరల్ వెంకటరమణయ్యగారిని, రిటైర్డు న్యాయమూర్తి ఐ. పాండురంగారావుగారిని, 'లా' సెక్రటరీ భవానీ ప్రసాద్‌గారిని, సీనియర్ జర్నలిస్టు పొత్తూరి వెంకటేశ్వరావుగారిని స్టడీ గ్రూపు సభ్యులుగాను, శాసనసభ స్పెషల్ సెక్రటరీ శ్రీ సి. వెంకటేశంగారిని కన్వీనరుగాను, నియమించారు. ఆ తర్వాత చీఫ్ విప్ చంద్రశేఖరరెడ్డిగారిని, డా.పి.వి. రంగారావుగారిని కమిటీ సమావేశాలకు ప్రత్యేక ఆహ్వానితులుగా ఎంపిక చేశారు. డిప్యూటీ స్పీకరు ఫరూక్‌గారు అప్పుడపుడు సమావేశాలకు హాజరవుతూ వచ్చారు. కమిటీ ఏప్రిల్ 29వ తేదీన నియమించినప్పటికే మే 13వ తేదీన మీ ప్రారంభోపన్యాసంతో అప్పటి నుంచి పని చేస్తూ వచ్చాము. ఆ రోజు మీ ప్రారంభోపన్యాసంలో తమరు అన్నట్లు ఈ కమిటీ నియామకం మన చరిత్రలోనే ఒక ముఖ్య ఘట్టం.

12.20 మ. కమిటీ అనేకసార్లు సమావేశమై సుదీర్ఘ చర్చలు జరపడమే కాకుండా ఢిల్లీలోనూ, మన రాష్ట్రంలో విశాఖపట్టణం, విజయవాడ, వరంగల్, తిరుపతి పట్టణాలలోని ప్రజల వివిధ రంగాల ప్రతినిధుల ప్రజాభిప్రాయాలు తెలుసుకోడానికి ప్రయత్నం చేశాము. ఢిల్లీలో లోకసభ మాజీ స్పీకరులు బలరాం ఝక్కర్‌గారు, శివరాజ్ పాటిల్‌గారు, రాజ్యసభ ఉపాధ్యక్షురాలు నజ్మా హెప్తుల్లాగారు మాజీ పార్లమెంట్ సభ్యులే

కాక లోకసభ మాజీ సెక్రటరీ జనరల్ న్యాయశాస్త్ర పారంగతులు అయిన షక్ధర్, సుభాష్ కస్యప్‌లాంటి పెద్దలు తమ విలువైన సలహాలు అందించారు.

మన రాష్ట్రానికి సంబంధించి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, పలువురు న్యాయవేత్తలు, మాజీ శాసనసభ్యులు, రిటైర్డ్ చీఫ్ సెక్రటరీలు, స్వాతంత్ర్య సమరయోధులు, సీనియర్ జర్నలిస్టులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తిరుపతిలో విద్యావేత్తలు, విద్యార్థులు కూడా సూచించడానికి ముందుకు వచ్చారు. ఎథిక్స్ కమిటీని నియమించడం అన్ని వర్గాలలో నూతన ఉత్సాహాన్ని కలిగించింది కమిటీ గురించి కొన్ని దినపత్రికలలో సంపాదకీయం కూడా రాశారు. ప్రజలలోనే అన్ని వర్గాలవారు రాజకీయాలలో నేరప్రవృత్తి పెరగడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. నేరచరిత్ర కలిగిన వారు శాసనసభకు దూరంగా వుండాలని ప్రజలు కోరుతున్నారు. అన్ని రాజకీయాపార్టీల పైన ఆ బాధ్యత ఉందని వారు అంటున్నారు. శాసనసభ మరింత సమర్థ వంతంగా పనిచేయడానికి ప్రజా సమస్యల పరిష్కారంలో ఎక్కువగా సమయం వినియోగించ డానికి ఎన్నో సూచనలు వచ్చాయి. ఎథిక్స్ కమిటీకి అందిన కొన్ని సూచనలను మనవి చేస్తాను. శాసనసభ మరింత హుందాగా వ్యవహరించాలని కోరుతున్నారు. మరింత క్రమశిక్షణను ఆశిస్తూ ప్రజా సమస్యలపై చర్చలు జరగాలని వారు సూచిస్తున్నారు. శాసనసభ్యులు సభలోనే కాక బయట ప్రజలతో వ్యవహరించే సమయంలో కూడా నైతిక నియమావళికి కట్టుబడి వుండాలని కోరుతున్నాను. అందరూ కాకపోయినా చాలామంది శాసనసభ కార్యక్రమాలు టివిలలో ప్రత్యక్షప్రసారం చేయాలని కోరుతున్నారు. ఈ సూచన లను దృష్టిలో పెట్టుకొని దీనిని గుర్తించి శాసనసభ మరింత క్రమశిక్షణను పాటిస్తూ ఎజెండాలో పెట్టుకొన్న ప్రజా వ్యవహారాలను సమగ్రంగా చర్చించడం కోసం తగిన సిఫారసులు రూపొందించాము.

ఇవి కొత్తగా మనం సృష్టించుకొన్నవి కాదు. చాలాభాగం పార్లమెంటు పాటిస్తున్నవే. ఇతర ప్రజాస్వామిక దేశాలకు ఆదర్శప్రాయంగా ఉండే పద్ధతిలో ఇందులోని సిఫారసులు ఉన్నాయి. ప్రజలు సూచించిన సిఫారసులను పరిశీలించి, ఇతర కమిటీ నివేదికలు పరిశీలించి అందులో కొన్నింటిని తీసుకొన్నాము. శాసనసభ్యులం అయిన మన ప్రజలకు మరింత అందుబాటులో ఉండడానికి మన నియోజకవర్గ కేంద్రస్థానంలో శాసనసభ్యులకు ప్రత్యేక కార్యాలయం ఉండాలనే, అందులో అన్ని కనీస సదుపాయాలు కల్పించాలని సిఫారసు చేశారు. కమిటీ చేసిన సిఫారసులలో అత్యధికభాగం కూలంకషంగా చర్చించి ఏకాభిప్రాయానికి వచ్చి తయారు చేసినవే. భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేసిన 1, _ సూచనలు ఉండవచ్చు. సభ్యులు చేసిన సూచనలు, ప్రజలు చేసిన సూచనలు కొన్ని ఎథిక్స్ కమిటీ పరిధిలోకి రావని వాటిని నివేదికలో చేర్చలేదు. వీటిని రూల్స్‌గా సవరించడానికి రూల్స్ కమిటీ పరిశీలించవలసి ఉంది. మరి కొన్ని సిఫారసులు రూల్స్‌గా పెట్టుకోడానికి సభవారు ఆమోదించితే చేసుకోవచ్చు.

మనదేశంలో లోకసభ, రాజ్యసభ ఎథిక్స్ కమిటీని నియమించి ఉన్నాయి. అయితే వాటి నివేదిక మీద పార్లమెంటు చర్చ చేయలేదు. ఇంగ్లాండులో లార్డ్ లొనార్డ్ అధ్యక్షతన పార్లమెంటు సభ్యుల ప్రవర్తనకు సంబంధించిన సిఫారసులు వచ్చాయి కూడా. మిగతా రాష్ట్రాలలో ఎక్కడా కూడా ఎథిక్స్ కమిటీని ఏర్పాటు చేయలేదు. దేశంలో మన శాసనసభ ముందంజ వేసి కమిటీ నివేదిక సభలో చర్చించి దేశానికి ఆదర్శప్రాయంగా ఉండే విధంగా సిఫారసులు ఆమోదించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. కేవలం 6 నెలల వ్యవధిలో సహకరించిన అందిరికీ ముఖ్యంగా ఢిల్లీ, విశాఖపట్టణం, విజయవాడ, తిరుపతి, వరంగల్ పట్టణాలలో కమిటీకి సలహాలు సూచనలు చేసినవారందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను. మొత్తం 27 సిట్టింగులు చేశారు. 118 మందితో ఎవిడెన్స్ రికార్డు చేయడం జరిగింది. ఈ నివేదికను సభకు సమర్పించుతూ సెలవు తీసుకొంటున్నాను.

## ప్రకటన

## నైతిక విలువల కమిటీ నివేదికను నియమముల కమిటీకి నివేదించుట గురించి

Mr. Speaker:- The Ethics Committee Report will be referred to the Rules Committee for consideration. The Rules Committee after going through the Report under my Chairmanship on 19-11-1998 and if necessary on 23-11-98 and 24-11-1998, submit the same to the House on 26-11-98. The House will adopt the Report on 28-11-1998.

Mr. Speaker:- All papers included in the agenda are deemed to have been laid or placed on the Table of the House, as the case may be.

## సభా సమక్షములో ఉంచిన పత్రములు

1. A copy of the National Academy of Legal Studies and Research Second Ordinance, 1998 (A.P. Ordinance No. of 1998), as required under Clause-2 (a) of Article 213 of the Constitution of India.

2. A copy of the Andhra Pradesh Infrastructure Development Corporation Ordinance, 1998 (A.P. Ordinance No. 8 of 1998), as required under Clause-2 (a) of Article 213 of the Constitution of India.

3. A copy of the Andhra Pradesh Co-operative Societies (Amendment) Ordinance, 1998 (A.P. Ordinance No.9 of 1998), as required under Clause - 2 (a) of Article 213 of the Constitution of India.

4. A copy of the Andhra Pradesh Farmers' Management of Irrigation Systems (Amendment) Ordinance, 1998 (A.P. Ordinance No. 7 of 1998) as required under Clause-2 (a) of Article 213 of the Constitution of India.

5. A copy of the Andhra Pradesh Municipalities (Second Amendment) Ordinance, 1998 (A.P. Ordinance No. 6 of 1998) as required under Clause 2 (a) of Article 213 of the Constitution of India.

## సభా సమక్షములో పెట్టిన పత్రము

1. A copy of the Report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 16th November 1998.

## జీరో అవర్

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- అధ్యక్షా, ఈ రాష్ట్రప్రభుత్వం హైటెక్ పేరుచెప్పి ఈ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 5 వేల కోట్ల రూపాయల పన్నులు వేశారు. దీనిముందు ప్రభుత్వం మద్యపాన నిషేధం పేరుతో రెండు రూపాయలకు కిలో బియ్యం పేరుతో ఎలక్ట్రిసిటీకి కావాలనీ, ఇతర సంక్షేమ పథకాలకు చాలా ఖర్చవుతుందని చెప్పి పన్నులు వేశారు. పన్నులు వేసిన తరువాత, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తరువాత మరొకమారు ప్లేటు ఫిరాయించి రాష్ట్రంలో ఖజానాకు లోటు వస్తుందని మద్యపాన నిషేధం ఎత్తివేసి రీ ఇంట్రడ్యూస్ చేయాలనే నిర్ణయం తీసుకొన్నారు: దీనివలన ఎవరికి లాభం వస్తుందో మాకు అర్థం కావడంలేదు గానీ ప్రజలు చెప్పేది ఒకటే. మంత్రులు, ఎంఎల్‌ఏలు, పచ్చచొక్కాలు వేసుకొన్న వారికి ఈ మద్యనిషేధం రీ ఇంట్రడ్యూస్ చేసినందున లాభం వస్తోందనే మాట చాలా స్పష్టంగా కనిపిస్తుంది. ముఖ్యమంత్రిగారు దొంగసారా వ్యాపారం చేసే వారిపేర్లు ఒకసారి అసెంబ్లీలో ప్రస్తావించారు కానీ ఈ ప్రభుత్వానికి, ఈ హైటెక్ ముఖ్యమంత్రిగారికి దమ్ములు లేవు, గట్స్ లేవు. అరక్ స్మగ్లింగ్ నివారించడానికి ధైర్యంలేని పరిస్థితిలో ఖజానాకు గండికొట్టి ఏ రకంగా తన ఎంఎల్‌ఏలు, మంత్రులు, అనుచరులు మాత్రమే లాభం పొందాలనే ఉద్దేశ్యంతో దీనిని రీ ఇంట్రడ్యూస్ చేశారు అని చెప్పాలి.

(గౌరవ ఉప సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)

ఈ రోజు మంత్రివర్గంలో చాలామంది స్మగ్లర్స్ ఉన్నారు. మంత్రుల అండదండలతో స్మగ్లింగ్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. మొన్న ఎంఎల్‌ఏలు, ఎంపీల పేర్లు చెప్పారు. ఈ రోజు ఎంఎల్‌ఏల మంత్రుల ప్రోద్బలం వలన అనంతపూర్ తదితర ప్రాంతాలలో సారా ఏరులై ప్రవహిస్తోంది. చీప్ లిక్కర్, అరక్ ప్రవహిస్తున్నది. నిన్న 16వ తేదీన సాక్షాత్తూ ఈ రోజు సభలో వున్న మంత్రులు నిమ్మల కిష్టప్పగారి కాంపౌండ్‌లో 18 వేల సాచెట్స్ వున్న లారీని సీజ్ చేశారు. అధికారులు కేసు బుక్ చేయడం మాత్రం వారి కాంపౌండ్‌లో కాకుండా ఇంటి బయట లారీ వున్నట్లుగాను, కేసును వారి మేనల్లుడి మీద బుక్ చేశారు. ఇది మొదటి మారు కాదు. ఇప్పటికి చాలాసార్లు నిమ్మల కిష్టప్పగారి అండదండలతో ఇవి జరుగుతున్నాయో పూర్తిగా వివరించవలసిన అవసరం ఉంది. నిన్న జరిగిన దాంట్లో సిటిటి 5656 నెంబరు లారీ ఆయన మేనల్లుడిది .... చెబుతున్నానండీ, సబ్జెక్టు చెప్పకపోతే ఎట్లా?

12.30 మ.

(అంతరాయం)

అవునండీ, స్పష్టంగా చెప్పకపోతే ఎట్లా? వినాలి.

అది విజయశేఖర్ అనే ఆయన పేరుతో వుంది. మంత్రిగారి కాంపౌండ్‌లో అరక్ పాకెట్లు దొరికినా, అలా కాకుండా బయట దొరికినట్లుగా కేసు పెట్టారు. మంత్రిగారి జన్మస్థలం పెరుమాళ్ళపల్లి. ఇది కేవలం కర్నాటక బోర్డరుకు 1 కి.మీ. దూరంలో వుంది. బోర్డరుకు అవతల పెసలపర్తి గ్రామం నుంచి ఈశ్వరరెడ్డి అనే వ్యక్తి యొక్క సహాయం తీసుకుని మంత్రిగారి అనుచరులు, బంధువులు పూర్తిగా సారా స్మగ్లింగ్ చేస్తున్నారు. అక్కడ సారా పాకెట్ ఒక్కొక్కటి రూ. 2.00 లకు దొరికితే ఈ రాష్ట్రానికి తీసుకొచ్చి, అనంతపురం జిల్లాలో రూ. 8.00లకే అమ్ముతున్నారు. రూ. 6.00 లాభం వస్తోంది. రోజు విడిచి రోజు 30,000 పాకెట్లు తీసుకొస్తున్నారు. ఇది మొదటిసారి కాదు. ఇంతకు ముందు ఆగస్టు 11వ తారీఖునాడు కూడా ఇలాగే జరిగింది. కె.ఎ.2-562 అనే లారీని పట్టుకుంటే ....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు 3 నిమిషాల కన్నా ఎక్కువే మాట్లాడారు. ఇది జీరో అవర్. ఇంకా 304 వుంది.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- దానికీ, దీనికి సంబంధం ఏముంది? వీరి బంధువులు ఇన్‌స్పెక్టర్‌ను కొట్టి విడిపించుకునిపోయిన సందర్భం కూడా మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. 5-11-98 సాయంత్రం 5.00 గం॥లకు ఈ మంత్రి నిమ్మల కిష్టప్పగారి ఇంటి ప్రక్కన వున్న బంకులో 500 పాకెట్లు దొరికాయి. అంతేకాకుండా 10 కేసుల నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ కూడా అక్కడ దొరికింది. అట్లాగే 6-11-98 సాయంత్రం 6.00 గంటలకు కూడా దొరికింది. మంత్రిగారి మేనల్లుళ్ళయిన శ్రీనివాస్, విజయశేఖర్‌లు కూడా

ఇదే వ్యాపారం చేస్తున్నారు. మంత్రిగారికి గ్రౌండ్‌నట్ ఫ్యాక్టరీ వుంది. ఆ ఫ్యాక్టరీలోనే ఇది వుంది. మంత్రిగారి పూర్తి అండదండలతో ఇది జరుగుతోంది. ఆయన అధికారాన్ని ఉపయోగించుకుని వారు చేస్తున్నారు. అగష్టు 11వ తారీఖున జరిగినపుడు ...

(తీవ్ర అంతరాయం)

శ్రీ నిమ్మల కిష్టప్ప:- సర్, గౌరవ సభ్యులు ఈ విధంగా ఈ రోజు సభ ముందు అసత్యాలను పెడుతుంటే ఏమి చెప్పాలి? పత్రికలు వ్రాసాయి, అధికారులు చెప్పారు. రోడ్డు మీద దొరికిందని పత్రికలలో వ్రాసారు. మా కాంపౌండ్‌లో దొరికిందని అపవాదు మోపడం సరియైంది కాదు అధ్యక్షా.

(కాంగ్రెసు సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- నేను చెప్పడం పూర్తి చేసిన తరువాత మంత్రిగారిని చెప్పమనండి. ముందు నన్ను చెప్పనివ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- బి.ఎ.సి.లో 3 నిమిషాల కంటే ఎక్కువగా మాట్లాడ కూడదని డెసిషన్ తీసుకున్నాము. మళ్లీ మీరు నోటీసు అంతా చెబుతానంటే ఎట్లా?

(అంతరాయం)

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- మంత్రిగారు చెప్పుకోడానికి అవకాశం వుంది. వారిని తరువాత చెప్పమనండి, మాకు అభ్యంతరం లేదు. I have no objection. Let him say. We have already given notice to you also. It is a very important issue.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు 304లో మాట్లాడారా?

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- 304కు దీనికి సంబంధం లేదు. ఈ రాష్ట్రాన్ని దోచుకుంటుంటే మేము చూస్తూ వూరుకోవాలా?

మొన్ననే కదిరిలో ముగ్గురు చనిపోయారు. దానికీ ఇప్పుడు జరిగిన సంఘటనకూ సంబంధం వుంది. మంత్రిగారి నియోజకవర్గం, ఆయన గ్రామం చుట్టూ కర్నాటక బోర్డర్ వుంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దానికి ఆయనేం చేస్తారు. బోర్డర్‌లో వుండే వారందరూ ఆ వ్యాపారమే చేస్తున్నారంటే ఎట్లా?

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- వారు అక్కడకు ఎప్పుడు పడితే అప్పుడు పోవచ్చు. అక్కడ స్మగ్లింగ్ జరుగుతోంది. ఇటువంటి వారిని, ఈ రకమైన అండదండలను ఇచ్చే వారిని ప్రభుత్వంలో పెట్టుకుని ఏ విధంగా పరిపాలన సాగిస్తారు? ముఖ్యమంత్రిగారికి ఏ మాత్రం చీము, రక్తం వున్నా, ఈ రాష్ట్ర సంక్షేమం నిజంగా ఆకాంక్షించేవారే అయితే మంత్రిగారి మీద కేసు పెట్టి చర్య తీసుకోవాలి. తన ఎం.ఎల్.ఏ.లు ఎవరెవరు చేస్తున్నారో, వారందరిపైనా కేసులు పెట్టి తప్పకుండా చర్య తీసుకోవాలి. ఈ రోజు లక్ష్మీదేవమ్మగారి పేరు వచ్చింది. వారి పేరు ఎఫ్.ఐ.ఆర్.లో వుంది. వారి ఎం.ఎల్.ఎ.లు మంత్రులపై యాక్షన్ తీసుకోవడం లేదు. వారు ప్రభుత్వాదాయానికి గండి కొట్టి, ప్రజల నోట్లో మట్టి కొట్టి డబ్బులు సంపాదిస్తున్నారు. అటువంటి వారిని సస్పెండ్ చేయాలి.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, I want to bring something to your notice. With regard to zero hour .......... నిన్ననే స్పీకర్‌గారు దయతో ఒక బులెటిన్‌ను మన ముందు పెట్టారు. అందులో Sl.No. (5) says "No allegation of a defamatory or incriminatory nature shall be permitted during zero hour either with or without prior notice." స్పీకర్‌గారు స్పష్టంగా చెప్పినా, బులెటిన్‌ను ఇచ్చినా ఈ సభ పట్ల అగౌరవంగా ప్రవర్తించాలని, లేవనెత్తిన ఎజెండాలో వున్న ప్రతి అంశం రాకూడదనే కుట్ర పన్ని ఈ పని చేస్తున్నారు. వారికి డైరెక్ట్‌గా మీరు డైరెక్షన్ ఇవ్వండి. నిదానం లేకపోతే, మీ అజ్ఞానాన్ని మీ దగ్గరే వుంచుకోండని ఖచ్చితంగా చెప్పవలసిందిగా నేను తమను కోరుతున్నాను.

(తీవ్ర అంతరాయం)

శ్రీ నిమ్మల కిష్టప్ప:- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు దివాకరరెడ్డిగారు అపనింద మోపుతూ సారా పాకెట్లు నా ఇంటి కాంపౌండ్‌లో దొరికాయని చెప్పారు. పత్రికలు వ్రాసాయి, అధికారులు కూడా స్పష్టంగా చెప్పారు. పత్రికలు రోడ్డు మీద దొరికినట్లుగా స్పష్టంగా వ్రాసినా, సభను తప్పుదోవ పట్టించేలా అవి మా ఇంటి కాంపౌండ్‌లోనే దొరికినట్లుగా చెప్పడం మంచిది కాదు. అరక్ తప్పుడు పద్ధతులలో అమ్ముతున్నారు, మీరు ఇమ్మీడియట్‌గా అక్కడకు వచ్చి, ఎంక్వైరీ చేసి ఈ విధంగా అరక్ అమ్మే వారిని, ఎవరైనా సరే, నిర్దాక్షిణ్యంగా కేసులు బుక్ చేయండని నేను చెప్పినట్లుగా అధికారులు ప్రకటనలు ఇచ్చినా కూడా గౌరవ సభ్యులు ఈ విధంగా మాట్లాడడం మంచిది కాదు. అవి నా కాంపౌండ్‌లో పట్టుకొన్నట్లు రుజువు చేస్తే నేను దేనికైనా సిద్ధంగా వున్నాను, వారు సిద్ధంగా వున్నారా అనేది కనుక్కోండి.

(అంతరాయం)

వారి పీరియడ్‌లో వారు కోట్లకు కోట్లు సంపాదించారు. బట్టీలకు బట్టీలు పెట్టి సారాయి అమ్ముకుని సంపాదించుకున్న విషయాన్ని దివాకరరెడ్డిగారు మరచిపోయినట్లున్నారు. మీ వాళ్ళు ఏ ఏ ప్రాంతాలలో పెట్టి ఎన్నెన్ని కోట్లు సంపాదించారో అందరికీ తెలుసు. తెలియకుండా పోలేదు.

(అంతరాయం)

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు:– గౌరవ సభ్యులు ఇ.డి. విషయంలో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారిని నేను అభినందిస్తున్నాను. స్పష్టంగా అటువంటి వాటి మీద చర్య తీసుకోవాలనుకున్నపుడు అవి బయటకు వస్తున్నాయి. అటువంటి వారిని షీల్డ్ చేయాలని, మంత్రులనే మేము అనుకుంటే, ఇవన్నీ బయటకు వచ్చేవే కాదు. ఏదో మేనేజ్ చేసేవారు. అటువంటి వాటి మీద మీరు సలహా డైరెక్ట్‌గా ఇచ్చినా తీసుకుంటాము, వారి మీద కఠినమైన చర్యలు తీసుకుంటాం.

12.40 మ. బంధువులు అయినంత మాత్రాన చెప్పడం అంత మంచిది కాదు. సమాచారాన్ని తెప్పిస్తాను. స్పెసిఫిక్ ఇష్యూగా నోట్ చేసుకొని సరయిన చర్య తీసుకుంటాము.

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– ఎంక్వయిరీ చేయించమనండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అధికారిని పంపించి ఎంక్వయిరీ చేయిస్తారు.

(అంతరాయం)

శ్రీ పి. సారయ్య (పార్కల్):– అధ్యక్షా, అజాంజాహి మిల్లు ...

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఎంక్వయిరీ చేసి సమాచారాన్ని తెప్పిస్తామని అన్నారు కదా ...

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– ఎన్ని రోజులలో రిపోర్ట్ ఇస్తారో చెప్పమనండి.

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు:– జీరో అవర్‌లో ఒక నార్మ్ పెట్టుకున్నాము. ఇష్యూ రైజ్ చేశారు. డిటేల్డ్‌గా కావాలంటే 304 రూపకంగా రమ్మనమనండి. సమాచారాన్ని ఇస్తామన్నాము. బంధువు అని అనడం కాదు. మనందరికి బంధువులు ఉన్నారు. బంధువులు సొంత ఇంట్లోనే వేరే వేరే పార్టీకి సంబంధించిన వారు ఉన్నారు. ఏదయినా అలిగేషన్ స్పెసిఫిక్‌గా ఉంటే చెప్పమనండి. ఇప్పుడు డిటేల్డ్‌గా ఇవ్వడం కాదు. యాక్షన్

తీసుకుంటాము. ఈ విషయానికి సంబంధించి ఎవరు సహకరించినాకూడా, పార్టీ అనేది చూడకుండా చర్య గ్నికొనడం జరుగుతుంది. ఎవరు వచ్చినా ఆగదు.

(అంతరాయం)

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:– అధ్యక్షా, అధ్యక్షా, క్లారిఫికేషన్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– జీరో అవర్‌లో క్లారిఫికేషన్ ఏమిటి?

(అంతరాయం)

ఇక 304 మాట్లాడడానికి సమయం లేదు. జీరో అవర్‌లోనే హౌస్ అడ్జర్న్ చేయమంటే చేస్తాను. ఇది ఏమిటి? నో క్లారిఫికేషన్, ఐ యామ్ సారీ.

(అంతరాయం)

శ్రీ పి. సారయ్య:– గత 63 రోజుల నుండి ....

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– సారయ్యగారు మూడుసార్లు మాట్లాడడానికి నిలబడ్డారు, కూర్చున్నారు. వారిని మాట్లాడనివ్వండి. దివాకరరెడ్డిగారు, మీరు కూర్చోండి. అరగంట వృధా అయింది ....

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:– ఒక్కటే క్లారిఫికేషన్. గతంలో ముఖ్యమంత్రిగారు ఇదే హౌస్‌లో ఫలానా వారికి అరక్‌తో సంబంధం ఉన్నదని కొన్ని పేర్లను ప్రకటించారు. వారి మీద ఈ ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి? కెఏవో-562 లారీని ఇన్స్‌పెక్టర్ చేసి పట్టుకున్నారు. అయితే మంత్రిగారి మేనల్లుడు ఇన్స్‌పెక్టర్‌కి చెప్పి లారీని విడిపించారు. ఆ విషయంలో ఎవరి మీద కేసు పెట్టారు? 5.11.98న మంత్రిగారి మరో అల్లుడిమీద కేసు ఉంది. మొత్తం మూడు కేసుల మీద చెప్పమనండి.

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు:– గౌరవసభ్యులు అడిగినవి నోట్ చేసుకున్నాను. ఏదయినా స్పెసిఫిక్‌గా ఉంటే డిఫరెంట్ ఫార్మ్‌లో రమ్మనమనండి. సెపరేట్‌గా చెబుతాము.

(అంతరాయం)

శ్రీ పి. సారయ్య:– వరంగల్ జిల్లాలో ఉన్న అజాంజాహి మిల్లును పునరుద్ధరించాలని, సదరు కార్మికులంతా మిల్లు పరిరక్షణ కమిటీ పేరుతో ఆందోళనలు జరుపుతున్నారు. రిలే హంగర్ స్ట్రైక్, ప్రదర్శనలు మొదలగునవి జరుపుతున్నారు. 36 మంది బదిలీ కార్మికులు అన్నం లేక చనిపోయారు. ఆ కుటుంబాలు వీధిపాలయ్యాయి. వారికి

ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. ఎన్.టి.సి. ఆధ్వర్యంలో 92లో ఐడిల్ వేజెస్ ఇచ్చారు. వివిధ చోట్ల అలాగే వేశారు. ఇక్కడా ఐడిల్ వేజెస్ ఇవ్వాలని కోరుతున్నాము. 1934లో తెలంగాణాలో 1300 మంది కార్మికులతో స్థాపించబడిన ఈ ఏక్షైక టెక్స్‌టైల్ మిల్లు ఈనాడు 300 మంది కార్మికులతో నడుస్తోంది. ఇది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చిన్నచూపు అని స్పష్టంగా తెలుస్తోంది. దురదృష్టం ఏమిటంటే, వరంగల్ జిల్లాలో రాజకీయ నిరుద్యోగం తీర్చడం కోసం ఈ సమస్యను చాలా మంది ఉపయోగించుకుంటున్నారు. కాంప్రెహెన్సివ్ స్కీమ్‌ని ఎవాల్వ్ చేసి దీనిని నడిపించడానికి రాష్ట్రప్రభుత్వం చర్యలు గైకొనాలని కోరుతున్నాను. ఆ విధంగా తమ ద్వారా ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాను. మిల్లు ప్రారంభించిన రోజులలో బయటి నుండి ప్రత్తి వచ్చి మిల్లు నడిచేది. ఈనాడు వరంగల్ జిల్లాలో ప్రత్తి అపారంగా ఉంది. మిల్లు మూతపడడం దురదృష్టకరం. ఈ విషయాలను దృష్టిలో పెట్టుకొని గౌరవ ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకొని అక్కడున్న ప్రజా సంఘాల, వివిధ పార్టీల, యువశక్తి పోరాటాలను నిలిపివేయాలని కోరుతున్నాను. తక్షణమే చర్య తీసుకోవాలని ప్రభుత్వానికి కోరుతున్నాను.

శ్రీ వి. చంద్రశేఖర్:— వారు చెప్పింది నోట్ చేసుకున్నాను. సంబంధిత శాఖవారితో మాట్లాడి చేస్తాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— ఇప్పుడే ముఖ్యమంత్రిగారు చెప్పారు. అదిలాబాద్‌లో 2,000 మంది గిరిజనులు అతిసార, విషజ్వరం మొదలగు వ్యాధులతో చనిపోతే 250 మంది డాక్టర్లను, 1000 మంది హెల్త్ వర్కర్స్‌ని పోస్ట్‌చేసామని అన్నారు. నిజామాబాద్ జిల్లాలో కామారెడ్డికి 25 కి.మీ.ల దూరంలో ఉన్న గిరిజన తండాలో రెండు వారాలలో విష జ్వరంతో 7 మంది మరణించారు. కొన్ని వందల మంది విష జ్వరంతో జబ్బు పడ్డారు. వారికి ఏ వైద్యమూ లేదు. కేవలం కషాయం వాడుతున్నారు. అక్కడ పరిస్థితి తీవ్రంగా ఉంది. మలేరియా విష జ్వరం రాష్ట్రం అంతటా స్వైరవిహారం చేస్తున్నది. అన్ని జిల్లాల్లో ప్రజలు అవస్థపడుతున్నారు. ఈ విషయంలో వైద్య శాఖవారు తక్షణమే సరయిన వైద్యం అందచేయాలి. ముఖ్యంగా ఈ మరణాలను ఆపాలి. జబ్బులు ఏ విధంగా సోకుతున్నాయో కారణాలు తెలుసుకోవాలి. వాటి నివారణకు చర్యలు తీసుకోవాలి. అతిసార, మెదడువాపు వ్యాధి, విష జ్వరము, మలేరియా మొదలగువాటి వల్ల మొత్తం మీద వేలాది మంది
12.50 మ. చనిపోతున్నారు. ఈ ప్రభుత్వానికి ప్రతి సంవత్సరం ఫలానా కాలంలో ఫలానా వ్యాధులు వస్తాయనీ, వాటికి కావాల్సిన ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాల్సి ఉన్నదనే ధ్యాసే లేకపోవడం హాస్యాస్పదంగా ఉంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అన్ని చర్యలు తీసుకొని వారికి కావాల్సిన వైద్య సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. గిరిజనులు, మంచి నీరు లభించక అనేక ఇబ్బందులకు గురౌతున్నారు. మంత్రిగారు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. జనార్ధన్‌రెడ్డి:— అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ రాఘవరెడ్డి చెప్పిన అంశాలను నోట్ చేసుకొన్నాను. వెంటనే తగిన చర్యలు చేపట్టి వారికి సహాయం చేయడం జరుగుతుంది.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, నేను చెప్పబోయే అంశం ఆర్ అండ్ బి శాఖ మంత్రిగార్కి సంబంధించింది. 31-7-1998న రోడ్ల వెడల్పు పనులలో వంద కోట్ల రూపాయలు దుర్వినియోగం జరుగుతున్నాయని పత్రికా ప్రకటన ద్వారా మేము తెలియ జేయడం జరిగింది. ఈ విషయమై ముఖ్యమంత్రిగారు స్పందించి అధికారులతోనూ, బిల్డర్స్ మరియు కాంట్రాక్టర్స్‌తోనూ చర్చించారు. టెండర్లు ఏ విధంగా ఫోలోఅప్ కావాలో ముఖ్యమంత్రిగారు వివరిస్తూ టెండరు ప్రొసీజరుని సింప్లిఫై చేయమని చెప్పడం జరిగింది. ఎస్.ఎస్.ఆర్. ప్రకారంగా రేట్లను పిలవాలనీ, లోకల్‌గా ఉన్న వార్కి, లేటెస్ట్ ప్లాంటు, మిషినరీ తదితరాలు ఉండాలన్న నిబంధనలను పాటించాల్సినదిగా కూడా ఆయన చెప్పారు. రోడ్ల వెడల్పు పనులు వరల్డ్ బ్యాంకు వారి సహాయంతో చేయడం జరుగుతోంది ఆర్ అండ్ బి అధికార్లు కాంట్రాక్టర్ల టర్నోవరు, ఇన్‌కం ట్యాక్స్ మరియు వారి అనుభవం తదితరాలు పరిగణలోకి తీసుకోకుండా కేవలం నలుగురైదుగురికి అది కూడా అధికార పార్టీకి సంబంధం ఉన్న వారికి మాత్రమే ఆ టెండర్లు ఇప్పించడానికి ప్రయత్నం చేస్తున్నారు. మిగతా వారిని టెండర్లు వేయనీయకుండా అధికార్లు కాంట్రాక్టర్లతో కుమ్మక్కౌతున్నారు. కోట్లాది రూపాయల కుంభకోణాలకు పాల్పడడానికి ప్రయత్నం చేస్తున్నారు. వరల్డ్ బ్యాంకు నుండి 5 కోట్ల రూపాయలో, వెయ్యి కోట్ల రూపాయలో వచ్చినపుడు 20, 30 శాతం ఎక్సెస్‌కి వేసి ఆ నలుగురైదుగురు కాంట్రాక్టర్లు పథకం వేసి ప్రభుత్వ ఖజానాని ఖాళీ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. ముఖ్యమంత్రిగారు టెండరు షెడ్యూల్ ప్రకారంగా నిబంధనలు పాటించి చేయమన్నా వారు పాటించడం లేదు. అధికార్లు ముఖ్యమంత్రిని సంబంధిత శాఖామంత్రిని లెఖ్ఖ చేయకుండా అవినీతికి పాల్పడుతున్నారు. టెండరు షెడ్యూల్స్ ఆర్ అండ్ బి అన్న పేర ఇస్తున్నప్పటికీ బిల్డింగ్స్ కట్టే కాంట్రాక్టర్లను రోడ్లకు సంబంధించిన పనులు చేయనియడం లేదు. ఇది సరైన పద్ధతి కాదు. పి.డబ్ల్యు.డి.లో రిజిస్టర్ చేసుకొని కార్పొరేషన్స్‌లో కానీ, పంచాయితీల్లో కాని వారు రీ రిజిస్టర్స్ చేసుకొని పనులు చేసుకొనే అవకాశం ఉంది. ప్రభుత్వం వారి హక్కులను కాలరాచే ప్రయత్నం చేస్తోంది. 24-10-98 నాడు 67 కోట్ల 30 లక్షల రూపాయల టెండర్స్‌ని పిలవడం జరిగింది. దీని ఆఖరు తేదీ 3-12-98 వరకు పెట్టారు. 22-10-1998న దాదాపు 19 కోట్ల 7 లక్షల రూపాయల టెండర్లను పిలవడం జరిగింది. దీనికి 21-11-1998 వరకు మాత్రమే చివరి తేదీగా ఉంది. ప్రస్తుతం శాసనసభా సమావేశాలు జరుగుతున్నాయి కాబట్టి నేను చెప్పిన విషయాలన్నింటినీ పరిశీలించి టెండర్లను వెంటనే నిలుపు చేయండి. కాంట్రాక్టర్లవద్ద లేటెస్ట్ ఇక్విప్‌మెంట్ ఉన్న వారికే అవకాశాలు ఇవ్వండి. ఎలక్ట్రానిక్ పరికరాలు, హాట్ మిక్సింగ్ తదితరాలు ఉన్న వారికి మాత్రమే అవకాశాలు ఇవ్వాలని కోరుతున్నాను. మంత్రిగారు వెంటనే స్పందించి టెండర్లను నిలుపు చేయాలని మరీ మరీ కోరుతున్నాను.

శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి:- గౌరవ సభ్యులు శ్రీ బాల్‌రెడ్డి చెప్పిన అంశం నోట్ చేసుకొన్నాను. వారి రిప్రజెంటేషన్ తీసుకొని తప్పకుండా చర్యలు తీసుకొంటాను.

شری محمد امان اللہ خان: ـــ پرانے شہر کی ترقی کیلئے قلی قطب شاہ اربن ڈیولپمنٹ اتھارٹی قائم کیا گیا تھا اس ادارہ کو قائم کرنے والے مسٹر انجیا صاحب تھے جب این ٹی راما راؤ صاحب

چیف منسٹر تھے انھوں نے اس ادارہ کو ۷ کروڑ روپئے فنڈ دیئے تھے لیکن اس ادارہ کو دو سال سے کوئی فنڈ جاری نہیں کیا جارہا ہے ۔ اسکی وجہ سے اولڈ سٹی میں کوئی کام نہیں ہورہے ہیں ۔ چیف منسٹر صاحب شہر حیدرآباد کو ترقی دینا چاہتے ہیں اور ہائی ٹیک کی بات کرتے ہیں ۔ اس ادارہ کو کوئی فنڈ جاری نہیں کررہے ہیں ۔ چارمینار سے شاہ علی بنڈہ تک کی سڑک کی توسیع کا کام ۱۹۸۶ء سے ہورہا ہے لیکن آج تک وہ کام مکمل نہیں ہوسکا ۔ کیا حکومت اس ادارہ کو ختم کردینا چاہتی ہے ۔ آپ کھل کر کیوں نہیں کہتے ۔ آپ کی پالیسی کیا ہے عوام کے سامنے آجائیگی ۔ ادارہ میں کوئی فنڈ نہیں ہے کوئی اڈمنسٹریٹر نہیں ہے ۔ ساؤتھ میونسپل کارپوریشن کے اڈیشنل کمشنر کو اسکا انچارج بنایا گیا ہے ۔

شری ٹی دیویندر گوڑ :۔ امان اللہ خان صاحب نے جو کچھ کہا ہے وہ بالکل صحیح ہے ۔ میں اس چیز کو چیف منسٹر اور متعلقہ منسٹر کے علم میں لاؤنگا ۔

شری محمد امان اللہ خان :۔ چیف منسٹر کے علم میں یہ بات لانیکے بعد آپکو چاہئیے کہ آپ جو کچھ کارروائی کررہے ہیں ایوان کے علم میں لائیں ۔

مسٹر ڈپٹی اسپیکر :۔ چیف منسٹر صاحب کے علم میں لادینگے کہکر آپکو تیقن دے رہے ہیں ۔ اب آپ بیٹھ جائیے ۔

شری محمد امان اللہ خان :۔ ریونیو منسٹر یہ بات کہہ رہے ہیں کہ میں نے جو کچھ کہا ہے اسکو چیف منسٹر کے علم میں لادینگے لیکن اسکا جواب کون دینگے ۔

مسٹر ڈپٹی اسپیکر :۔ آپ نے جو کچھ کہا ہے میں خود چیف منسٹر اور متعلقہ منسٹر کے علم میں لاؤنگا ۔ وہ ضرور اس پر کارروائی کرینگے ۔

شری محمد امان اللہ خان :۔ میں چیف منسٹر صاحب سے درخواست کرتا ہوں کہ وہ قلی قطب شاہ کو جلد سے جلد گرانٹ منظور کریں تاکہ اولڈ سٹی میں کام ہوسکیں ۔

شری ٹی دیویندر گوڑ :۔ میں آپ کی بات کو نوٹ کرلیا ہوں ۔ آپ کی بات کو چیف منسٹر تک پہنچاؤنگا ۔

1.00 మ. Sri Asaduddin Owaisi (Charminar):- Sir, this issue pertains to issuance of ration cards. A new system has been introduced. The ration card holders will have to first collect coupons to obtain kerosene. The person in whose name the ration card is issued has to go and collect coupons for obtaining kerosene. No family member of that person is allowed to obtain coupons. The people who obtain kerosene on ration cards are from the lower strat of the society. The previous system was, either of the family members used to go and procure ration-kerosene. I want to know why the Government

has introduced this system. Moreover, this system is burden some to women-folk. They have to stand nearly three to four hours. There are many people who have to go for their day's work or business. They are denied kerosene on ration cards.

Secondly, no ration card is being issued to those who are in need of them. What is the reason for this? If you don't want to give white card on the recommendation of the World Bank, atleast you give pink card after identifying the genuine people. The Government should direct the concerned Chief Rationing Officer and ASOs to issue the pink cards.

Sri P. Ashok Gajapathi Raju:- His suggestion has been noted.

Sri Asaduddin Owaisi:- Sir, he just says 'noted'. There are a lot of people suffering. Atleast some sort of answers ought to have come from them.

Mr. Deputy Speaker:- Concerned Minister is not available.

Sri Asaduddin Owaisi:- Atleast you give directions.

Sri P. Ashok Gajapathi Raju:- It has nothing to do with the concerned Minister. I have noted whatever he had said.

Sri Asaduddin Owaisi:- You give a ruling. Let the Minister become available during Zero Hour. Only three minutes are allowed for Member. Let the Minister be available. What is the point in raising the issue during Zero Hour in his absence?

## అర్జీల సమర్పణ

శ్రీ కె. రమేష్‌బాబు (మైలవరం):- అధ్యక్షా, తాడేపల్లి నియోజకవర్గంలో మునిసిపల్ ఏరియాలోనూ, అలాగే రూరల్ మండల పరిధిలోనూ ఏర్ ఫీల్డ్ ల్యాండ్ వందలాది ఎకరాలు వుంది. సుమారు 600 ఎకరాల భూమి వుంది. అయితే అందులోని 200 ఎకరాల మునిసిపల్ ఏరియాలోని భూమిలో వేలాది గృహాలు నిర్మించుకుని దాదాపు 20 సంవత్సరాల పైబడి ప్రజలు వుంటున్నారు. సెంట్రల్ గవర్నమెంట్‌వారు స్టేట్ గవర్నమెంటును ఆ

భూమిని నార్మల్ రేటుకు తీసుకోమని అంటున్నారు. ప్రజలు నార్మల్ రేట్ ఇస్తాము అంటున్నారు. ముఖ్యంగా నేను కోరేది ఏమంటే, ఈ ప్రభుత్వం ఇంకొక చోట భూమిని యివ్వడానికి, ల్యాండును కొనడానికి లక్షలాది రూపాయలు ఇస్తున్నది. మరి ఇక్కడ వీరు లెస్ ప్రైస్‌కి యిస్తున్నారు. ముఖ్యంగా 200 ఎకరాల భూమి ఇది. కనుక దీనిని ఇక్కడ నివాసం వుంటున్నవారికి ఇప్పించాలి. ప్రభుత్వం ఈ భూమిని కొని వారికి పట్టాలు యిప్పించవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– రెవిన్యూ మినిస్టర్‌గార్రూ రిప్రజెంటేషన్ తీసుకుని ఫాలో అప్ చేయండి.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:– గౌరవ సభ్యులు చెప్పింది పరిశీలనలో వుంది. తప్పకుండా దీనిని చేస్తాము.

శ్రీ పి. బ్రహ్మయ్య (రాజంపేట్):– అధ్యక్షా, ఈ మధ్య కడప జిల్లాలో వచ్చిన వరదలవల్ల సోమశిలప్రాజెక్టుమునక ప్రాంతాలైనటువంటి 306, 307 కాంటూర్స్ లో లెవెల్‌లో వున్నటువంటి గ్రామాలలో నీరు రావడం వల్ల, పొలాలకు, గ్రామాలకు ప్రమాదం ఏర్పడింది. దీనివల్ల ఇక్కడి మూడు గ్రామాలకు కమ్యూనికేషన్స్ కట్ అయిపోయాయి. ముఖ్యంగా నందలూరు మండలంలోని రామాంబాపురానికి కమ్యూనికేషన్స్ కట్ అయి దాదాపు 15 రోజులు అయింది. ఇప్పటికి కూడా కమ్యూనికేషన్స్ లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అలాగే గోపవరం మండలంలోని రేకలగుంట, హరిజనవాడ, అరుందతి వాడ వాళ్ళు కూడా కమ్యూనికేషన్ సౌకర్యాలు లేక చాలా ఇబ్బందులుపడుతున్నారు. అలాగే వంటిమిట్ట మండలంలోని కొడమలూరు గ్రామంలో కూడా పూర్తిగా కమ్యూనికేషన్స్ కట్ అయినాయి. ఆ ఊరి రామాలయం ముందు నీరు నిల్వ ఏర్పడింది. ఈ గ్రామంలో ఇప్పటికే రెండుసార్లు డి మరియు డి.డి పబ్లిష్ చేసారు. తరువాత కూడా అవార్డ్‌పాస్ కాక కొన్ని కారణాలవల్ల ల్యాప్స్ అయినందువల్ల కొంత, ఇంజనీర్ల వారి నిర్లిప్తత, నిర్లక్ష్యం వల్ల ఈ మూడు గ్రామాలలోనూ కమ్యూనికేషన్స్ లేక ప్రజలు చాలా యిబ్బందులు పడుతున్నారు. వెంటనే ఈ గ్రామాల వారికి పునరావాసం ఏర్పాటు చేయాలి. ఇదివరలో ఈ సోమశిల ప్రాజెక్టు క్రింది 78 గ్రామాలకు పునరావాసం ఏర్పాటు చేయబడేది. దానిని తీసి వేసినట్లుగా జిల్లా కలెక్టరు అన్నారు. ఈ మధ్య చేసిన చెయ్యేరు ప్రాజెక్టు ప్రాంతంలోనే పునరావాసం కల్పిస్తున్నారు. మరి ఎక్కువ గ్రామాలు మునక ప్రాంతాలుగా మారే ఈ సోమశిల ప్రాజెక్టులోని 78 గ్రామాలకు పునరావాస సౌకర్యాలు కల్పించవలసిందిగాను, కమ్యూనికేషన్ సౌకర్యాలు కల్పించవలసిందిగానూ తమ ద్వారా కోరుతున్నాను. గౌరవ మంత్రిగారి వద్దనే సంబంధిత ఫైలు వుంది. కనుక వారు ఈ సమస్యను పరిష్కరించాలి. ఇంజనీరింగ్, రెవిన్యూ డిపార్టుమెంట్స్ మధ్య వచ్చిన సమస్య లకు క్లారిఫికేషన్స్‌ను స్పెషల్ కలెక్టరుగారు అడిగారు. కనుక అధికారులు వారికి ఆ క్లారిఫికేషన్స్‌ను అందజేసి ఆయా గ్రామాల సమస్యలను పరిష్కరించి, ప్రజలను ఆదుకోవాలని కోరుతున్నాను.

(పిటీషన్‌ను గౌరవ ఉప సభాపతికి అందజేశారు)

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- తప్పకుండా సమస్యను పరిష్కరిస్తాము. ఇది కొద్దిగా కాంప్లికేటెడ్ ఇష్యూ. అయినప్పటికీ దీనిని తప్పకుండా పరిశీలించి పరిష్కరిస్తాము.

శ్రీ వై. కిష్టారెడ్డి (కల్వకుర్తి):- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు, మంత్రిగారు ఇచ్చిన హామీలను అమలుపరచాలని, తద్వారా రోగులను కాపాడాలని తమ ద్వారా వినయపూర్వకంగా విజ్ఞప్తిచేస్తున్నాను. ఆమనగల్ పట్టణం నాలుగు మండలాలకు కేంద్రం. మొదటి నుంచి ఇక్కడ హాస్పటల్‌లో చాలా బాగా చికిత్స దొరుకుతూ వుండేది. అందువల్ల కల్వకుర్తి, షాద్‌నగర్, ఇబ్రహీంపట్నం, ప్రాంతాల ప్రజలంతా కూడా చికిత్స నిమిత్తం ఇక్కడకు వచ్చేవారు. గత రెండు మూడు సంవత్సరాలుగా ఇక్కడ డాక్టర్స్, ఇతర సిబ్బందిలేక చికిత్స సరిగా దొరకక ఇక్కడ రోగులు చనిపోయిన సంఘటనలు వున్నాయి. ఈ మధ్య ఈ సందర్భంగా ఆ హాస్పటల్‌కు సందర్శించిన గౌరవ ముఖ్యమంత్రిగారు అక్కడి వారికి తగు ఆదేశాలు యివ్వడం జరిగింది. మొన్న దసరా పండుగ సందర్భంగా ఈ హాస్పటల్‌కు వచ్చిన ఒక నిరుపేద గర్భవతి ప్రసవానికని ఇక్కడకు వచ్చి చికిత్స దొరకక చనిపోవడం జరిగింది. అలాగే పాము కరచిన ఒక వ్యక్తికూడా చనిపోవడం జరిగింది. ఆ సందర్భంగా ముఖ్యమంత్రిగారు అక్కడ డాక్టర్స్‌ను, ఇతర సిబ్బందిని వేసి సరైన చికిత్స జరిగే విధంగా ఆదేశాలు ఇచ్చారు. సంబంధిత మంత్రిగారు కూడా ఈ విషయంలో తగు శ్రద్ధ వహించవలసిందిగా కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారు ఇక్కడ చనిపోయిన వారికి ఒక్కొకరికి లక్షరూపాయల వంతున ఎక్స్‌గ్రేషియాను ప్రకటించారు. వెంటనే ఆ డబ్బును సంబంధిత బాధిత కుటుంబాల వారికి యిప్పించవలసిందిగా వినయపూర్వకంగా కోరుతూ, తమ ద్వారా విజ్ఞాపన పంపుతున్నాను.

(పిటిషన్‌ను గౌరవ ఉప సభాపతికి అందచేసారు)

డా. ఎన్. జనార్ధన్‌రెడ్డి:- గౌరవ సభ్యులు చెప్పినది నోట్ చేసుకున్నాను. ఇప్పుడు అక్కడ ముగ్గురు డాక్టర్స్‌ను పోస్టుచేశాము. ప్రకటించబడిన ఎక్స్‌గ్రేషియా కూడా వెంటనే రిలీజ్ చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ కె. సుబ్బరాజు:- అధ్యక్షా, ఇది వికలాంగులకు సంబంధించిన పిటీషను. విజయవాడ నగరంలో వున్నటువంటి వికలాంగులు దాదాపు విజయవాడకు 100 కిలో మీటర్ల దూరంలోవున్న మచిలీపట్నానికి వెళ్ళి హాస్పటల్ నుండి సర్టిఫికేట్‌ను పొందవలసి వున్నది. అలాకాకుండా, వారి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని విజయవాడలోని వికలాంగులు అక్కడి హాస్పటల్ నుండే ఈ వికలాంగుల సర్టిఫికేట్‌ను పొందే విధంగా ఏర్పాట్లు చేయవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

(పిటిషనును గౌరవ ఉపసభాపతికి అందజేయడం జరిగింది)

శ్రీ డి. చినమల్లయ్య:- అధ్యక్షా, గీతకార్మికుల సమస్యా పరిష్కారం కొరకు రాష్ట్రంలోని గీత కార్మికులంతా మొన్న 5వ తేదీన కరీంనగర్ జిల్లా నుంచి మన నగరానికి వచ్చారు. వారు ఎక్సైజ్ కమీషనర్‌గారికి ఆ రోజు మంత్రిగారు లేరు, ఈ రోజు మంత్రిగారు వున్నారు - ఒక మెమోరాండం యిచ్చారు. ఈ రోజు వారు అనేక సమస్యలను ఎదుర్కొనవలసి వస్తున్నది. వీరు గీయకుండా కఫత్‌కు వున్నటువంటి చెట్లను కూడా రఖాలు కట్టమని అధికారులు వారిని నిర్బంధిస్తున్నారు. 75 శాతం వసూలు కూడా చేస్తున్నారు. ఆ డబ్బు యివ్వకపోతే మామూను తీసుకోనివ్వమంటున్నారు. ఇంతకుముందు ఎక్స్‌గ్రేషియా యిచ్చేవారు. ఇంకా 324 మందికి ఎక్స్‌గ్రేషియా ఆ జిల్లాలో దాదాపు 40 లక్షల రూపాయలు యివ్వవలసి వుంది. 3 సంవత్సరాల నుంచి యిస్తామని అంటున్నారు. ఇప్పటి వరకు యివ్వలేదు. అవన్నీ పెండింగులో వున్నాయి. అలాగే హత్యామాలిక్యాలపైన రైతులకు, ఈ గీత కార్మికులకు లేనిపోని తగాదాలు అవుతున్నాయి. 100, 50 గ్రామాలలో ఈ విషయమై బాయ్‌కాట్స్ కూడా జరిగాయి. ప్రభుత్వమే ఈ విషయమై తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. ఇందులో ఇంకా 5, 6 పాయింట్లు వున్నాయి. వాటికి సంబంధించి రిప్రెజెంటేషన్స్ యిచ్చారు. వాటిని గమనించి వారికి తగు న్యాయం చేయవలసిందిగా కోరుతున్నాను.

(పిటిషన్‌ను గౌరవ ఉప సభాపతికి అందజేయడం జరిగింది)

### 304వ నియమము క్రింది ప్రస్తావించబడిన అంశము : ఖమ్మం జిల్లా, మర్లకుంటలో దీ. 13-10-1998 వ తేదీన జరిగిన విందులో అంతరించుపోవు ప్రమాదంగల వన్యప్రాణుల మాంసము వడ్డన గురించి

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, ఇది అతి ముఖ్యమైన 304. ముఖ్యంగా అది ఖమ్మం జిల్లాకు మాత్రమే సంబంధించిన విషయం కాదు. మన రాష్ట్రానికే కాకుండా, దేశానికి, ప్రపంచమంతా, ప్రపంచ మీడియా, ప్రజలంతా ఈ విషయమై తమ బాధను తెలియజేస్తున్నారు. ముఖ్యంగా దీనిపైన మన రాష్ట్రంలోనూ, దేశంలోనూ ఈ విషయంలో అంటే వన్య మృగాల ప్రాణాలు తీయడం అన్నది చాలా విచారకరమైనదని బాధను వ్యక్తం చేస్తున్నారు.

1.10 ము. ఈ నేరం కూడా ఎవరు చేశారంటే ఎవరైతే చట్టాలను రక్షిస్తారో వాళ్ళే భక్షకులుగా మారిపోయారని నేను మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. ఈ 304 పై చర్చ జరిగేటప్పుడు ముఖ్యమంత్రిగారు ఉంటే బాగుంటుందని అనుకొన్నాము, కాని ముఖ్యమంత్రిగారు లేరు ఈ విషయం రాజకీయం చేయడం కోసమో లేకపోతే దీనితో సంబంధం ఉన్న రాజకీయ నాయకులను బయట పెట్టడమో కాదు. ప్రభుత్వం ఇచ్చిన స్టేటుమెంటులోనే వాళ్ళు వ్రాయడం జరిగింది. 13-10-1998 తేదీన ఒక విందును

ఏర్పాట్లు చేసినట్లు, సుమారు 22-10-1998 తేదీనాటి స్థానిక తెలుగు వార్తాపత్రికలలోను ఈ వార్త వచ్చిందని చెప్పడం జరిగింది. అటు తరువాత 6-11-1998 తేదీ నుండి ఆంగ్ల పత్రికలలోనూ కొన్ని వార్తలు వచ్చాయని వాళ్ళే వ్రాయడం జరిగింది. మేము రాజకీయం చేస్తున్నామనో లేకపోతే రాజకీయ నాయకుల మీద దుమ్మెత్తిపోస్తున్నామనో కాదు. ప్రెస్‌లో వచ్చిన సంఘటనలు ప్రజల దృష్టికి తేవాలనే ఉద్దేశ్యంతో మా పార్టీ తరఫున మేము టేకప్ చేయడం జరిగిందని నేను మీ దృష్టికి తీసుకొనివస్తున్నాను. ముఖ్యంగా వెంసూరు మండలంలో జరిగిన బహిరంగసభలో, బేతుపల్లివరద కాలువకు ఎన్.టి.ఆర్. కెనాల్ అని నామకరణం చేయాలని .....

(అంతరాయం)

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు (పుత్తూరు):- అధ్యక్షా, లోకసభ స్పీకర్, మంత్రులు ఉన్నారు. ఈ చర్చ జరిగేటప్పుడు ముఖ్యమంత్రిగారు లేకుండా ఎట్లా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఫారెస్టు మంత్రిగారు ఉన్నారు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, ఈ చర్చ జరిగేటప్పుడు ముఖ్యమంత్రిగారు ఉండాలి ముఖ్యమంత్రిగారిని రమ్మని చెప్పండి.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అన్ని విషయాలకు ముఖ్యమంత్రిగారు కావాలి అంటే ఎట్లా, మంత్రులందరిది కలెక్టివ్ రెస్పాన్సుబిలిటీ. మీరు మాట్లాడండి.

(అంతరాయం)

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- అధ్యక్షా 5 గురు మంత్రులు ఉన్నారు. ముఖ్యమంత్రిగారిని రమ్మని చెప్పండి. ఒక మంత్రి ఇంకో మంత్రి మీద యాక్షన్ తీసుకొంటారా?

(అంతరాయం)

(గౌరవ సభాపతి అధ్యక్షస్థానం వహించారు)

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, మంత్రుల ఇన్‌స్ట్రిక్షన్స్‌పై వన్య మృగాలను వేటాడి వారికి భోజనం పెట్టడం జరిగింది· మంత్రుల మీద చార్జ్ పెట్టడం జరిగింది· లోకసభ స్పీకర్ ఉన్నారు· 5 గురు మంత్రులు ఉన్నారు·

(అంతరాయం)

Mr. Speaker:- The Government is there to reply. You cannot discuss about the non-members in the House. You please initiate discussion. The Government is ready to reply.

(Interruptions)

This is not correct. You please discuss on it.

(Interruptions)

Please don't waste the time of the House.

Sri K. Laxminarayana:- The C.M. must be here.

Mr. Speaker:- Why is C.M. required? The concerned Minister for Forest is prepared to give reply. You please initiate the debate.

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, ఇది చాలా ప్రాముఖ్యత గల క్వొశ్చన్· ఇది రాష్ట్రం, జాతికి సంబంధించిన విషయం· 5 గురు మంత్రుల ఇన్‌వాల్వ్‌మెంటు ఉన్నది· రాష్ట్రం మునిగిపోతుంటే వాళ్ళు అందరూ ఎక్కడ ఉన్నారో గమనించవలసిన విషయం బాధ్యతగల మంత్రులు ఆ సమయాన ఇక్కడ లేకుండా ఎక్కడ ఉన్నారు వీళ్ళు?

Mr. Speaker:- Your point is well taken.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అధ్యక్షా, దీనికి సంబంధించిన వ్యవహారంలో 5 గురు క్యాబినెట్ మంత్రులు ఉన్నారని ఒక అభిప్రాయం· ఇప్పుడు ఫారెస్టు మినిస్టర్ స్టేటు మినిస్టర్‌గా ఉన్నారు· It is an allegation against five Cabinet Ministers. మీరు ఏమి చర్య తీసుకోబోతున్నారు? I am not going into the

merits and demerits of the case. Of course, we cannot give direction to the Hon'ble Chief Minister. But It is better in the interest of the public, in the interest of the Government and in the interest of the Assembly కొంచెము గౌరవంగా వుండే వారు సమాధానం చెబితే బాగుంటుదని అభిప్రాయం మాలో ఉన్నది. ముఖ్యమంత్రిగారు ఉంటే మంచిది. ముఖ్యమంత్రిగారిని పిలిపించవలసిందిగా మేము కోరుతున్నాము. ఆఖరిగా ఫారెస్టు మంత్రిగారిచే రిప్లై యిప్పించడం మంచిది కాదని తమ దృష్టికి తీసుకొని వస్తున్నాను. We request you to give a direction to the Chief Minister to come to the House.

Sri P. Ashoka Gajapathi Raju:- Since they started the debate, suddenly, the breaks came on. I don't interfere in anything. Sir, here in this matter, a case is registered in the Court and there are two Public Interest Litigations filed in the High Court. In a way, the matter is subjudice. I don't say that a discussion on this should be debarred. That means, there should be some restraint, because each institution is expected to respect another. Besides that, an enquiry by the Government of Andhra Pradesh and also an enquiry by the Government of India is going on. My suggestion is that if anybody has any proof, I request them to give to the enquiring authorities and help them. We are adequate enough to answer to the points they raise. We will reply to the full satisfaction of a logical person.

Sri Kanna Lakshminarayana:- We are not convinced.

Mr. Speaker:- It is left to the Government as to who has to answer to the point on the Floor of the House. Why do you bother.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- అధ్యక్షా, 5 గురు మంత్రులు ఉన్నారు. వాళ్ల క్రింద పనిచేసే అధికారులచేత ఎంక్వైరీ చేయించుకొంటున్నారు. సిగ్గుగా లేదు? శ్రీ కె.ఇ. ప్రభాకర్ 5 గురు మంత్రులకు వ్యతిరేకంగా ఏమీ సమాధానం చెబుతారు.

Mr. Speaker:- I am sorry. Let it be. Why do you bother?

(Interruptions)

The Government has the collective responsibility to reply.

(Interruptions)

Why do you waste the time of the House?

Sri Kanna Laxminarayana:- Is it not wasting the time of the House?

Mr. Speaker:- The Government is collectively responsible. Earlier, you were also a Minister in the Government.

Sri Kanna Laxminarayana:- I agree with you. It is an allegation against the Cabinet Ministers.

Mr. Speaker:- For that the Minister for Forest is ready to answer you.

(Interruptions)

1·20 మ· శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- ఇది ఇంటర్నేషనల్ సబ్జెక్ట్ సర్· మీరు ప్రతిదానికీ టైమ్‌కు ముడిపెడుతూ పోతే ఎట్లా?

మిస్టర్ స్పీకర్:- టైమ్ లిమిట్ పెట్టుకోకుండా మనం ఎట్లా చేస్తాము?

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- రాష్ట్రంలో ఇటువంటి సంఘటన ఎప్పుడూ జరగలేదు· ముఖ్యమంత్రిగారిని పిలిపించండి·

Mr. Speaker:- As per the rules if any subject is posted in favour of any particular Minister and if he is not here, we can ask him to be present in the House. But, here the subject is confined to the Forest Minister who can reply:

Sri Kanna Laxminarayana:- It is in the normal course of business, but here the subject is different. It assumed importance.

Mr. Speaker:- Whatever may be the subject, the Forest Minister is ready to give answer.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- ఆన్సర్ ఆల్‌రెడీ ఇక్కడ ఇచ్చారు.

Mr. Speaker:- If that is the case, a debate is not at all required.

(Interruptions)

I have already made it clear. The minister is ready to reply. You please initiate the debate. If you are not satisfied with his reply.....

శ్రీ ఎమ్. కోదండరెడ్డి:- సర్, తమరికి ఒక విజ్ఞప్తి. తమరు నిన్న చెప్పిన తరువాత మేము ఈ అంశాన్ని 304 క్రింద రెయిజ్ చేశాము. ఇది ఇంటర్నేషనల్ ఇస్యూ అయిపోయింది. దీనిపై అనేకమందిలో అనుమానాలు ఉన్నాయి. దీనిపై మేము హైదరాబాదులోనే కూర్చుని సమాచారం తెప్పించుకుని మాట్లాడడం లేదు. సి.ఎల్.పి. పక్షాన జనార్ధన్‌రెడ్డిగారి నేతృత్వంలో మేము అక్కడకు వెళ్ళి పరిశీలించి వచ్చిన తరువాత శాసనసభలో ప్రస్తావన చేస్తున్నాము కాని ఇది రాజకీయం చేయాలనే ఉద్దేశ్యం మాకు లేదు. ఇందులో ప్రధానంగా కేబినెట్ మినిస్టర్స్ ఇన్‌వాల్వ్ అయి ఉన్నారు. అందువల్ల ఏదైనా చర్య తీసుకోవాలన్నా, ప్రభుత్వపరంగా ఏమి చేయబోతున్నాము అనేది చెప్పాలన్నా ముఖ్యమంత్రిగారి వల్ల అవుతుంది తప్పితే అధికారుల నివేదికలవల్ల న్యాయం జరగదు. ఏదైనా ముఖ్యమంత్రిగారు ఈ సభలో ఉండి సమాధానం చెబితే మంచిది.

మిస్టర్ స్పీకర్:- తరువాత వచ్చి చెబుతారు. Why do you entertain doubts?

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- ఈ రోజు అంసెబ్లీలో ఈ ఇస్యూపై చర్చ జరుగుతోందని ప్రెస్‌లో ఎన్ని ప్రశ్నలు వచ్చాయో చూడండి.

(ఇంగ్లీషు పేపర్ సభకు చూపించారు)

Mr. Speaker:- Why do you express doubts. The Forest Minister is prepared to give reply. You have talked about 39 issues in the yesterday's BAC meeting. Let some of them be completed.

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు:- అధ్యక్షా .....

(అంతరాయం)

Mr. Speaker:- Mr. Muddu Krishnama Naidu garu, earlier you were also a Minister in the Government. There was not even a single incident of summoning the Chief Minister. You are entitled to debate. You start debate on it.

Sri Kanna Laxminarayana:- The Chief Minister should be in the House, Sir.

Mr. Speaker:- The subject is posted in favour of the Forest Minister.

(Interruptions)

I am sorry, You are wasting the time of the House.

(Interruptions)

Then I will take up the issue of cyclone for discussion.

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు:- సి.ఎమ్.ను రమ్మని చెప్పండి సర్.

Mr. Speaker:- If you are not satisfied with the reply of the Forest Minister, then we can decide.

(Interruptions)

This is not correct. How many days do you want to prolong it. This is not in favour of Chief Minister. It is in favour of the Forest Minister.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- మంత్రులే ఇట్లా చేస్తే ఎట్లా సర్? నోరులేని జీవులను చంపి మంత్రులు తిన్నారు కదా సర్.

Mr. Speaker:- When business is posted in favour of Forest Minister, he will answer it.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- సర్, క్లీన్ అండ్ గ్రీన్‌కు కోట్లాది రూపాయలు ఇస్తామని అంటున్నారు. వన్య మృగాలను ఇక్కడ మంత్రులు క్లీన్ చేయడం జరుగుతోంది. అయిదుగురు కేబినేట్ మినిస్టర్స్, పార్లమెంట్ స్పీకర్ ఇందులో ఇన్‌వాల్వ్ అయి ఉన్నట్లుంది కాబట్టి ముఖ్యమంత్రిగారు సభలో ఉండి విని సరైన జవాబు చెబితే బాగుంటుంది. ముఖ్యమంత్రిగారిని పిలువమంటున్నాము.

Mr. Speaker:- You are permitted to speak, but please see that the name of the Speaker of Lok Sabha is not mentioned. It is not good to mention his name here. Let us have some constraints.

Sri Kanna Laxminarayana:- We are confining to it.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- వారు పోయ్యారా, లేదా అనేది వారికే వదిలేస్తాము. వారి పేరు ఎత్తాలని కాదు. ముఖ్యమంత్రిగారు ఉంటే బాగుంటుంది. ముఖ్యమంత్రిగారికి నైతిక బాధ్యత ఉండాలి. కాని ఆయనకు ఆ బాధ్యత లేదు. అట్లయితే ప్రభుత్వం ద్వారా ఎవరికి ఏమి చేయగలుగుతాము? దీనిని సి.ఎమ్.గారి విజ్ఞతకే వదిలేస్తున్నాము. అధ్యక్షా, తుమ్మల నాగేశ్వరరావుగారు మూడు సంవత్సరాలు మినిస్టర్‌గా పూర్తిచేసిన సందర్భంగా ఖమ్మం జిల్లాలోనే కొన్ని కోట్ల రూపాయల అడ్వర్‌టైజ్‌మెంట్ ఇప్పుకోవడం జరిగింది. అధ్యక్షా, ప్రజలతో, చివరకు షైన్ షాపు డీలర్స్‌ను కూడా వదలకుండా, ఖమ్మం జిల్లాలోని షైన్ షాప్ డీలర్స్ అందరితో, అఫీషియల్స్‌తో అందరితో మూడు సంవత్సరాలు ఈయన మంత్రిగా పూర్తిచేసిన సందర్భంగా భారీవర్షములు పడుతున్నా పట్టించుకోకుండా ఈ కార్యక్రమం ఏర్పాటు చేసుకోవటం జరిగింది. మూడు సంవత్సరాలు పూర్తి చేసిన

సందర్భంగా ఇటువంటి బుక్స్ కూడా ప్రింట్ వేయటం జరిగింది· (ఈ సందర్భంగా 13·10·98 మంగళవారం, వార్త పత్రికయందు వచ్చిన ప్రత్యేక అనుబంధ పుస్తకమును సభకు శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి చూపించడం జరిగింది·) ఏ అధికారిని ఎంక్వయిరీ చేయమని వేశారో ఆ అధికారే, ఆ డిపార్టుమెంట్ వారే ఆయనకు అడ్వర్టయిజ్‌మెంట్ ఇవ్వటం జరిగింది (ఈ సందర్భంగా వారు పై పుస్తకంలో ప్రచురించబడిన ఈ క్రింది అంశాన్ని పుస్తకం నుండి చదివారు) వన సంరక్షణ ఉద్యమం – రాష్ట్ర ప్రగతికి సోపానం· అటవీశాఖ సత్తుపల్లి సబ్‌డివిజన్ పరిధిలోగల లంకపల్లి రేంజ్ పరిధిలో ప్రపంచ బ్యాంక్ ఉపాధి హామీ పథకం నిధులతో, 9,000 హెక్టార్ల విస్తీర్ణంలో ఉమ్మడి అటవీ యాజమాన్య ఆధ్వర్యంలో 34వ వన సంరక్షణ సమితిలను ఏర్పాటు చేయబన్నైనది· ఈ అడ్వర్టయిజ్‌మెంట్ ఇచ్చినవారు ఎస్·బి·ఎస్· మిశ్రా, కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్, ఖమ్మం, ఎస్· బాలకృష్ణ, డి·ఎఫ్·ఓ·, ఖమ్మం, రామన్‌గౌడ్, సబ్ డి·ఎఫ్·ఓ·, సత్తుపల్లి, వి· రాములు, ఫారెస్టర్, యాతాలకుంట, విద్యాసాగర్, ఫారెస్టర్, రుద్రాక్షపల్లి మొదలైన వారు అడ్వర్టయిజ్‌మెంట్ ఇవ్వటం జరిగింది· నేను మీ ద్వారా మనవిచేసేది ఏమంటే వేంసూరు మండలంలో 13వ తేది విందు ఏర్పాటుచేయడం జరిగింది· 13వ తేదీన రాష్ట్రంలో భారీ వర్షాలు పడుతూ ప్రజలంతా ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని మేము బ్రతుకుతామా, చస్తామా అనే ఉద్దేశ్యంతో భయపడుతుంటే, గుడిసెలు కూలిపోతుంటే, వరదలకు చెట్లు కూలిపోతుంటే పట్టించుకున్నవారు లేదు· రాష్ట్రంలో భారీ వర్షాలు పడుతుంటే 3వ తేదీ నుండి 10వ తేదీ వరకు జన్మభూమి కార్యక్రమాల్లో పాల్గొన్నారు· మూడవ తారీఖు నుండి
1·30 మ· జన్మభూమి ప్రోగ్రాం మొదలుపెట్టారు· మూడు నుండి 10 వరకు అందులో పాల్గొనడం జరిగింది· భారీ వర్షాలు కురిసి మొత్తం వారం రోజులు మన ఆంధ్రప్రదేశ్‌లోనే కాకుండా కర్నాటక రాష్ట్రంలో కూడా భారీ వర్షాలు కురిశాయి· నారాయణపూర్ రిజర్వాయర్ నుండి నీటి మట్టం పెరిగి రాష్ట్రంలో వరద నీరు విడుదల కాబడుతుందని నాలుగయిదు రోజుల ముందే సెంట్రల్ వాటర్ కమీషన్ వారు మన రాష్ట్ర ప్రభుత్వానికి వార్నింగ్ ఇవ్వడం జరిగింది· ఇంత భారీ వర్షాలు పడుతుంటే జన్మభూమిలో మునిగిపోయారు· శ్రీశైలం రిజర్వాయర్‌లో నీటిమట్టం 885 ఫీట్లకంటే ఎక్కువ పెరిగిపోయి ఇంజనీర్లు బాధపడుతూ ఎక్కడోవున్న ముఖ్యమంత్రిగారికి పరిస్థితి చెప్పడం జరిగింది· వారు నేను కాలకృత్యాలు పూర్తిచేసుకోకముందే కంప్యూటర్ ద్వారా ఏ రిజర్వాయర్‌లో ఎంత నీటిమట్టం వుందో, ఎంత హైడ్రోపవర్ జనరేట్ చేస్తున్నామో రెవ్యూ చేస్తానని చెప్పడం జరిగింది· మరి పెరుగుతున్న నీటి మట్టం గురించి ఎందుకు రెవ్యూ చేయలేకపోయారు? అదేవిధంగా నాకు తెలియకుండా ఒక్క నీటి బొట్టు కూడా వదిలేది లేదని చెప్పడం జరిగింది·

**Mr. Speaker:-** How Srisailam is connected? Please confine to the issue.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- శ్రీశైలం నీటిమట్టం పెరిగిపోయి ఇంజనీర్లు దానిని ఎలా ఆపాలని ప్రయత్నాలు చేస్తున్నపుడు ముఖ్యమంత్రిగారు ఢిల్లీలో ఉన్నారు. తుమ్మల నాగేశ్వరరావుగారికి ఫోన్ చేస్తే ఆయన అవైలబుల్‌గా లేరు. రెవిన్యూ మినిస్టర్‌గారికి ఫోన్ చేస్తే ఐదు గంటల వరకూ ఎవరూ నిద్ర లేపకూడదన్నారు. ప్రజలు వరదలు వచ్చి, పంట నష్టం, ప్రాణ నష్టం జరిగి నానా ఇబ్బందులుపడుతూంటే, ఇళ్లు కూలిపోయి, చెట్లు కూలిపోయి మనుషులు చనిపోతూంటే మంత్రులు ఏమి చేస్తున్నారో ఆలోచించాలని కోరుతున్నాను. రాష్ట్ర ప్రజలు వరదల వల్ల ఎంతో ఆర్థిక నష్టం, ప్రాణ నష్టం వల్ల ఇబ్బందులుపడుతుంటే ఈ ప్రభుత్వం జన్మభూమి విజయోత్సాహం అంటూ వారి విజయోత్సవాలను వారు జరుపుకుంటున్నారు. ముఖ్యమంత్రిగారు ఢిల్లీలో కూర్చున్నారు. ఇక్కడ ప్రజల గురించి హైదరాబాదు క్యాపిటల్ సిటీలో బాధ్యత వహించే మంత్రులు ఎవరూ లేరని మనవిచేస్తున్నాను. 13వ తారీఖున ఇంజనీర్స్ ఈ విషయం గురించి చెప్పాలంటే రెవిన్యూ మినిస్టర్‌గారు, ఇరిగేషన్ మినిస్టర్‌గారి కోసం చూస్తే వారు లేరు. వారి పిల్లలు ఇంటర్‌నెట్ ద్వారా గేమ్స్ ఆడుకుంటున్నారని చెప్పడం జరిగింది. ప్రజలు వరదల వల్ల చనిపోతూవుంటే వీరికి పట్టలేదు. ఆ రోజు శ్రీశైలం ప్రాజెక్టులో వరద నీటిని ఆపడానికి ఇంజనీర్లు ప్రయత్నం చేస్తే ఎవరూ దొరకలేదు. ముఖ్యమంత్రిగారు చెప్పేవరకు ఎవరూ చర్యలు తీసుకోకూడదని చెప్పడం జరిగింది.

Mr. Speaker:- Please speak on the issue.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ప్రాజెక్ట్ మునిగిపోయి కృష్ణా, గుంటూరు, నల్గొండ జిల్లాలలో కొన్ని వందల ప్రాణాలు పోవడం జరిగింది. 3వ తారీఖున బేతుపల్లి కాలువకు ఎన్టీఆర్ పేరు పెట్టడమనే సాకుగా చెబుతున్నారు. ఆయన జీవించివున్నపుడు ఏమి చేశారు? ఆయనను అధికారం నుండి తోసివేసి ఆయన చనిపోయిన తరువాత ఆయన పేర్లు పెడుతున్నారు. 13వ తారీఖున వారు వెళ్లినపుడు వాతావరణం కూడా వారికి సహకరించలేదు. లోక్‌సభ స్పీకర్‌గారు, మినిస్టర్లు హెలికాప్టర్‌లో ప్రయాణం చేయాలనుకున్నపుడు వాతావరణం బాగాలేదని చెప్పడం జరిగింది. అక్కడ రెండున్నర గంటలకు ప్రోగ్రాం ఉంటే రాత్రి తొమ్మిది గంటలకు అక్కడికి వారు చేరడం జరిగింది. వాళ్లు కార్లలో వెళ్లడం జరిగింది. అంత అవసరమేమొచ్చింది? బహిరంగసభ జరిగిన తరువాత తుమ్మల నాగేశ్వర రావుగారు అక్కడున్న కె.వి. సత్యనారాయణగారికి ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చి వన్య మృగాలైన దుప్పి మాంసం, అడవి పందులు - 5, నెమలి పిట్టలు - 10, కొండ గొర్రెలు - 10, కముజు పిట్టలు 150, గువ్వలు - 250, కుందేళ్లు - 9, అడవి కోళ్లు - 8, అంతేకాక జాతీయ పక్షి అయిన 20 నెమళ్లను, జింకలను ....

(అంతరాయం)

Mr. Speaker:- Mr. Redya Naik, please take your seat.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మాలపాడు, అశ్వారావుపేట, దమ్ముపేట ప్రాంతాలలో వన్య మృగాలను మంత్రిగారి ఇన్‌స్ట్రక్షన్స్‌పైననే కె.వి. సత్యనారాయణ అతని మనుషులు చిట్టిబాబు మొదలైనవారు వేటాడడం జరిగింది. ఈ కే.వి. సత్యనారాయణ మంత్రిగారికి బాగా దగ్గరి వ్యక్తి. వన్య మృగాలను వేటాడి, చంపి, వండడం జరిగింది. నెమలి మాంసం, జింక మాంసంలను ప్రత్యేకంగా వారికి వడ్డించడం జరిగింది. ఒకవైపు ప్రజలు వరదల వల్ల మునిగి చనిపోతూంటే ఈ మంత్రిగారు బహిరంగ సభ పేరులో పెనుబల్లి మండలంలోని మర్లకుంట గ్రామంలో డిన్నర్‌కు ఏర్పాటు చేయడం జరిగింది. మీ ద్వారా మనవిచేసేదేమంటే ఇవన్నీ పేపర్లలో వచ్చిన తరువాత 9వ తారీఖున కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ తరఫున నేను, శ్రీ వెంకటరెడ్డి, శ్రీ ప్రతాప్‌రెడ్డి, శ్రీ ప్రకాష్‌రెడ్డి అక్కడికి వెళ్ళడం జరిగింది. మేమ అక్కడికి వస్తున్నామని తెలిసి ముందుగానే అక్కడి వారికి నెమళ్ళు కోయలేదని, ఒట్టి చేపలు, కోళ్ళు కోయడం జరిగిందని చెప్పమని చెప్పడం జరిగింది. వన్య మృగాలను వేటాడి వడ్డించినట్లు వెంకటేశ్వరరావు అనే వ్యక్తి స్వయానా చెప్పడం జరిగింది. రమేష్‌బాబు అనే ఫ్లయింగ్ స్క్వాడ్ ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ 25.10.1998వ విచారణ చేయవలసిందిగాను, 13.10.98న జరిగిన డిన్నర్‌పై 3.11.1998 నాటికి ఒక నివేదిక ఇవ్వమని అడిగితే ఆయన ఎటువంటి డిన్నర్ జరగలేదని చెప్పడం జరిగింది. ఈ గవర్నమెంట్ ఎంక్వయిరీ ఆఫీసర్‌గా నియమించిన ఛీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ రామకృష్ణగారు ఈ మినిస్టర్‌గారి రెకమెండేషన్‌తోనే పోస్టు చేయడం జరిగింది. ఈ సంఘటనలు జరిగాయని, వన్య మృగాలను వేటాడి వడ్డించారని ప్రజలు చెబుతున్నారు. వీడియో క్యాసెట్ చూస్తే అది ఒకటే ఉంది. అది లేదంటున్నారు. కాని అది కూడా బయటకు వస్తుంది. విట్‌నెస్‌లను ఎవరినీ ముందుకు రాకుండా చేస్తున్నారు. ఫోటోస్‌ను కాల్చేశారు. దాని కాపీలు ఉన్నాయని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ సంఘటన చాలా బాధాకర మైనది. ఇది ఎంతో విచారకరమైన విషయం. ఈ మంత్రుల రెకమెండేషన్‌పై వచ్చిన ఆఫీసర్లే ఆ కార్యక్రమానికి సహకరించడం జరిగింది. వారం రోజుల ముందు నుండి వన్య మృగాలను వేటాడి చంపడం జరిగింది. ఇది తుమ్మల నాగేశ్వరరావుగారి ఇన్‌స్ట్రక్షన్స్‌పైనే ఈ వేట జరిగింది. అక్కడ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగింది.

1.40 మ. సల్మాన్‌ఖాన్ అనే ఫిల్మ్ యాక్టర్ వన్యమృగాలను వేటాడాడని అతన్ని జైలులో పెట్టడం జరిగింది. ఆ రాష్ట్రంలో బి.జె.పి. అధికారంలో ఉంది. మైనారిటీకి చెందిన వ్యక్తి ఇటువంటి పనిచేసినప్పుడు రాజస్థాన్‌లోని బి.జె.పి. ప్రభుత్వం జైలులో పెడితే ఈ తెలుగుదేశం ప్రభుత్వంలో చంద్రబాబునాయుడుగారు ఈ డిన్నర్ జరిగిందంటే జరగలేదని చెప్పడం జరిగింది. ప్రజలను తప్పుదోవ పట్టించడం జరిగింది. ఫారెస్టు. కన్సర్వేటర్ రామకృష్ణను ఎంక్వయిరీ ఆఫీసర్‌గా వేశారు. ఈ ప్రభుత్వానికి, మంత్రులకు,

ముఖ్యమంత్రికి దమ్ము, ధైర్యం లేదని మనవిచేస్తున్నాను. నిజానిజాలు బయటకి రావాలంటే రామకృష్ణను ఎంక్వయిరీ ఆఫీసర్‌గా నియమించడం వల్ల రావు. ఎందుకంటే ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్సుగా ఉన్న ఎస్.డి. ముఖర్జీ స్థానంలో ఈ రామకృష్ణ అనే ఆఫీసర్‌ను వేస్తామని చెప్పడం వల్ల 13 లోపల రిపోర్టు ఇస్తానని చెప్పిన వ్యక్తి 15 రోజులు ఎక్స్‌టెన్షన్ కోరడం జరిగింది. ఈ ప్రజలకు ఈ విషయంలో ఎన్నో అనుమానాలు వస్తున్నాయి.

మిస్టర్ స్పీకర్:- ప్లీజ్ కంక్లూడ్ .....

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- వరదల్లో 200 కోట్ల రూపాయల నష్టం జరిగింది. శ్రీశైలం ప్రాజెక్టు మునిగిపోయింది. ఇందులో ఈ మంత్రుల నైతిక బాధ్యత లేదా?

మిస్టర్ స్పీకర్:- ఇతర విషయాలలోకి ఎందుకు వెళతారు? ఏం కావాలో అడగండి?

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఈ వన్య మృగాల సంరక్షణ చట్టం క్రింద వన్య మృగాలను వేటాడడం, చంపడం, భోజనం చేయడం నేరాలు. ఎవరయితే వన్యమృగాల చట్టాన్ని రక్షించే రక్షకులో, వారే భక్షకులుగా మారిపోయారు. ముఖ్యమంత్రిగారు ఎంకరేజ్ చేస్తున్నారు. ఈ డిన్నర్ జరగలేదని చెప్పి ఎందుకు రామకృష్ణను ఎంక్వయిరీ ఆఫీసర్‌గా వేయడం జరిగింది? ఐదుగురు క్యాబినెట్ మినిస్టర్లు పాల్గొన్న ఈ సంఘటన గురించి రామకృష్ణచేత ఎంక్వయిరీ చేయిస్తున్నారు. ఇందులో తుమ్మల నాగేశ్వరరావు హస్తం ఉంది. అయనే జంతువులను వేటాడి వడ్డించడానికి కారకులని మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. మిగతా నలుగురు మంత్రులు ఇది వన్యమృగాల మాంసం అని తెలిసి కూడా తినడం జరిగింది. ఇది ఎంతో సీరియస్ ఇష్యూ. నేను మీ ద్వారా మనవిచేసేదేమంటే ఈ సంఘటనపై మన రాష్ట్రంలోనే కాకుండా దేశమంతా ఎంతో ఆవేదన చెందుతున్నారు. ఈ వన్యమృగాలను వడ్డించిన సర్వెంట్‌ను అరెస్టు చేయడం జరిగింది. కె.వి. సత్యనారాయణను కూడా అరెస్టు చేసి రిమాండ్ చేయడం జరిగింది. 13వ తారీఖున ఈ సంఘటన జరిగితే మంత్రులు వారికి తెలిసిన తరువాత ఫారెస్టు అధికారులకు ఎందుకు తెలియజేయలేదు? మేము ఎంక్వయిరీకి పోతే కాంగ్రెస్ వారు కిడ్నాప్ చేశారని చెబుతున్నారు. మీ ప్రభుత్వానికి, మీ హోం మినిస్టర్‌కు, ముఖ్యమంత్రిగారికి ఈ విషయంలో వెంటనే సి.బి.ఐ. ఎంక్వయిరీ వేయించమని కోరుతున్నాను. వన్యమృగాలను చంపించడానికి కారకులైన తుమ్మల నాగేశ్వరరావును వెంటనే మంత్రివర్గం నుండి డిస్మిస్ చేయాలి. ఒకవైపు వరదల వల్ల ప్రజలు చనిపోతుంటే డిన్నర్ చేసుకోవడం సిగ్గుపడవలసిన విషయం. దీనిమీద సి.బి.ఐ. ఎంక్వయిరీ చేయించండి. అప్పుడే నిజానిజాలు ప్రజల ముందుకు వస్తాయని మనవిచేస్తున్నాను. కె.వి. సత్యనారాయణను అరెస్టు చేసినప్పుడు తుమ్మల నాగేశ్వరరావుగారిని ఎందుకు అరెస్టు చేయలేదు? సల్మాన్‌ఖాన్ మైనారిటీకి చెందిన వ్యక్తిని

అరెస్టు చేసినప్పుడు మీరు ఎందుకు అరెస్టు చేయలేదు? ఈ ప్రభుత్వంలో శాంతిభద్రతలున్నాయా? చట్టాన్ని కాపాడవలసిన మీరు చట్టాన్ని రక్షిస్తున్నారా? ఆ డిన్నర్‌లో వన్యమృగాలను వడ్డించారని చెప్పే ధైర్యం ఆ రామకృష్ణకు ఎలా వస్తుంది? మీకు దమ్ము, ధైర్యం ఉంటే సి.బి.ఐ. ఎంక్వయిరీ వేయించండి. తుమ్మల నాగేశ్వరరావును వెంటనే బర్తరఫ్ చేయాలి. మిగతా మంత్రులు నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలి. లేదా వారిని కూడా డిస్మిస్ చేయాలి. ముఖ్యమంత్రిగారు దీనికి బాధ్యత వహించాలి.

మిస్టర్ స్పీకర్:- ప్లీజ్ ... ముగించండి. మీరు చాల డిమాండ్లు చేశారు కదా. ఇక ముగించండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- నేను మనవిచేసేదేమంటే ముఖ్యమంత్రిగారే ఈ డిన్నర్ జరగలేదని చెప్పడం జరిగింది. ముఖ్యమంత్రిగారే చెప్పిన తరువాత చిన్న అధికారులు మినిస్టర్‌కు వ్యతిరేకంగా ఎంక్వయిరీ ఎలా చేస్తారు?

1.50 మ. మిస్టర్ స్పీకర్:- చెప్పారు కదా? మళ్లీ రిపిటేషన్ ఎందుకు? ....

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- కాబట్టి నేను మనవిచేసేది అలాంటిదేమీ జరగకపోతే నాగేశ్వరరావు అనే వ్యక్తిని, కె.వి. సత్యనారాయణ అనే వ్యక్తిని అంటే బుడ్డయ్యను ఎందుకు అరెస్టు చేయవలసివచ్చింది? వంటవారిని, చిన్న వారిని అరెస్టు చేయడం జరిగింది, కాని ఎవరైతే అసలు ఆర్డరు ఇచ్చి వంట చేయించారో వారిపై చర్య తీసుకోలేదు. ఇందులో రెండు అంశాలలో శిక్ష ఇవ్వాలి. మొదటిది ఏమిటంటే భారీ వరదలు వచ్చి ప్రజలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని వుంటే, ప్రజలు చనిపోతూ వుంటే మరో ప్రక్క అడవి దుప్పి మాంసం, పంది మాంసం, నెమళ్ల మాంసం, జింకల మాంసం బాగా తిని, గురకలు పెడుతూ బాగా నిద్రపోయినందువల్ల ప్రజల ఆర్తనాదాలు వారికి వినపడలేదు. అందువల్ల ప్రజలు చనిపోయారు. అందువల్ల ఈ సంఘటనపై సి.బి.ఐ. ఎంక్వయిరీ వేయాలి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావును జైలులో పెట్టాలి, సల్మాన్‌ఖాన్‌ను ఏ విధంగా జైలులో పెట్టారో అదేవిధంగా వీరిని కూడా జైలుకు పంపాలని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- అధ్యక్షా, చాలా ప్రధానమైనటువంటి, అసాధారణమైనటువంటి, సహజంగా మనం చర్చించడానికి పూనుకోకుండా వుండడానికి అవకాశం లేని ఒకానొక ప్రత్యేకమైన సందర్భం మన ముందుకు వచ్చింది. అది ఈనాడు రూల్ 304 క్రింద పేర్కొనబడిన సబ్జక్టు. మనందరికీ నోర్లు ఉన్నాయి, కాళ్లు, రెక్కలూ వుండి ఒక కంఠాన్ని చేర్చుకొని ఉపన్యాసాలు చేసి, రాజకీయాలు చేసి, ఎదుటివారిని విసిగించి, ఏడిపించి తమ రాజకీయాలను రక్షించుకొనడానికి, అధికారాన్ని కాపాడుకొనడానికి, అందలాలు ఎక్కడానికి సర్వంసహా అధికారాలు వున్న మానవులం మనం. ఎలాంటి నోరూ

304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము : ఖమ్మం జిల్లా, మర్లకుంటలో ది. 13-10-1998వ తేదీన జరిగిన విందులో అంతరించుపోవు ప్రమాదం గల వన్యప్రాణుల మాంసము వడ్డన గురించి.

లేనటువంటి, ప్రకృతి ఒడిలో రాత్రింబగళ్ళు నిద్రించేటటువంటి, తమ బిడ్డల్ని ఒడిలో కూర్చుకొని ప్రాణాల్ని కాపాడుకొనేటటువంటి వన్య మృగాల గురించి ఇంతకు ముందు సమాజంలో అనేక దశాబ్దాలుగా ఆలోచించే పరిస్థితి లేకుండా వుండిందని మీ అందరికీ తెలుసు. వన్య మృగాలను వధించడం, వాటి మాంసాన్ని తినడం, వాటి చర్మాన్ని వాడుకోవడం, కొమ్ములు తీసుకొని పోవడం - ఇవన్నీ కూడా అనాడు ఫ్యూడల్ సమాజంలో రాజులు, మహారాజుల కాలంలో జరిగేవి. మహారాజులు, రాజులే కాకుండా రాజులకు సేవ చేసే సేవకులకుకూడా అది ఒక దర్జాగా వుండింది. కాని ప్రపంచం చాలా మారింది, నాగరికత చాలా పెరిగింది, ప్రపంచ మానవులలో బుద్ధి జీవులు, మేధావులు యావత్ ప్రపంచాన్ని ఒక విశ్వంగా, ప్రకృతిగా - దేని ఒడిలోంచి పరిణామం చెంది మనం మానవులుగా అయినామో అలాంటి అదృష్టం లేకుండా మిగిలిన జంతుజాలం, పక్షిజాలం ఇంకా ప్రకృతిలో లీనమై, ప్రకృతిలో భాగమై తమ జీవితాలను గడుపుతుంటే వాటిని మదాంధకారంతో లేదా మరో అంధకారంతో వధించి, చిత్రహింసలు చేసి మన జీవితాలను బాగుచేసుకొనే పద్ధతి మంచిది కాదని బుద్ధి జీవులు, మేధావులు ఈనాడు వన్య మృగాల సంరక్షణకు మహోద్యమాన్ని నిర్వహిస్తున్నారు. ప్రకృతి సమతుల్యాన్ని కాపాడాలనే, ప్రకృతి సౌందర్యాన్ని కాపాడాలనే, దాని ద్వారా వచ్చే మంచి గాలినీ, మంచి వనరులనూ కాపాడుకొని ఉపయోగించుకొందాం తప్ప ప్రకృతిని వధించకూడదని రాజకీయాలకు అతీతంగా ఒక నైతిక సిద్ధాంతంగా పెట్టుకొని మనమంతా వున్నాం. అలాంటి ప్రయాణానికి మనం సంసిద్ధులమయ్యాం కాబట్టి మనను మనం అదృష్టవంతులుగా భావించుకోవాలి. ఈ పరిస్థితులలో ఇంకా పాతకాలపు అలవాట్లు, పాత కాలపు కోరికలు - అంటే తమ యొక్క గౌరవానికి చిహ్నంగా, పెద్దరికానికి చిహ్నంగా భోజన భాజనాలలో వన్య మృగాలను వధించి, పక్షులను వధించి హాయిగా భోజనం చేస్తే గౌరవంగా వుంటుంది, సమాజంలో పెద్దరికం వుంటుందనే భావన ఎవరికి వచ్చినా, ఎక్కడ వచ్చినా అది ఏ మాత్రం క్షంతవ్యం కాదు. ఈవేళ నేను చర్చలోకి పోను, ఎందుకంటే దీనిపై ఎంక్వయిరీ జరుగుతోంది. కాని 13వ తారీఖున మర్లకుంటలో ఒక విందు కార్యక్రమం జరిగింది, ఈ రాజకీయ సమాజంలో, ఈ సంఘంలో ఎవరైనా విందు చేసుకోవచ్చు, పదవి కాలం మూడు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఒకాయన పెట్టుకోవచ్చు, మరొకరు పెండ్లి కార్యక్రమం పెట్టుకోవచ్చు, మరొకటి కావచ్చు. ఆ రాజకీయాలలో నాకుగాని, నా పార్టీకి గాని ఎలాంటి నిమిత్తం లేదు. నాకు నిమిత్తమల్లా ఈ విందు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి సత్యనారాయణ అనే వ్యక్తి - ఆయనకు బుడ్డయ్య అనే మారు పేరు కూడా ఉంది - ఆయన అధ్వర్యంలో రెండు, మూడు రోజులు బహు ప్రయాసపడి మృగాలను వధించి - వందలాది మందికి సుఖ భోజనం అందించాలి కాబట్టి ఆ రకంగా చేయడం జరిగింది. తన వ్యక్తిగత గౌరవాన్ని పెంచుకొనేందుకు ఇలా చేసి వుండవచ్చు, దీని వెనుక రాజకీయాలు కూడా వున్నట్లు తెలుస్తున్నది; వివిధ పార్టీల మధ్య మార్పులు వున్నట్లు కనపడుతున్నది. ఏది ఏమైనప్పటికీ ఒక వ్యక్తి తమ రాజకీయాల కొరకు, వ్యక్తిత్వాన్ని, గౌరవాన్ని కాపాడుకొనేందుకు ఒక మంత్రి పేరు పెట్టి, లేక పెట్టుకొనకపోయినా ఒక పెద్ద విందు

ఏర్పాటు చేయడం, వందల మందికి ఆహారానికి ఏర్పాట్లు చేయడం, అందుకు వన్య మృగాలను వధించడం అంటే ఒక ఘోరమైన అపచారం జరిగింది. ఇది మనకు తెలిసిన సత్యం. అధ్యక్షా, ఈ వాస్తవాన్ని గమనంలో పెట్టుకోవాలి. మొన్న మూడు రోజులనాడు 'హిందూ' లాంటి పత్రికను చూసి కంట తడి పెట్టుకోవలసిన పరిస్థితి వచ్చింది నాకు. ఒక గ్రామం, ఆ గ్రామానికి తెల్లవారి లేస్తే ఒక నెమలి వస్తుంది, సాదుకొన్న నెమలి అది. అడవులలో గిరిజనుల దగ్గర నెమలి గుడ్లు కొని పొదిగించి పిల్లలు చేసి వాటిని సాదుకొనే అలవాట్లు ఉన్నాయి. అట్లా పెంచుకొన్న నెమలి పెరిగింది. అక్కడ ఆడుతూ ఉంది. ఆ నెమలి ఊరికి వచ్చేసరికి పసిపిల్లలందరూ గుమికూడతారు. పసి పిల్లలు ఆనందంతో ఆ నెమలి దగ్గరకు పోతారు, నెమలి వారి దగ్గరకు వస్తుంది; ఆడుతుంది, వీళ్లా ఆడతారు, పాడుతుంటారు. ఇట్లా రోజులు, వారాలు, నెలలు, గడిచిపోయాయి. కాని అక్టోబరు 10నాడు సాయంకాలం పసిబిడ్డలతో బజార్లోకి వచ్చి మా నెమలి రాలేదే, ఎక్కడ పోయింది అని చూస్తూ వచ్చారు. రాత్రివరకు చూసారు, చేరి సగం రాత్రివరకు కూడా చూసారు, తెల్లవారి కూడా చూసారు, నెమలి రానేలేదు. నెమలి రాని పరిస్థితి చూసి పసిబిడ్డలు బాధపడ్డారు. ఆడవాళ్లు తమ కన్న బిడ్డ, పసి బిడ్డ రాలేదే అన్నంతగా ఏడ్చారు. ఈ వార్త 'హిందూ' పత్రికలో వచ్చింది. కాబట్టి వున్నది వున్నట్లుగా చదివాను, చదివి బాధపడ్డాను. ఆ నెమలి ఈ హంతకుని వాత పడ్డట్టు, ఈ హంతకుని కత్తివేటుకు గుర్నైనట్టు లేదా ఆ నెమలిని ఎవరో పట్టుకొని అమ్మి వందల రూపాయలు సంపాదించినట్టు కూడా అదే హిందూ పత్రిక స్పష్టంగా చెప్పింది. అందులో అసత్యం వుండవచ్చు? అతిశయోక్తి వుండవచ్చు, వార్తలు సంపాదించడంలో కూడా లోటుపాట్లు వుండవచ్చు. కాని ఏది ఏమైనప్పటికీ ప్రకృతిలో పుట్టి పెరిగి ఎలాంటి రక్షణ లేని జంతుజాలానికి ఇలాంటి దుర్గతి పట్టించే ప్రయత్నం చేయడం – ఇది తెలిసో, తెలియకో అక్కడ జరిగి పొరపాటు కాదు. ఉద్దేశపూర్వకంగా ఒక వ్యక్తి తన యొక్క అంగబలాన్ని, అర్థ బలాన్ని, అధికార బలాన్ని ఉపయోగించి, రాజకీయ ప్రాబల్యాన్ని సంపాదించుకొనే ఉద్దేశ్యంతో ఎవరినైనా సంతోషపెట్టడానికి ఈ కార్యక్రమానికి పూనుకొన్నారేమో, పూనుకోవచ్చు కానీ అది ఎట్టి పరిస్థితులలో కూడా క్షంతవ్యం కాదు. చట్టాన్ని అతనిపై ఉపయోగించి కఠినాతి కఠినమైన చర్య తీసుకొనడానికి పూనుకోక తప్పదని మాత్రమే ఈ ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను చట్టాన్ని కదిలించారు, వ్యక్తుల కొరకు అన్వేషణ జరుగుతోంది; పరీక్ష జరుగుతోంది, ఒకరిద్దరు అరెస్టు చేయబడ్డారు, సత్యనారాయణ కూడా అరెస్టు చేయబడ్డారు, బహుశా బెయిలుపై బయటికి వచ్చారేమో. ఏదిఏమైనా పూర్తిగా ఎంక్వయిరీ చేసి చర్య తీసుకోవాలి. చట్టంలోని 11, 12 సెక్షన్ల ప్రకారం ప్రభుత్వ అనుమతితో ప్రయోగాల కొరకు జంతువులను పట్టుకోవచ్చు, వాటిని వధించకపోయినా ప్రాణాలతో పట్టుకోవచ్చు. అది ఒక్కటే మినహాయింపు తప్ప మిగతా పరిస్థితులలో జంతువు అవయవాలు తీసుకొన్నా, జంతువు మాంసాన్ని వాడినా లేదా డబ్బులు ఇచ్చి భోజనం చేసే స్థలంలో అంటే హోటల్స్ వంటి స్థలాలలో జంతు మాసం పెట్టినట్టు రుజువు అయినా ఆ యజమానిపై చర్య తీసుకొని వేల

రూపాయల జుర్మానా వేయడానికి, అంతకుమించి సంవత్సరాలపాటు జైలులో పెట్టడానికి చట్టం బాగానే వుంది. జరిమానా వేయడానికి అవకాశం వుంది. చాలా సంవత్సరాలు జైళ్లో
2.00 పెట్టడానికి చట్టం బాగానే వుంది. కాని నిర్లక్ష్యం చేస్తున్నాము. చాలా
మ. నిర్లక్ష్యం చేస్తున్నాము. అసలు చట్టం వుందని అటవీ ప్రాంతాల వారికి తెలిసినట్లు లేదు. విచ్చలవిడిగా, చంపుతూ, మాంసాన్ని భోంచేస్తూ, హింసిస్తూ వుండె వారు చాలా మంది వున్నారు. అందుకొరకు యీ నేపథ్యంలో వన్యమృగ సంరక్షణ చట్టాన్ని పూర్తిగా ఉపయోగించి యీ సంఘటనకు సంబంధించిన నేరస్థులను చట్టబద్ధంగా శిక్షించి, తగిన చర్యలు తీసుకోవాలి. ఏ మాత్రం కూడా క్షమాబుద్ధి లేకుండా శిక్షించాలి ఎవరెవరికి ఎలా సంబంధాలు వున్నా, రాజకీయాలు ఎలా వున్నా, రాజకీయాలకు అతీతంగా నేరం బయటపడినపుడు అలాంటి నేరస్థున్ని శిక్షించే పద్ధతుల్లో ప్రభుత్వం ఏ చర్యలు కూడా వదిలిపెట్టకూడదు. సకల చర్యలు ఉపయోగించాలి. ఎంక్వయిరికి వేసిన ఆఫీసరు వస్తే వారికి సమస్యలు వుండవచ్చు. నేరాలు బయటకు రావు. ఫారెస్టు శాఖకు సంబంధించిన చీఫ్ సెక్రటరీ స్థాయి అధికారిని, నిష్పక్షపాతంగా ఆలోచించే వ్యక్తిని వేయండి, ఎవరెవరు దొరికారు? ఇంకా మిగిలినవారిపై చర్యలు తీసుకోండి? అంతే తప్ప, దీనిని రాజకీయం చేసి, రాజకీయ లబ్ధి పొంది, ఎవరి మీదనో దుమ్ము, దూమారం చల్లే ఉద్దేశ్యం మా పార్టీకి లేదు. అంతమాత్రాన యీ సమస్యను వదిలిపెట్టకుండా వన్యమృగసంరక్షణ చేయ వలసిన తక్షణ కర్తవ్యం మానవునిపై వుంది. కాని, అందరూ యీ దివ్యమైన కర్తవ్యాన్ని మర్చిపోతున్నారు.- ప్రకృతిని రక్షించడానికి వన్యమృగ సంరక్షణ చట్టం క్రింద కేసును పెట్టాలి. ప్రపంచానికి సంబంధించిన కేసుగా తీసుకుని, కఠిన చర్యలు తీసుకుని వన్యమృగ సంరక్షణకు పూనుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఇక్కడ ఒక విషయం అందరి దృష్టికి వచ్చింది. రెండవ అంశం ఏమిటంటే, విందు ఏ సందర్భంలో జరిగింది. అంటే, మంత్రిగారు 3 సంవత్సరాల పరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా జరిగిందంటున్నారు. ఎలాంటి పరిస్థితుల్లో జరిగిందని ఆలోచిస్తే అంతావరదల్లో కొట్టుకుపోతున్న సమయం అది. రాష్ట్రం అంతా వరదలతో కొట్టుకుపోతున్నది.

(ఇంటరప్షన్స్)

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- గట్టిగా చెప్పండి ....

మిస్టర్ స్పీకర్:- యిట్ యీజ్ నాట్ గుడ్ ఆన్ యువర్ పార్టు ...

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- 13వ తేదీన మేము ఎథిక్స్ కమిటీ విచారణకు విశాఖపట్నంకు పోయాము. ఆ రోజు మంగళవారము, వాస్తవంగా వరదల్లో

విజయవాడకు వచ్చాము. విజయవాడకు వరదల్లో వచ్చేసరిగి 8 - 10 గంటలు ఆలస్యం అయింది. అంత పెద్ద ఇబ్బందుల్లో రావడం జరిగింది. అలాంటి పరిస్థితులో విందు జరిగింది. అటువంటి సందర్భంలో న్యాయంగా విందు ఏర్పాటు చేసినా రద్దు చేయాలి. విందు ఇచ్చే అవసరం వుందా? కాని జరిగింది. ఎన్ని అవాంతరాలు వచ్చినా, హెలీకాప్టర్లను ఉపయోగించి అయినా విందు ఏర్పాటుకు 5 గురు మంత్రులు వెళ్ళారు. అప్పుడు రాష్ట్రం అంతా అల్లకల్లోలం అవుతోంది. మంత్రిగారు ఆ బాధ్యతను నిర్వహించాల్సింది పోయి, విందుకు మంత్రులను తీసుకెళ్లడం బాధ్యతారహిత్యంగా కనిపిస్తున్నది. ఒక్క మాటలో చెప్పాలంటే, ఆ విందుకొరకు పత్రికల్లో అడ్వర్టయిజ్‌మెంట్లు యివ్వడానికి లక్షల్లో ఖర్చు చేశారంటున్నారు. అది ఎంతవరకు నిజమో దయచేసి విచారించవలసిన అవసరం వుంది. లక్షల రూపాయలతో విందు అవసరమా? అంత ప్రకటనలు అవసరమా? ఇలాంటివి అన్ని ఎందుకు? చాలా సింపుల్‌గా ముఖ్యమంత్రిగారు చెపుతున్నారు. ముఖ్యమంత్రిగారు వచ్చినపుడు స్వంతంగా భోజనం తెచ్చుకుంటున్నారని అన్నారు. అదే విషయం మంత్రివర్గానికి కూడా చెప్పి వుంటారు కదా? అట్లాంటపుడు యిది ఇంత పెద్ద అట్టహాసంగా జరగవలసిన అవసరం వుందా? అనేది కూడా ప్రశ్న? ముఖ్యమంత్రిగారు తను వెళ్లిన చోటకి తన భోజనం వెంట తీసుకువెళ్లే సందర్భంలో యీ విందు ఎందుకు? ఎందుకు యీ మంత్రులు పాటించడం లేదు. ఎందుకు చేశారనేది విచారించవలసిన అంశం. సత్యనారాయణ నేరం చేశారని అంగీకరిస్తున్నారు. కేసు పెట్టబడింది? వన్యమృగ సంరక్షణ పర్యావరణలో ఒక భాగం. ఈ విషయంలో ముఖ్యమంత్రిగారు చాలా శ్రద్ధ చూపిస్తున్నారు. 'గ్రీన్' అనేది చాలా అవసరం అంటున్నారు. గ్రీన్‌తోపాటు యిది కూడా అవసరమని అన్నారు. యీ విషయంలో క్లీన్ అవుతున్నాయి. కనుక ఇలాంటి వాటిని రక్షించవలసిన బాధ్యత వున్నది. విందులో ఐదుగురు మంత్రులు పాల్గొన్నారు. ఇది విచారణ చేసే అధికారి విచారిస్తాడా? ఫారెస్టు అధికారికి మంత్రుల మీద విచారించే అధికారం వుందా? మీరు ఆలోచించండి? అది మొదటి అంశం. హైకోర్టులో ప్రజావాజ్యము వుందని చెప్పుతున్నారు. ఆ వాజ్యము వుంది కనుక విచారించకూడదని మాకు చెప్పే అవకాశాలు వున్నాయి. అలాంటప్పుడు యీ అధికారికి 30వ తేదీ వరకు గడువు ఎందుకు పెంచారు. అధికారికి మీరు గడువు ఇచ్చినప్పుడు సి.బి.ఐ.కి యివ్వండి? ఏమీ తప్పులేదు. జుడిషియల్ ఎంక్వయిరీ వేయండి? సిట్టింగు హైకోర్టు జడ్జిచేత ఎంక్వయిరీ చేయించండి? మీకు తెలుసు - రామారావుగారు మీద మార్కెట్ కమిటీలో ఏదో డబ్బు తిన్నాడు అన్నపుడు తన మీద తానే జుడిషియల్ ఎంక్వయిరి వేసుకున్నారు. అట్లా రెండు సందర్భాలలో వేయడం జరిగింది. బాబుగారుకు సంబంధించి లెటర్ వచ్చింది వేణుగోపాలాచారిగారి ద్వారా డబ్బు తెప్పించుకున్నాడని అంటె, జుడిషియల్ ఎంక్వయిరీ వేశారు. అటువంటి సందర్భం వుంది. ఇది రాష్ట్ర వ్యాప్తంగా ప్రాధాన్యత కలిగిన అంశం కొన్ని ప్రపంచ సంస్థలు కూడా విచారణకు వస్తున్నాయి అంటున్నారు. పత్రికల్లో ఆధారాలు చూపనివ్వడం లేదని, బెదిరిస్తున్నారని, వెంటపడుతున్నారని, కిడ్నాప్ చేస్తున్నారని వార్తలు వస్తున్నాయి.

ఇవన్నీ తీవ్రమైన అంశాలు. పత్రికల ద్వారా వచ్చినవి చూస్తే యివన్నీ వాస్తవంగా జరిగాయి – ఆదేశానుసారం జరిగాయని పత్రికల్లో వచ్చిన వార్తలను చూస్తే, తెలుస్తున్నది. పేపరు కటింగ్సు వున్నాయి అధ్యక్షా. అందుకని యీ అపవాదులు అనుకున్నపుడు తొలగించుకోవడానికి అయినా విచారణ అవసరం. అందుకని సి.బి.ఐ. ద్వారా విచారించాలని
2.10 అడుగుతున్నాను. ఎందుకంటే మీ ప్రభుత్వం కాదు కనుక అందరూ విశ్వసించ
మ. వచ్చు. అంతకంటే ఉన్నతమైన విచారణ వెయ్యాలంటే జ్యుడిషియల్ ఎంక్వయిరీ సిట్టింగ్ జడ్జితో వేయించండి. ప్రభుత్వం మీద వచ్చిన అపవాదు తొలగించుకునే అవకాశం ఉంటుంది. మూడు అంశాలు చూడాలి. వన్యప్రాణులను వధించడం, ఆ విందుకు ఎంత ఖర్చయింది, ఎవరు ఏర్పాటు చేశారు అనే మూడు అంశాల మీద విచారిస్తే తప్పకుండా న్యాయం జరుగుతుంది. సి.బి.ఐ. లేదా సిట్టింగ్ జడ్జి ద్వారా ఎంక్వయిరీ చేయించాలి. వారిద్దరికే కోర్టులో ఉన్న విషయాలను విచారించే అధికారం లేదనేందుకు లేదు. ఎవరో ఒక అధికారి విచారించడం కాదు. ఈటీవీలో మంత్రిగారు శనివారం, పెరుగన్నం తిన్నాను అన్నారట. కానీ మిగతా వారు ఏం తిన్నారు? ఈ సమస్యలు యథాతథంగా విచారణ చేస్తే తెలుతాయి. వాస్తవాలు తెలుస్తాయి. వాస్తవాలు తేల్చి, సభా గౌరవాన్ని ఇనుమడింప చెయ్యాలని కోరుతున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– అడవిలో ఉన్నటువంటి వన్యప్రాణులను రక్షించే బాధ్యత మనందరి మీద ఉంది. ప్రభుత్వం మీద ఎక్కువగా వుంది. వన్యప్రాణుల విషయంలో ఫారెస్ట్ అధికారులకు ట్రెయినింగ్‌లో చెబుతారు; మనిషి ఏ జంతువును చంపరాదు. జంతువులు మాత్రం జంతువులను చంపే హక్కు కలిగి ఉంటాయి. ట్రెయినింగ్ క్లాసెస్‌లో వారికి సూక్ష్మలు చెబుతారు. ఎలుకను పిల్లి చంపుతుంది, పిల్లిని నక్క – ఈ రకంగా ఏ జంతువయినా మరొకదానికి తినవచ్చు. ఏనుగు ఆహారం కోసం చంపవచ్చు. సింహం, పెద్దపులులు ఏ రకంగా చిన్న జంతువులను వేటాడుతాయో చూపిస్తారు. శ్రీశైలం ప్రాజెక్టుకు వెడితే అక్కడ నాకు చూసే భాగ్యం కలిగింది. ఒకటి మాత్రం చెప్పుకోదగిన విషయం. పత్రికలను చాలా అభినందించాలి. గోరంతను కొండంతగా చేస్తున్నారని, వైడ్ పబ్లిసిటీ ఇస్తున్నారని అంటున్నారు. కానీ పత్రికలు ప్రజలను చైతన్యవంతం చేస్తున్నాయని అంటున్నాను. వన్యప్రాణులను రక్షించడానికి రాష్ట్ర ప్రభుత్వం కానీ కేంద్ర ప్రభుత్వం కాని 1972లో చట్టం చేస్తే, దాని గురించి సామాన్య ప్రజలకు ముఖ్యంగా గ్రామీణ ప్రజలకు తెలియదు. టి.వి., పత్రికల ద్వారా వచ్చిన ఈ పబ్లిసిటీ వల్ల ప్రజలందరికీ తెలుస్తుందని రూఢీగా అర్థం అవుతోంది. ఖమ్మం జిల్లాలోని మర్లకుంట విందు వల్ల సామాన్య ప్రజలందరికీ తెలిసింది. ఈ ఘనత పత్రికల వారికి దక్కుతుంది. పత్రికలకు పనేం లేదా, చిన్న విషయాన్ని పెద్దగా చేసి, పబ్లిసిటీ ఇచ్చి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారు అని మాట్లాడుతున్నారు. కానీ ఒకటి మాత్రం అర్థం చేసుకోవాలి. అధికారంలో గల వారు ఏ చిన్న తప్పు చేసినా ప్రతిపక్షం వారు చిన్న దానినే

పెద్దదిగా చేసి, తప్పులు ఎత్తి చూపి, అటువంటివి జరగకుండా చేయడం ప్రతిపక్షాలవారి కర్తవ్యం. అది మరచిపోయి అపోజిషన్ వారినే, పత్రికలను అనడం భావ్యం కాదు. పని లేకుండా రోజూ ఏదో మాట్లాడతారు అనడం మంచిది కాదు. ఈ అంశం మానవత్వానికి సంబంధించినది. రాజస్థాన్‌లో అగ్రనటుడు సల్మాన్‌ఖాన్ ఈ రకంగా చేస్తే జైలులో పెట్టారు. అమితాబ్‌బచ్చన్ చట్టానికి వ్యతిరేకంగా పోతే ఎం.పి. సీటును వదులుకోవలసి వచ్చింది. వారి వ్యక్తిగత విషయాలు అవి. ఇప్పటి విషయానికి వస్తే, ఒక వైపున వరదలు వచ్చి, ఆస్తి, ప్రాణ నష్టాలు, పంట నష్టం వచ్చి, దుఃఖ సమయంలో ఉండగా, ముఖ్యమంత్రిగారు ప్రజలను సి.ఎం. రిలీఫ్ ఫండ్‌కు డొనేట్ చేయాలని వేడుకుంటున్నారు. లక్షలాది రూపాయలు పోగు చెయ్యడానికి చూస్తున్నారు. దుబారా చెయ్యవద్దని చెబుతున్నారు. మంత్రులను కూడా దుబారా చెయ్యరాదని అంటున్నారు. జన్మదినం చేసుకోవడం వ్యక్తిగత విషయం. జరుపుకోరాదని అనేది లేదు. అంత ఆడంబరంగా చేసుకో కూడదు. నిరాడంబరంగా చేసుకోవాలి. ప్రభుత్వంలో ఉండే అధికారులు కానీ మంత్రులు కానీ చాలా వరకూ సామాన్య జీవితం గడిపే ప్రయత్నం చేస్తే ప్రజలు వేలెత్తి చూపరు. అందుకుగాను ఇక ముందయినా పునరాలోచన చెయ్యాలి. అటువంటివి జరగకుండా జాగ్రత్త పడాలి. పదే పదే మన ముఖ్యమంత్రిగారు చెబుతూ ఉంటారు. అటువంటిది అయిదుగురు మంత్రులు ఒక్కసారిగా వెళ్ళారు. ప్రారంభోత్సవం అంటే ఒకరిద్దరు వెడతారు. విందు గురించి వెళ్ళినట్లుగా స్పష్టంగా వుంది. అభిమానంతో విందు ఏర్పాటు చేయ్యవచ్చును. సత్యనారాయణ ఏర్పాటు చేస్తే అతనిని అరెస్టు చేశాము. సర్వేయర్ నాగేశ్వరరావుని ఎందుకు అరెస్టు చేశారు? తిన్న వారిని ఎందుకు చెయ్యలేదు? సత్యనారాయణ విందు ఇస్తే, ఏం వంటలు చేశారు? జింకలు చంపారు. జాతీయ పక్షి నెమలిని చంపారు. ఇంకా కోళ్ళు, పాములు ఏమేం చేశారో అనవసరం. విందు ఆడంబరంగా చేశారు. వరదలువంటివి సంభవించినప్పుడు మానవతాదృక్పథంతో అవాయిడ్ చెయ్యాలి. ముఖ్యంగా అధికారంలో గల వారు దీనిని గమనించాలి. ప్రజల చేత ఎన్నుకోబడిన వారు. సామాన్య జీవితం గడిపే ప్రయత్నం చెయ్యాలి. అది జరగలేదు. రామకృష్ణ అనే ఒక అధికారిని ఎంక్వయిరీ ఆఫీసర్‌గా వేశారు. 13వ తేదీలోగా రిపోర్టు ఇవ్వాలని అన్నారు. వెంటనే రిపోర్టు ఇవ్వాలని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఆ అధికారి 13వ తేదీలోగా కాలేదని, రెండుసార్లు ఎంక్వయిరీకి వెళ్ళానని, సరైన రిపోర్టు ఇవ్వాలంటే 30వ తేదీ వరకూ గడువు కావాలని అడిగారు.

(బెల్)

ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌లో జరిగిన దానికి, ఫారెస్ట్ ఆఫీసర్‌తోనే ఎంక్వయిరీ చెయ్యడం న్యాయం కాదని నా ఉద్దేశ్యం. న్యాయం జరగాలంటే చీఫ్ సెక్రటరీతో ఎంక్వయిరీ చేయించండి. నేను సి.బి.సి.ఐ.డి. అనో, సి.బి.ఐ. అనో, జ్యుడిషియల్ ఎంక్వయిరీ

అనో అనడం లేదు. కనీసం సి.ఎస్.తో ఎంక్వయిరీ చేయించండి. అదే డిపార్ట్‌మెంట్ వ్యక్తి తప్పు చేశారు. మీరు ఇచ్చిన ఉత్తర్వులే లెక్క చెయ్యలేదు. 13వ తేదీలోగా చెయ్యండి. అంటే 30వ తేదీ వరకూ గడువు అడిగారు. ఇది నామమాత్రం. పత్రికలో వ్రాస్తున్నారు. ఎంక్వయిరీ చెయ్యలేదని, తెలుగుదేశం వారిని, మంత్రిగారికి దగ్గర గల వారిని ఎంక్వయిరీ చేశారని పత్రికలలో వస్తోంది. సమగ్రంగా, నిష్పక్షపాతంగా ఎంక్వయిరీ జరగాలంటే చీఫ్ సెక్రటరీతో ఎంక్వయిరీ చెయ్యాలని మా పార్టీ తరఫున కోరుతున్నాను. నేను ఉన్నాను. రెడ్డినయినా చిన్నప్పటి నుంచే మాంసం తినలేదు. కల్లు త్రాగలేదు. మన ఆచారాలను అనుసరించి శనివారం ఆంజనేయస్వామి పేరుతో మాంసం తినరు. గురువారం సాయిబాబా పేరుతో, శుక్రవారం లక్ష్మీదేవి కటాక్షం అని తినరు. ఈ మంత్రిగారు ఏం తిన్నారో కానీ పెరుగుతో తిన్నాను అన్నారు. వ్యక్తిగతంగా అనడం న్యాయం కాదు. రాజేశ్వరరావుగారు చెప్పారు. నెమలి జాతీయ పక్షి. ఒక గ్రామంలో పసిపిల్లలను ఆకర్షిస్తూ, ఒక్క రోజు కనబడకపోతే వారు దుంఖించే పరిస్థితి ఉంటుంది. నెమలి మన
2.20 మ. జాతీయ పక్షి. ఆ ఒక్క పక్షే కాదు. జింకలను చూసినా చాలామంది సంతోష పడతారు. వన్యప్రాణులతో ఎవరైనా డిన్నర్ ఇస్తే తెలుసుకుని ఇటువంటి దానికి తావు ఇవ్వకూడదు. దీనిపైన నిష్పక్షపాతంగా ఛీఫ్ సెక్రటరీగారి ద్వారా ఎంక్వయిరీ చేయించండి. ఎంత పెద్ద వారైనా మంత్రులు కాని, ఎం.ఎల్.ఏ.లు కాని, అధికారులు కాని ఎవరు తప్పు చేశారని భావిస్తే వారి పైన కఠినమైన చర్య తీసుకోండి. ఎంక్వయిరీ జరపకుండా మంత్రులను కాని ఎవరిని కాని రాజీనామా చేయమని మేము కోరడం లేదు. అలాగే సల్మాన్‌ఖాన్ విషయం వచ్చింది. ఎవరి విషయం అయినా పత్రికలలో వచ్చిన వార్తలను బట్టి అడవులలో ఉన్న ప్రజలను కూడా చైతన్యవంతం చేయడానికి ప్రచారం ఇచ్చారు. ప్రజలను చైతన్యవంతం చేసిన పత్రికల వారిని అభినందిస్తున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చిన దానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

Sri Asaduddin Owaisi:- Speaker Sir, whenever a cat drinks milk it closes its eyes and thinks that the world is not watching it. Now the present incident is just like that. On 13th October, 1998, a big dinner was hosted on the completion of three years as the Hon'ble Minister and dishes of animals of wild life, which are supposed to be protected, were served. The Hon'ble Chief Minister has started a programme once in a month, I believe Clean and Green Programme. Now when this incident has come to light in the newspapers, the Hon'ble Minister had gone on record and stated that on that particular day when the dinner was hosted, it was Saturday

and that he did not eat meat on Saturday, whereas as far as I know, according to the calendar, 13th October, 1998 happens to be Tuesday. I just want to know how the Indian polity and democracy is working on such levels, as one particular film actor named unfortunately Salmaan Khan was sent to jail and the Union Minister, Smt. Maneka Gandhi especially tried to make sure that he was sent to jail and the present Minister is not booked. I want to know from our vibrant Hon'ble Chief Minister whether the law is applicable to only people like film actors and common persons, and not to persons like Hon'ble Minister? When a film actor can be sent to jail, why can't the Minister be sent to jail? Out laws have been made only for common people. The Ministers should also be booked. His name should be there in the F.I.R. Sir, the Government, the Department or the police authorities are very happy in using the pen to write anybody's name. Who is responsible for this? Will the enquiry by a Chief Conservator of Forest, be enough? We want to know the facts. We want to know what is happening and who is responsible. who is behind it? Where are the cooks? Sir, it is very unfortunate that in this dinner, a very high Constitutional authority like the Hon'ble Speaker of Lok Sabha was there. It is very unfortunate. I am sad to name it. (Bell) Sir, it is there in the newspapers that he was there. The concerned Minister was there. Sir, through you I request the Government, if they are really interested in justice, not to go by the legal jargon of Wild Life Act, but no make an example to order C.B.I. enquiry. I request that a C.B.I. enquiry be ordered to let the people know the facts. Because Salmaan Khan belongs to a minority community he can be sent to jail. What about Ministers? There should a rule of law for each and everybody. I believe in the newspapers it appeared that a FAX from the office of Hon'ble Chief Minister was issued, wherein it was said that eating meat of wild animals is not a crime, but hunting a wild animals is a crime

What kind of words are being used to justify this inhuman act.

Speaker, Sir, I request that the C.B.I. enquiry should be ordered. Let the facts come out. Ministers or others-whoever are responsible they should be booked, so that people can understand the wild life law.

డాక్టర్ రావి రవీంద్రనాథ్ (తెనాలి):- అధ్యక్షా, ఈ రోజున రాష్ట్రం అంతా అధిక వర్షాలతో సతమతమవుతూ ఉంటే ఎంతో విలువైన కాలాన్ని ఈ రోజున పేపర్లలో వచ్చిన వార్త ఆధారంగా ఇంత సమయాన్ని కేటాయించారు. ఈ సంఘటన అక్టోబరు 13వ తేదీన ఖమ్మం జిల్లాలోని మర్లకుంట గ్రామంలో ఒక విందు జరిగినట్లు, ఆ విందుకు వన్య మృగాలను వధించి ఆహారం సప్లయ్ చేసినట్లు ఆ విందుకు కొందరు మంత్రులు హాజరయినట్లు పేపర్లలో వచ్చిన వార్తలను ఆధారం చేసుకుని చర్చ జరగాలని, దీనిని ఆధారం చేసుకుని మంత్రులు రాజీనామా చేయాలని, వారిని బర్తరఫ్ చేయాలని చాలా మంది వ్యక్తులు మాట్లాడడం జరిగింది.

(మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ఇన్ ది చైర్)

ఇందులో ప్రధానంగా మూడు అంశాలను గమనించాలి. అసలు ఆ విందు ఏ సందర్భంలో జరిగింది? జరిగితే ఆ విందుకు ఏమి వడ్డించారు అన్న దానికి సాక్ష్యాలు ఏమిటి? ఈ విందుకు బాధ్యులు ఎవరు? ఇది నాకు తెలిసినంతవరకు వేరుపల్లి హై లెవల్ ఛానల్ ఈ కాలువ 1962లో సర్వే చేయబడింది. 1972 లో ఫౌండేషన్ స్టోన్ వేసుకుని 1986 లో సర్వే చేయబడింది. 1972లో ఫౌండేషన్ స్టోన్ వేసుకుని 1986లో వర్క్ మొదలు పెట్టి 1989 లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేవరకు ఆ వర్క్ కొనసాగింది. మళ్లీ 1989-94 వరకు ఆ పని నిర్లక్ష్యం చేయబడితే 1994లో మళ్లీ ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఆ వర్క్ టేకప్ చేసి అక్టోబరు 13న ఆ కాలువలోకి నీరు వదిలిన సందర్భంగా ఒక పెద్ద ఫంక్షన్ ఏర్పాటు చేయడం జరిగింది. అదే రోజున అదే గ్రామంలో ఒక పి.హెచ్. సెంటర్‌కి ఒక బస్ స్టేషన్‌కి ఫౌండేషన్ స్టోన్ వేశారు. ఎం.ఆర్.ఒ. ఆఫీస్‌కు, ఎమ్.డి.ఒ. ఆఫీస్‌కు ఫౌండేషన్ స్టోన్ వేశారు. ఒక లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ప్రారంభం చేయడం జరిగింది. ఆ సందర్భంగా సంబంధిత మంత్రులు అక్కడ హాజరైన మాట వాస్తవం. కాదని కాదు. అయితే అధ్యక్షా, ఈ సందర్భంగా అక్కడ అధికారికంగా, అనధికారికంగా కాని ఫంక్షన్స్ జరిగాయి. అధికారికంగా జరిగిన ఫంక్షన్స్‌లో ఆ కాలువలోకి నీళ్లు వదిలిన

సందర్భంలో ఆ ప్రాంతంలోని రైతులు, ఆ రైతులకు నాయకత్వం వహిస్తున్న నాయకులు ఆ సంతోషంలో విందు ఏర్పాటు చేసిన మాట వాస్తవం. కాదనడం లేదు. అది కూడా పేపర్లో వచ్చిన వార్తల ప్రకారం కొండమల్లి సత్యనారాయణ అలియాస్ బుడ్డయ్య నాయకత్వంలో జరిగింది. పేపర్లో ఈ వార్త వచ్చింది. సత్యనారాయణ అలియాస్ బుడ్డయ్య దీర్ఘకాలం కాంగ్రెస్ పార్టీలోఉండి ఇప్పుడు కాంగ్రెస్ పార్టీకి దూరం అయ్యి.....

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మీ ముఖ్యమంత్రి కూడా కాంగ్రెస్ పార్టీలో ఉండి వచ్చిన వాడే.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్లీజ్ కమ్ టు ది సబ్జెక్ట్.

2.30 మ. డాక్టర్ రావి రవీంద్రనాథ్:- అధ్యక్షా, బుడ్డయ్యగారి ఆధ్వర్యంలో ఈ విందు జరిగినట్లుగా తెలుస్తున్నది. ఈ రోజున ఈ సంఘటనపైన రాష్ట్ర ప్రభుత్వం విచారణ కమిటీని వేసింది. ప్రజా ప్రాముఖ్యం క్రింద హైకోర్టులో రెండు రిట్ పిటీషన్స్ దాఖలు అయ్యాయి. సెంట్రల్ గవర్నమెంట్‌లో మన్ననగారు ఇన్వెస్టిగేషన్ జరుపుతున్నారు. ఇలా మూడు రకాల విచారణలు జరుగుతున్నాయి. మరి విచారణ రిపోర్టులో ఏమి వస్తుందో మనకు తెలియదు. ఒక వేళ వారు ఆరోపిస్తున్నట్లుగా వన్యమృగాలను సంహరించి ఆ మాంసం సప్లయ్ చేయబడి వుంటే ఆ విషయం విచారణలో నిర్ధారణ అయితే ఈ ప్రభుత్వానికి ఎవరిని కాపాడాలనే కోరిక లేదు. 1972వ సంవత్సరంలో వన్యమృగ సంరక్షణ చట్టం ప్రకారం రెండు యాస్పెక్ట్స్ వున్నాయి. అవి ఏమంటే ఒకటి విందు ఇచ్చిన వాళ్లది అపరాధం, అలాగే విందు పుచ్చుకున్న వాళ్లు కూడా అపరాధులు అవుతారు.

(అంతరాయం)

పేపర్లో వస్తున్న వార్తలను బట్టి కానీ, లేక వీరు మాట్లాడిన సందర్భాన్ని బట్టి కానీ మాస్తే కేవలం రాజకీయ లబ్ధి కోసం తెలుగుదేశం పార్టీ పైన బురద చల్లడం కోసం శాసనసభను ఒక వేదికగా వీళ్లు వాడుకుంటున్నారు. దీనికి అనుకూలంగా సాక్ష్యం చెప్పమని ఒక విలేఖరిని కిడ్నాప్ చేసి, బలవంత పెట్టి చిత్రహింసలు చేసినట్లుగా పత్రికలలో చూశాము. ఆ విలేఖరిని ఎ.పి.జె.7389 అనే కారులో కిడ్నాప్ చేస్తే సూర్యాపేటలో అతను

అతను కంప్లయింట్ చేసినట్లుగా పత్రికలలో వచ్చింది. వీటన్నిటిని చూస్తే కేవలం రాజకీయ లబ్ధి కోసం ప్రభుత్వం పైన విమర్శలు చేయడానికి ఎలాంటి మార్గాలు లేక, ఏ ఆధారాలు లేక ఇలాంటి నిరాధారమైన ఆరోపణలతో ప్రభుత్వం మీదకు దిగుతున్నారు తప్ప దీనిలో ఎంతవరకు వాస్తవం వున్నదనేది నిజ నిర్ధారణ కమిటీ ముందు కానీ, లేకపోతే కోర్టు ముందు కానీ, సెంట్రల్ గవర్నమెంట్ విచారణలో కానీ తేలవలసి వున్నది.

(ప్రధాన ప్రతిపక్షం నుంచి అంతరాయం)

అయ్యా ఆ పార్టీ వాళ్లు రైలు వ్యాగన్లు కానీ, యూరియా స్కాం కానీ టెలిఫోను కానీ, బోఫోర్స్ శతఘ్నులతో సహా జీర్ణించుకుపోయారు.

(ప్రధాన ప్రతిపక్షం నుంచి అంతరాయం)

ఉర్దూలో ఒక సామెత వున్నది. 'వెయ్యి ఎలుకలు తిన్న పిల్లి రుద్రాక్షమాల వేసుకుని మక్కా యాత్రకు వెడితే' ఎలా వుంటుందో ఆ రకంగా వీరి ఆరోపణలు వున్నాయి. దీనిలో ఎంతవరకు వాస్తవం వున్నదనేది ప్రజలు గ్రహిస్తున్నారు. ఇలాంటి అసత్య ఆరోపణలు మానివేసే సందర్భాలు రావాలని మనవిచేస్తూ ఈ అవకాశం ఇచ్చినందులకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు)

మిస్టర్ స్పీకర్:- ఫారెస్ట్ మినిస్టర్‌గారు మాట్లాడండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ముందుగా వెంకటరెడ్డిగారు మాట్లాడుతారు. తరువాత ఫారెస్ట్ మినిస్టర్‌గారిని మాట్లాడమనండి. లేకపోతే ముఖ్యమంత్రిగారిని చెప్పమనండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ఇప్పటికి అయిదు లేక ఆరు మంది సభ్యులు, ఫ్లోర్ లీడర్స్ కానీ, మిగిలిన సభ్యులంతా కూడా ఈ ఇష్యూ పైన మాట్లాడడం జరిగింది. ఇలాంటి ఇష్యూ పైన అసెంబ్లీలో చర్చ రావడం అనేది చాలా బాధాకరమైన విషయం. ఈ రోజు ఇక్కడ మాట్లాడినటువంటి గౌరవ సభ్యుల యొక్క ఆవేదన కానీ, వారు చెప్పిన పాయింట్లు కానీ నాగరిక పరిపాలనలో ఆలోచించుకోవలసిన అవసరం వున్నది. ఈ రోజు వైల్డ్ లైఫ్ ప్రొటెక్షన్ కానీ, వాతావరణ పరిరక్షణ కానీ ఒక వ్యక్తికే కాదు,

అందరి సమిష్టి బాధ్యత. ఆ బాధ్యతను మనం కాపాడుకోవలసిన అవసరం వున్నది. అదేవిధంగా ఈ రోజు, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత టోటల్‌గా ఎన్విరాన్‌మెంట్‌ను ప్రొటెక్ట్ చేయాలని, వన్యప్రాణులను ప్రిజర్వ్ చేసుకోవాలని ఇలా ఎన్నో కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. దీనిప్పైన ఎన్నో స్టెప్స్ తీసుకొని ఈ రోజు వన్యప్రాణుల సంరక్షణ కానీ, వాతావరణ పరిరక్షణ ఇలాంటివి చేసుకోవడం, అదే మాదిరిగా ఫౌండేషన్ చేయ్యడం, డీ గ్రేడ్ ఫారెస్ట్ ఇలాంటివి కూడా హెవీగా పెట్టాలని, వన సంరక్షణ సమితులు కానీ, గ్రీన్ కవర్ చేసుకోవాలని ఎన్నో కార్యక్రమాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మనం ఆలోచించినప్పుడు నేను ఒక్కటే హామీ ఇస్తున్నాను. చట్టాన్ని ప్రొటెక్ట్ చేయడం కానీ అదేమాదిరిగా ఈ రోజు వన్య ప్రాణులను రక్షించడానికి విత్ ట్రూ స్పిరిట్‌తో ఈ ప్రభుత్వం పని చేస్తున్నదని తెలియజేసుకుంటున్నాను. జరిగిన ఇన్సిడెంట్‌ను పేపర్లలో చూసిన తరువాత ఇమీడియట్‌గా వన సంరక్షణ కన్జర్వేటర్‌ను విచారణ చేయమని, చట్ట ప్రకారం ఎవరు తప్పు చేసినా వాళ్ళ మ్పైన చర్య తీసుకోమని స్పష్టమ్పైన ఆదేశాలు ఇచ్చానని తెలియజేసుకుంటున్నాను. చాలా మంది సభ్యులకు చట్టం తెలుసు. ఒక బాధాకరమ్పైన విషయం ఏమిటంటే ఇంతకు ముందు రాఘవరెడ్డిగారు, బాల్‌రెడ్డిగారు చెప్పినట్లుగా చాలా వరకు నేను మా మంత్రులకు పదే, పదే చెబుతున్నాను. డిన్నర్లు అవాయిడ్ చేయమని చెబుతున్నాను. కొంత మంది ప్రెజర్స్‌తో మోహమాటంతో వెళ్ళి కొన్ని సమస్యలు తెచ్చుకునే పరిస్థితులు వస్తున్నాయి. అందుకని నేను వేళ్ళినంతవరకు చెబుతున్నాను. దండలు కానీ, పెద్ద పెద్ద అర్చీలు కాని, సన్మానాలు కానీ లేకపోతే ఆడంబరాలు నిలిపి ప్రజల ముందుకు వెడుతున్నాను. నేను ఎప్పుడు వెడుతున్నానో ఎవరికి చెప్పకుండా ప్రజలలోకి వెడుతున్నాను. ప్రజలు బ్రహ్మాండంగా రిసీవ్ చేసుకునే పరిస్థితి వున్నది. దురదృష్టవశాత్తు కొంత మంది మాకు కూడా ఒత్తిడులు తెస్తున్నారు. వారి ఇంటికి భోజనానికి రమ్మని, వారి ఇంటి వరకు వచ్చి పొమ్మని చెబుతున్నారు. ఈ విధంగా ఒక్కొక్కసారి మొహమాటం కోసం వెళ్ళినా

2.40 యిలాంటి సమస్యలు వస్తున్నాయి. ఎవరయినాసరే ఒక గెస్ట్ వచ్చినప్పుడు,
మ. ఫలానా ఐటం వండండి అని ఎవరూ అడగరు. అవతలివాడు తన పరిస్థితి బట్టి ఏర్పాట్లు చేస్తాడు. మనం ప్రధానమంత్రిని విందుకు పిలుస్తూ వుంటాము. హోస్ట్ తయారు చేసి పెడతాడు తప్ప మనం ముందుగా చెప్పి ఫలానావన్నీ కావాలని కోరే సమస్యే వుండదు. నేను ఈ విషయంలో బాధపడుతున్నాను. మనం ఆలోచించవలసిన అవసరం వుంది. ఎథిక్స్ కమిటీ వుంది. ఈ యిన్సిడెంట్‌కు సంబంధించి ఒక హామీ యిస్తున్నాను. లా టేక్స్ యిట్స్ ఓన్ కోర్స్ ఆఫ్ యాక్షన్. దాన్ని అంగీకరించడానికి మొదటే వుంటాము. ఎవరయినాసరే, ఎంత పెద్దవారయినా సరే _ యింప్లిమెంట్ చేయడంలో వెనుకాడే సమస్యే లేదని తెలియజేస్తున్నాను. శ్రీ సిహెచ్. రాజేశ్వరరావుగారు మాట్లాడుతూ ఒక విషయం చెప్పారు. ఈ అంశానికి సంబంధించి ఎంక్వయిరీ చేయడంలో సంబంధిత అధికారిని వేస్తే

సరియగు సమాచారం రాదని వారు చెప్పారు. దానికి కూడా నేను ఒప్పుకుంటున్నాను. సియస్‌గారికి ఎక్కువగా వర్క్ వుంటుంది. అందువల్ల సీనియర్ ఐఏయస్ ఆఫీసర్‌ను వేసి ఎంక్వయిరీ చేయించి, యాక్ట్ ప్రకారం యాక్షన్ తీసుకుంటానని మీకు తెలియజేసు కుంటున్నాను. ఇందులో ఏ మాత్రం కాంప్రమైజ్ అయ్యేది లేదని తెలియజేసుకుంటున్నాను. ఒక్కొక్కసారి బాధవేస్తూ వుంటుంది. నిన్న ఉదయం నేను హౌస్‌లో మీ పర్మిషన్ తీసుకొని, విశాఖపట్నంలో భారీ తుఫాను రావడంవల్ల ప్రజలకు జరిగిన ఆస్తినష్టం మొదలైనవి పరిశీలించడం కోసం నేను బయలుదేరుతే ఏ విధంగా అక్కడి నుండి – కాంగ్రెస్ పార్టీ సభ్యులనుద్దేశించి – స్లోగన్స్ యిచ్చారో అదివారో తమరు కూడా చూశారు. ప్రతి అంశాన్ని రాజకీయం చేసి, రాజకీయలబ్ధి పొందాలని వారు చూస్తున్నారు. రాష్ట్రంలో ఒక పక్క వరదలు తీవ్రంగా వచ్చాయి. వరదలు, సైక్లోన్స్ వచ్చిన సందర్భంలో, డిన్నర్స్‌కు మనం ఖర్చు చేయడం కరెక్టు కాదు. వరదలు వచ్చి రాష్ట్రం అంతా దెబ్బతిన్నప్పుడు 24 గంటలు ఒకే యిష్యూ పైన రాజకీయం చేయడం, అసలు విషయాన్ని వొదిలిపెట్టడం నేరం అవుతుంది, తప్పు అవుతుంది అని తెలియజేసుకుంటున్నాను. సభలో వుండే సభ్యులందరినీ కోరుతున్నాను. రేపు ఎల్లుండి ఎథిక్స్ కమిటీ గురించి డిస్కస్ చేద్దాము. కోడ్ ఆఫ్ కాండక్ట్ పెట్టుకుందాము. హంగామాలు, డిన్నర్స్, పెద్ద పెద్ద ఆర్భాలు మొదలైనవి రాజకీయ నాయకులు ఎవరు చేసినా, ఆ డబ్బును ప్రజల నుండి కలెక్ట్ చేయాలే తప్ప మరో విధంగా రాదు. రాజకీయ నాయకులు, పార్టీలు ఎంత సింపుల్‌గా వుంటే ప్రజల్లో అంత గౌరవం పెరుగుతుంది. ఆ విధంగా చేయడానికి నాకు అభ్యంతరం లేదని తెలియజేస్తున్నాను. ఈ విషయంలో నేను స్పష్టంగా తెలియజేసుకుంటున్నాను జరిగిన యిష్యూకు సంబంధించి చట్టం వుంది. చట్టం గురించి అందరికీ తెలుసు. చట్టంలో వున్న ప్రకారం యాక్షన్ తీసుకోవలసిన అవసరం 'వున్నది. చట్ట ప్రకారం అన్ని చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా వుందని తెలియజేసుకుంటున్నాను. వైల్డ్ లైఫ్ ప్రొటెక్షన్‌కు, కంజర్వేషన్‌కు, ఎన్విరాన్‌మెంటల్ ప్రొటెక్షన్‌కు ఏయే చర్యలు తీసుకోవాలో ఆ చర్యలన్నీ తీసుకుంటామని తెలియజేసుకుంటున్నాను. సీనియర్ ఐఏయస్' ఆఫీసర్ ద్వారా ఎంక్వయిరీ చేయిస్తానని తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి:– ప్రభుత్వం కొన్ని విషయాల్లో గట్టి నిర్ణయం తీసుకోవలసిన అవసరం వుందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. జరగబోయే కార్యక్రమాలకు సంబంధించి ముందుగా అడ్వర్‌టైజ్‌మెంట్స్ యిస్తూ వుంటారు. ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ కానివ్వండి, పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్ కానివ్వండి, యితర డిపార్ట్‌మెంట్స్ కానివ్వండి అడ్వర్‌టైజ్‌మెంట్స్ యిస్తూ వుంటాయి. తుమ్మల నాగేశ్వరరావుగారి మూడు సంవత్సరాల పదవీకాలం పూర్తి అయిన సందర్భంగా పంచాయితీరాజ్, ఆర్.అండ్.బి. వారు అడ్వర్‌టైజ్ మెంట్స్ యిస్తూ వుంటారు. అటువంటి పద్ధతి మంచిది కాదని మనవిచేస్తున్నాను.

All the Government Departments are doing this. This is nothing but public money. ప్రాజెక్టు యినాగరేషన్ విజయోత్సవ సందర్భంగా, పోలీస్‌స్టేషన్ ప్రారంభోత్సవ విజయోత్సవం సందర్భంగా అంటూ ప్రభుత్వపరంగా అడ్వర్టైజ్‌మెంట్ యివ్వడం మంచిది కాదని. దాన్ని కర్బ్ చేయవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. It is a fact that an advertisement was given with regard to the same in the press. It has also bee stated that nearly Rs. 18.00 lakhs were spent on these advertisements. A note has been circulated stating that enquiry is already over and the Forest Range Officer, in the first instance, submitted stating that no such incident happened. This report I am reading from the notes circulated by the Government which is in the name of Sri K.E. Prabhakar. It was told that the Divisional Forest Officer, Khammam, ordered an enquiry to be conducted by the Forest Range Officer, who in turn gave his report on 3-11-1998, stating that no evidence was collected with regard to the incident. Sir, this is the attitude of the Government. What we can expect from Sri Ramakrishna, who is nothing but a mere forest range officer? దీనిలో న్యాయం జరగాలంటే సిబిఐ ఎంక్వయిరీ కావాలని అడుగుతున్నాము. రామకృష్ణ అనే వ్యక్తి ఎంక్వయిరీ చేశారు. యింకా ఎందుకు అడుగుతున్నారో తెలీదని వారు అంటున్నారు. ఎవిడెన్స్ సరిగా లేదనే విషయం పేపర్స్ ఘోషిస్తున్నాయి. ఇదే దృష్టిలో వుంచుకోవాలి. టైమ్ బౌండ్ ప్రోగ్రామ్స్ క్రింద ఎంక్వయిరీ చేసి శాసనసభకు తెలియజేయవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. సెక్షన్ 44 క్రింద వున్న అంశాలను తమ అనుమతితో చదువుతాను.

Only the person, who has been granted a licence under sub-section-4, should carry on business. All these means that onlythe person who is having the licence can only deal with the meat, but not others. ముఖర్జీగారు అన్న పాయింట్‌కి వస్తాను. ముఖర్జీగారు నిన్న స్టేట్‌మెంట్ యిచ్చారు. ఈటింగ్ ప్లేస్ గురించి చెప్పారు. There was also a description of eating place in the Act. Eating place means a hotel, restuarant or any other place, wherein the meat was served, on payment. ఈటబుల్ ప్లేస్ అనేచోట, ప్రొక్యూర్ చేసినా, ఇతరులకు పేమెంట్ చేసినా నేరమే. ఎవిడెన్స్ కూడా వుంది. పర్ఛేజ్ చేసినట్లు, పేమెంట్

చేసినట్లు కనబడుతున్నది. ఈటింగ్ ప్లేస్ అనేదానికి అప్లయ్ కాదని ముఖర్జీగారు చెప్పింది భావ్యం కాదని మనవిచేస్తున్నాను. ముఖ్యమంత్రిగారిని కూడా రిక్వెస్ట్ చేయదలచుకున్నాను. Suppose, something has happened in the State, ముందు స్టేట్‌మెంట్ యిచ్చారు. కాదంటారు, ఆ తరువాత ఔనంటారు. తరువాత ఎంక్వయిరీ వేశారు. ఇది న్యాయం కాదు, పద్ధతి కాదు అని మనవిచేస్తున్నాను. Stating before enquiry that nothing has happened or happenes, is not good. శ్రీశైలం ప్రాజెక్టు విషయంలో కూడా అట్లాగే చేశారు. తరువాత ఎంక్వయిరీ ఆఫీసర్‌ను వేస్తే ఏమి న్యాయం జరుగుతుంది?

2.50 మ. శ్రీ పి. రామయ్య.- సార్, గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఏదో ఐ.ఎ.ఎస్. ఆఫీసర్‌తో ఎంక్వయిరీ చేయిస్తామన్నారు. ఎవరిని రక్షించాలని లేదని కూడ చెప్పారు. అయిదుగురు మంత్రులు విందుకు హాజరయి ఉన్నారు. ఆ విందు యొక్క స్వరూపం మనం చూసినట్లయితే ప్రభుత్వాధికారులు, మందిమార్బలం అంతా వచ్చారండి. అధికార అహంకారాన్ని చాటిచెప్పడానికి అన్నట్లుగా, మా అహంకారాన్ని చూడండి, మా అధికారం చూడండి అంటూ జాగ్రత్త సుమా అని లోకానికి చాటుకొనే దానికి ఆ విందు ఏర్పాటు చేసినట్లుగా ఉంది. దానిని అందరూ గమనించాలని కోరుతున్నాను. దీనిని మనం విస్మరిస్తే మాత్రం సరైనది కాదు ...

(శ్రీమతి వై. సీతాదేవి నుండి అంతరాయం)

Mr. Speaker:- Don't make commentary. You have no business to talk. Please take your seat.

శ్రీమతి వై. సీతాదేవి (ముదినేపల్లి):- అట్లా మాట్లాడితే ఎట్లా సార్?

(ఈ దశలో సి.పి.ఎం. సభ్యులు మరియు తెలుగుదేశం పార్టీ సభ్యుల మధ్య వాగ్వివాదం

Mr. Speaker:- It is not good on your part. Sitadevi Garu you have no business to talk, please take your seat. (addressing Sri P. Ramaiah) What is your clarification? Already, it is 3'0 clock.

శ్రీ పి. రామయ్య:- ఇది ఇక్కడికే పరిమితమైన విషయం కాదు. మన దేశానికి, మొత్తం పర్యావరణ పరిరక్షణకు, వన్యమృగాల సంరక్షణకు సంబంధించిన విషయం.

ఇదేదో మన గవర్నమెంట్‌కు, మన మంత్రులకు, మన ప్రజలకు సంబంధించినది కాదు. మొత్తం ప్రభుత్వం యొక్క ప్రతిష్ఠ ఇందులో ఉంది. మీరేమో అనుకొంటున్నారు అందువల్ల ఇందులో రాజకీయ నాయకుల ప్రతిష్ఠ ఇక్కడ ఉంది. ఐ.ఎ.ఎస్. ఆఫీసర్‌తో ఎంక్వయిరీ చేయిస్తాం, చట్టం తన పని తాను చేసుకొంటూ పోతుందంటున్నారు. ఎట్లా చేయనిస్తారు అనే అనుమానం కలుగుతున్నది. అరెస్టు అయిన మూడు రోజులకే తిరిగి వచ్చాడు. ఏమిటండీ – ఎక్కడ ఉంది చట్టం? చట్టాన్ని పనిచేయనిస్తారా? దానికి ఐ.ఎ.ఎస్. ఆఫీసర్ సరిపోతాడా? కాబట్టి గౌరవ ముఖ్యమంత్రిగారు మన ప్రతిష్ఠ, రాష్ట్ర ప్రతిష్ఠ కాపాడదలచుకొంటే, సి.బి.ఐ.తో ఎంక్వయిరి జరిపించాలని కోరుతున్నాను. ఆ తరువాత ప్రభుత్వ ఇష్టం.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– సార్, ముఖ్యమంత్రిగారు చెప్పారు. చట్టం తన పని తాను చేసుకొంటూ పోతుందని. వన్యప్రాణుల సంరక్షణ చట్టం ఏదయితే ఉందో, చట్టం తెలియని వారికి చట్టం గురించి చెపితే బాగుంటుంది. చట్టాల్ని రక్షించవలసిన మంత్రులే మంది మార్బలంతో, అక్కడ ఉన్న కలెక్టరుగారు, ఎస్.పి.గారు, అక్కడి జిల్లా అధికారులలో సహా విందుకు హాజరయ్యారు. జిల్లా అధికారులు అడ్వరటైజ్‌మెంట్స్ ఇచ్చారు. వైన్ షాప్స్‌ను కూడ వదలకుండా కోట్లాది రూపాయలు ఖర్చు చేసి అడ్వర్టైజ్‌మెంట్స్ ఇచ్చారు. నేను మీ ద్వారా మనవిచేసేదేమిటంటే, ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్. అధికారులు కూడ అక్కడికి భోజనానికి వెళ్ళారు. ముఖ్యమంత్రిగారు "ఈటీవి"కి ఇంటర్వ్యూ ఇచ్చినప్పుడు ఎటువంటి డిన్నర్ జరగలేదని చెప్పడం జరిగింది. మరి ఇక్కడకు వచ్చిన తరువాత రామకృష్ణ అనే ఆఫీసర్‌ను ఎంక్వయిరీ ఆఫీసర్‌గా వేయడం జరిగిందని చెప్పారు. ఆ విందులో అయిదుగురు క్యాబినెట్ మినిస్టర్స్, లోక్‌సభ స్పీకర్ ఉన్నారు. వీరందరి మీద ఆ చిన్న ఆఫీసర్ ఏ విధంగా విచారణ జరపగలడు. ఎప్పుడయితే ముఖ్యమంత్రిగారు అటువంటి డిన్నర్ జరగలేదని అన్నారో, ఏ చీఫ్ సెక్రటరీ, ఏ ఐ.ఎ.ఎస్ ఆఫీసర్ అయినా ముందుకు వచ్చి ఎంక్వయిరీ చేసే ధైర్యం, దమ్ము ఉంటుందా? నేను మీ ద్వారా మనవిచేసేదేమిటంటే, మా సి.ఎల్.పి. అక్కడకు వెళ్ళినపుడు వెంకటేశ్వరరావు అనే వ్యక్తి వాస్తవాలు చెప్పాడు. అయితే తరువాత అతని భార్యను రామకృష్ణ ముందు హాజరుపరచి, తన భర్త తాగి, స్టేట్‌మెంట్ ఇచ్చాడని ఆమె చేత చెప్పించారు సాధారణ అధికారులతో ఎంక్వయిరీ జరిపిస్తే సాక్ష్యాలను రానీయరు. ఆపేస్తారు. అందువల్ల నేను మనవి చేసేదేమిటంటే, ముఖ్యమంత్రిగారు ఎప్పుడూ క్లీన్ అండ్ గ్రీన్ అంటూ ఉంటారు. ఎనిమల్స్ మొత్తం క్లీన్ అయిపోతున్నాయి. మొత్తం 17 రకాల వన్యమృగాల మాంసాలతో భోజనం పెట్టడం జరిగింది. ఒక్క మంత్రికూడ మాట్లాడటం లేదు. వారికి ధైర్యం లేదు. ఇంత మంది ఇక్కడ కూర్చొన్నారు కాదు అని చెప్పే వారు కనబడటం లేదు. ముఖ్యమంత్రిగారు "లా విల్ టేక్ ఇట్స్ ఓన్ కోర్స్ ఆఫ్ యాక్షన్" అన్నారు. సి.బి.ఐ.

ఎంక్వయిరీ చేస్తే, లా వేరే దిక్కుకు పోతుందా? ఐ.ఎ.ఎస్. ఆఫీసర్ చేస్తే మరో దిక్కుకు పోతుందా? మీకు నైతిక విలువలుంటే, మీకు నైతిక బాధ్యత ఉంటే మీరు వెంటనే ఆ క్యాబినెట్ మినిస్టర్స్‌ను సస్పెండ్ చేయండి. లేకపోతే రాజీనామా అడగండి. వారి మీద పోలీసు కేసు పెట్టండి. సల్మాన్‌ఖాన్‌ను ఏ విధంగా అయితే జైలులో పెట్టారో, అదేవిధంగా ఈ మంత్రులను జైలులో పెట్టండి. అప్పుడే మీకు నైతిక విలువలున్నట్లు. ఆ విధంగా చేయడానికి మీ ప్రభుత్వానికి దమ్ము, ధైర్యం ఉందా? మీకు సిగ్గు లేదు. ఊరికే చెపుతారు లా విల్ టేక్ ఇట్స్ ఓన్ కోర్స్ ఆఫ్ యాక్షన్ అని. మీరు సి.బి.ఐ. ఎంక్వయిరీ వేయండి. మినిస్టర్స్‌ను డిస్‌మిస్ చేయండి. ఈ మంత్రుల మీద కేసులు పెట్టాలి ...

మిస్టర్ స్పీకర్:- జ్యోతుల వెంకట అప్పారావు ....

(ఈ దశలో శ్రీమతి వై. సీతాదేవి మరియు కాంగ్రెస్ పార్టీ సభ్యుల మధ్య వాగ్వివాదం)

I called Jyothula Venkata Appa Rao. Sitadevi Garu, what is this? It is not good on your part.

శ్రీ జ్యోతుల వెంకట అప్పారావు (జగ్గంపేట):- అధ్యక్షా, గౌరవ ప్రతిపక్షాలు ఆరోపణలు చేయడం జరుగుతున్నది. అయితే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర శాఖాధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డిగారు ఇటీవల పాదయాత్రల సందర్భంగా మా నియోజకవర్గానికి వచ్చిన సందర్భంగా ఆ పార్టీకి చెందిన వ్యక్తులు 9-10-1998న .....

(కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

**Mr. Speaker:- I have not permitted. Already, I have disconnected the mike. Please come to the subject. What is your clarification?**

శ్రీ జ్యోతుల వెంకట అప్పారావు:- రాజశేఖర్‌రెడ్డిగారు పాదయాత్ర చేసిన సందర్భంగా అక్కడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిన అత్తులూరు నాగభైరవ ఇచ్చిన విందులో దుప్పులు మొదలైన వన్యమృగాలను చంపి, వాటి మాసంతో విందు ఏర్పాటు చేయడం జరిగింది ....

మిస్టర్ స్పీకర్:- క్లారిఫికేషన్ అడగండి.

శ్రీ జ్యోతుల వెంకట అప్పారావు:- అక్కడి వన్యమృగాలను వధించి, మా తూర్పు గోదావరి జిల్లా అడవుల్లో దుప్పులను వేటాడి, ఆ కాంగ్రెస్ పార్టీ నాయకులే స్వయంగా విందు ఏర్పాటు చేయడం జరిగింది ....

Mr. Speaker:- That is a different subject, You give notice separately.

శ్రీ జ్యోతుల వెంకట అప్పారావు:- ఈ రోజు ముఖ్యమంత్రిగారు ఐ.ఎ.ఎస్. ఆఫీసర్‌తో ఎంక్వయిరీ జరిపిస్తామని చెప్పారు కాబట్టి, ఆ ఎంక్వయిరీలోనే మా తూర్పు గోదావరి జిల్లా విందును కూడ చేర్పించి, ఎంక్వయిరీ జరిపించవలసిందిగా కోరుతున్నాను...

(రెండు విషయాల మీద సి.బి.ఐ. ఎంక్వయిరీ జరిపించండి అని కాంగ్రెస్ పార్టీ సభ్యులు అన్నారు)

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- సి.బి.ఐ. ఎంక్వయిరీ వేయండి. అన్నీ తెలుస్తాయి.

Mr. Speaker:- Your leader has demanded that. Please take your seat. Your leader has sufficiently demanded, please take your seat. (addressing Sri Jyothula Venkata Appa Rao) Leader of the House is on his legs, please resume your seat. You have to follow the proceedings.

3.00 మ. శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ఒక నలుగురైదుగురు మళ్లీ మాట్లాడేరు. నేనింతకు ముందే చెప్పాను, సల్మాన్‌ఖాన్ యిష్యూని రెయిజ్ చేశారు ఆ యిష్యూతో దీనిని కంపేర్ చేయడం సరికాదు కాము. దీనిని సమర్థించడం కోసం పోవడం లేదు వైల్డ్‌లైఫ్ శాంక్చ్యువరీలో వారు చంపేరని వారిమీద అభియోగం కాని యిక్కడ వీళ్ళు భోజనానికి వెళ్లేరు. ఇప్పుడే నెహ్రూ మాట్లాడుతూ ... లో విషయం కూడా చెప్పారు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- సి.బి.ఐ. ఎంక్వయిరీ వేయమనండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఈ రోజు మనం ఆలోచించాల్సింది, నేను యింతకు ముందే చెప్పాను, డిన్నరుకు పోయేటప్పుడు మాకు అక్కడ ఏం తిండి పెడతారని ఎవరూ అడగరు. ఈ రోజు చూస్తే, గాదె వెంకటరెడ్డిగారు అడ్వర్టయిజుమెంట్సు గురించి

చెప్పారు. 3 సంవత్సరాల నుంచి, మెసేజెస్ యిచ్చే అడ్వర్టయిజుమెంట్స్ తప్ప యింకేమీ యివ్వకూడదని అనుకోవడం జరిగింది. హైదరాబాదులో ఎడ్వర్టయిజుమెంట్స్ కూడా ఏదైనా ఒక అకేషనులో, ప్రోగ్రాములో ప్రజలకు మెసేజ్‌గా తీసుకోవడానికే తప్ప మిగతా వాటిని కట్ చేస్తున్నాము. We will take all precautions in future. ఇంతకుముందు చెప్పినట్లు, ఢిల్లీలో నేను మాట్లాడినదానిని కూడా వక్రీకరిస్తున్నారు. నేను బయలుదేరివెడుతూ ప్రధానమంత్రిగారితో యింటర్వ్యూకు పోతూపోతూ మధ్యలో ఒక టి.వి.వారు నాగేశ్వరరావుగారి డిన్నరు గురించి అడిగితే, డిన్నరు గురించి యిప్పుడెందుకని, I am not going to answer, I will answer afterwords అన్నాను దానిని కూడా వక్రీకరించి అసలు డిన్నరే జరగలేదని నేను చెప్పినట్లు మాట్లాడుతున్నారు. మీరు అర్థం చేసుకోవాలి. రాష్ట్ర ప్రజలందరూ చూస్తున్నారు. ఈ విషయాన్ని ఎవరూ ఏమీ చెప్పనక్కరలేదు. ప్రతిరోజూ, ప్రతి ఒక్కరూ అసెంబ్లీలోనూ, బయటా కూడా ఏ రాజకీయ పార్టీ ఏ విధంగా ప్రవర్తిస్తున్నదో చూస్తున్నారు. నేను ఒకటే చెబుతున్నాను. ఇది సెంట్రల్ యాక్టు. దీనికి ఎమెండుమెంట్సు తేవాలంటే మనం అందరం కూర్చుందాము. అతిక్రమించిన వారిపై సివియర్ యాక్షను తీసుకోడానికి ఏమేమి చర్యలు తీసుకోవచ్చునో చెప్పవచ్చు. We will take action. ఆ యాక్టు ప్రకారం ఏమి చర్యలు తీసుకోవాలో తప్పకుండా ఐ.ఎ.ఎస్. ఆఫీసరు చేత ఎంక్వయిరీ చేయిద్దాం. ఎవరు దోషులైనా సరే నూరు శాతం యాక్షను తీసుకుందాం. అంతేకాని రకరకాలుగా, సి.బి.ఐ. అని, మరొకటని కాకుండా, గవర్నమెంటుకు యాక్షను తీసుకునే బాధ్యత వుంది. యాక్షను తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, యిందులో 2 విషయాలున్నాయి. రెండు లింకులు ఉన్నాయి. డిన్నరు జరిగిన రోజున భారీ వర్షాలు పడి ప్రజలంతా చావు బ్రతుకుల్లో వున్నారు. పంటలు నష్టం అయ్యాయి. ఒక్క మినిస్టరు కూడా హైదరాబాదులో లేరు. శ్రీశైలం ప్రాజెక్టు కింద మేజర్ ఇరిగేషన్ ఎస్.ఇ. లేరు. రెవెన్యూ మినిస్టరును కాంటాక్టు చేస్తే ఆయన లేరు. వీరంతా డిన్నరుకు పోయినందువల్ల, మానవులు చేసిన దానికి, ముఖ్యమంత్రిగారి ఇన్‌స్ట్రక్షన్సు వల్ల, రిసెప్షను వల్ల ఈ వరదలు వచ్చాయి. దీనికి ఈ డిన్నరే కారణం. వారే బాధ్యులు. ముఖ్యమంత్రిగారు చట్టం ప్రకారం పోతామంటున్నారు. వారు ఒప్పుకున్నారా? మంత్రులు తిన్నారని చెప్పమనండి.

**Mr. Speaker:-** Your demand has not been accepted by the Government. Why do you repeat it so many times?

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- చట్టాన్ని రక్షించాల్సిన ఐదుగురు మంత్రులు యిన్‌స్ట్రక్షన్సు యిస్తే వన్యమృగాలను వేటాడి, భోజనం పెట్టమని చెప్పిన ఆ నలుగురి

మంత్రులతో భోజనం చేసిన వారి మీద యాక్షను తీసుకోమంటే 'లా' స్టడీ చేస్తుందంటారు. లా కాలేజీ ఏదైనా పెడుతున్నారా? ఇంజనీరింగు కాలేజీలు, మెడికల్ కాలేజీలు అయిపోయాయి. ఇప్పుడు లా కాలేజీ పెడుతున్నారా? అధ్యక్షా, అక్కడ అధికార దుర్వినియోగం చేస్తున్నారు, ఫంక్షనుకు చేస్తున్నారు. వెంటనే ముఖ్యమంత్రిగారు తుమ్మల నాగేశ్వరరావుగారిని మంత్రివర్గం నుంచి డిస్మిస్ చేయాలి. అరెస్టు చేసి జైలుకు పంపాలి. మిగతా మినిస్టర్లు రాజీనామా చేయాలి. వెంటనే సి.బి.ఐ. ఎంక్వయిరీ వేయించాలి.

Sri Asaduddin Owaisi:- Speaker, Sir, in the interest of justice I have demanded C.B.I. inquiry but the Government has not accepted to it. People are quiet, they will give their judgement in Peoples' Court. The Hon'ble Chief Minister is not conceding to our demand. He is trying to protect somebody. Hence, I am staging a walk out.

(Sri Asaduddin Owaisi staged a walk out from the House)

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- అధ్యక్షా, దురదృష్టం. ఈ యొక్క సంఘటన నా జిల్లాలో, నా నియోజకవర్గంలో, ఒక కరువు పీడిత ప్రాంతమైన (జిల్లా ఎమ్మెల్యేలకు కూడా తెలుసు) ఈ బేతిపల్లి హైలెవెల్ కెనాల్ పథకం అత్యంత రాజకీయపరమైన చిక్కులలో చిక్కుకుని 1962వ సంవత్సరం నుంచి 50 చెరువులకు, 50 గ్రామాలకు జీవనాధారమైన, 1962లో సర్వే చేయబడి, 1972లో శంకుస్థాపన చేయబడి, పూజ్యులు ఎన్.టి. రామారావుగారి కాలంలో 1986లో ఇ.ఇ.సి. ఫండ్సు ద్వారా పనులు మొదలుపెట్టబడి, మళ్ళీ 1989లో కాంగ్రెసు ప్రభుత్వ కాలంలో ఆపుచేయబడి, ఆనాడు యిదే శాసనసభలో బ్రతికున్న బోడేపూడి వెంకటేశ్వరరావుగారు, పువ్వాడ నాగేశ్వరరావుగారు ఆ విధంగా ఆపినందుకు పెద్ద ఎత్తున ఆందోళన చేయడం, అప్పుడు కూడా ప్రజలలో ఈ పథకం కోసం అనేక పోరాటాలు చేయడం, తర్వాత మళ్ళీ తెలుగుదేశం ప్రభుత్వ కాలంలో ఈ పథకానికి రూపకల్పన చేయడంతోబాటు, పూర్తి చేయడం జరిగింది. ఈ సంవత్సరం మొట్ట మొదటిసారిగా అక్కడ వున్న 50 చెరువులకు కూడా నీళ్ళు రావడం, ఆ రోజున ఆ సందర్భంలో ఆ ప్రాంత ప్రజలు మొత్తం పెద్ద ఎత్తున పూజ్యులు ఎన్.టి. రామారావుగారి పేరు దానికి పెట్టాలని, పెద్ద కార్యక్రమం తలపెట్టి, సుమారు 60-70 వేల మంది ఉదయం నుంచి కురుస్తున్న వర్షంలో కూడా 30 వేల గొడుగులతో ఉండి ఆ సమావేశానికి పోవడానికి మాకు సాయంత్రం 5 గంటల వరకూ కూడా కుదరకపోతే మీరు వచ్చే వరకూ

వర్షంలో వుంటామని, ఎట్టి పరిస్థితులలోనూ కూడా మీరు ఆ కార్యక్రమానికి రావాలని, యిది ఈ ప్రాంత రైతుల చిరకాల వాంఛ అని, కాబట్టి ఉత్సవానికి తప్పకుండా రావాలని మళ్లీ ఫోను చేస్తే 5 గంటలకు కారులో బయలుదేరి వెళ్లిన మాట వాస్తవం. అదే సందర్భంలో మండల కేంద్రంలో ఒక ప్రైమరీ హెల్తు సెంటరుకు శంకుస్థాపన చేశాం. ఒక బస్సు స్టేషనుకు శంకుస్థాపన చేశాం. ఒక ఎమ్మార్వో కార్యాలయానికి శంకుస్థాపన చేశాం. ఒక ఎండివో కార్యాలయానికి శంకుస్థాపన చేశాం. అదేవిధంగా 1978లో శంకుస్థాపన చేసి ఆగిపోయిన ఎంసూర్ ఎత్తిపోతల పథకానికి ముఖ్యమంత్రిగారు యిచ్చిన నాబార్డు నిధులతో శంకుస్థాపన చేశాం. ఈ 5 పథకాలకు సంబంధించిన, 5 గురు మంత్రులను ఆ రోజు ఆహ్వానించిన మాట నిజం. ఆ వర్షంలో అర్థరాత్రి 12 గంటల వరకూ ప్రజలు అక్కడ నిలుచోడానికి, కూర్చొడానికి స్థానం లేకుండా, వరి మళ్లల్లో 6 గంటలు ఏకధాటిగా నిలుచున్న విషయం ఆంధ్రప్రజానీకానికి తెలియజేస్తున్నాను. ప్రజల కోసం పోయాం. ప్రజల కార్యక్రమానికి పోయాం. అక్కడ వున్న అవసరాల దృష్ట్యా పోయాం. తిండి కోసం ఏ మినిస్టరూ 400 కిలోమీటర్లు కారులో పోడు. అదేవిధంగా
3.10 మ తిండి తినడానికి ఎక్కడికో వెళ్లి తినవలసిన అవసరం లేదు. అనుకొంటే ఎక్కడయినా తినవచ్చు. కానీ దురదృష్టం. ఏమి జరిగిందో తెలియదు. ఏమి తిన్నారో తెలియదు. ఆ రోజు అర్థరాత్రి 12 గంటలకు పూజ్యులు స్పీకర్‌గారు ఢిల్లీ వెళ్లవలసిన అవసరం ఉంది అర్థరాత్రి వస్తే ఏర్పాటుచేసిన రైతులను దృష్టిలో పెట్టుకొని కారుదిగి వచ్చి అక్కడ వుండి మరల కారు ఎక్కడానికి 10 నిముషాలు పట్టింది. ఎవరు ఏమి తిన్నారో తెలియదు. ఏమి వండారో తెలియదు. కేవలం ఈ సంఘటన జరిగిన 15 రోజుల తరువాత దీనిని రాజకీయం చేయడం జరిగింది. మీకు తెలుసు గత 15 సంవత్సరాలుగా నేను ఏ తప్పు చేయలేదు. చేయాల్సిన అవసరం లేదు. ఈ రోజు కాదంటే నాగలి దున్నుకోడానికి కూడా నేను సిద్ధంగా వున్నాను.

(చప్పట్లు)

జిల్లాలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల అమలులో ప్రభుత్వం చూపించిన చొరవపై ప్రజల మనోభావాలు, జిల్లా ఎంఎల్ఏలకు తెలుసు. జిల్లాలో ప్రతిపక్షాలపరంగా జరిగిన పోరాటాలు కూడా ప్రజలకు తెలుసు. దానికి ఉన్న రాజకీయ ప్రాముఖ్యత, ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని వేలమంది సమావేశానికి వచ్చారు తప్ప తిండి కోసం వచ్చారని అందువలన జరిగిందని చెప్పడం పొరబాటని ఈ గౌరవసభలో ఆంధ్రప్రజానీకానికి తెలియజేస్తున్నాను.

తెలిసిన వరకు ముఖ్యమంత్రిగారు ఇచ్చిన అధికారం వరకు ప్రాజెక్టు రిపేర్లు, కాలువలు త్రవ్వడం, ఆ ప్రాంతానికి పథకాలు పూర్తిగా వినియోగపడడానికి ప్రయత్నం

చేస్తాను తప్ప ఇటువంటి దౌర్భాగ్యకరమయిన పరిస్థితి నేను కల్పించుకోడానికి సిద్ధంగా లేనని మీ ద్వారా ఆంధ్రప్రజానీకానికి తెలియజేస్తున్నాను. జరిగిన దానిపై ఎంక్వయిరీ వేశారు. ఎంక్వయిరీ ఆఫీసర్‌తో చిత్తశుద్ధితో ఎంక్వయిరీ చేయించండి. ఎవరు బాధ్యులో అవసరం అయితే నరకండి తప్ప రాజకీయపరమయిన వ్యభిచారం చేసి ఎవరో బలవ్వాలని అనుకొంటే మంచి పద్ధతి కాదని ఈ సభలోని పూజ్యులు, పెద్దలందరి ద్వారా ఆంధ్ర ప్రజానీకానికి తెలియజేస్తున్నాను. నేను చేయని దానికి, నాకు ప్రమేయం లేనిదానికి జరిగిన ఈ సంఘటన వలన చాలా మనస్తాపం కలిగించిందని మనవిచేసుకొంటున్నాను. దీని ద్వారా ఎవరికయినా బాధ కలిగితే మన్నించమని పూజ్యులందరినీ ఈ గౌరవ సభ ద్వారా కోరుకొంటూ సెలవు తీసుకొంటున్నాను. జైహింద్, జై తెలుగుదేశం.

## ప్రకటన :
## శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి అరెస్టు గురించి

**Mr. Speaker:-** I am to announce to the House that Smt. N. Lakshmi Parvathi was arrested and taken into custody at 11.00 a.m., on 17.11.1998 by Saifabad police, while proceeding in procession with her followers and tried to obstruct the traffic and raising slogans against Government policies infront of the Assembly. A case was registered against her by Saifabad police in C.No. 570/98, under section 151 of CRPC.

The House is adjourned to meet again tomorrow at 9.00 a.m.

(The House then adjourned at 3.12 p.m. to meet again at 9.00 a.m. on Wednesday the 18th November, 1998.)

పేజి నెం.


7. నైతిక విలువల సమితి నివేదిక సమర్పణ: .. 96

8. ప్రకటన:

నైతిక విలువల కమిటీ నివేదికను నియయముల కమిటీకి నివేదించుట గురించి. .. 98

9. సభా సమక్షములో ఉంచిన పత్రములు .. 98

10. సభా సమక్షములో పెట్టిన పత్రము .. 99

11. జీరో అవర్ .. 99

12. అర్జీల సమర్పణ. .. 108

13. 304 నియమం క్రింద ప్రస్తావించబడిన అంశము. ఖమ్మంజిల్లా మర్లకుంటలో 13.10.1998వ తేదీన జరిగిన విందులో అంతరించిపోవు ప్రమాదం గల వన్యప్రాణుల మాంసము వడ్డన గురించి. .. 111

14. ప్రకటన:
శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి అరెస్టు గురించి. .. 145

"Published under Rule 310 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the Assembly Press, Public Gardens, Hyderabad."